ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

9-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 252 పేజీలు: 14 వెల: 6.50


దీపావళికి అయోధ్యలో 2 లక్షల దీపాలు

5లో

ఒడిశాలో ప్రభుత్వ భవనాలకు 'కాషాయం'

# డిసెంబర్‌లో విశాఖ రైల్వేజోన్

## శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోడీ

## పోలవరం తొలిదశ పూర్తికి ఆమోదముద్ర

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ: సిఎం చంద్రబాబు



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీకి జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి స్దాయిలో సహకారం లభిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు ద్వారా నిధుల సమకూర్చడానికి పోలవరం తొలిదశ పనులు పూర్తి చేయడానికి ఇప్పటికే ఆమోదముద్ర ను కేంద్రం వేసిందన్నారు. విభజన హామీల్లో ముఖ్యమైన రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికీ అంగీకరించింది. డిసెంబరులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా విశాఖపట్నంలో దీనికి శంకుస్థాపన జరగనుంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే కూటమి ఎంపీలతోను, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రుల సమావేశంలో మాట్లాడారు. ఈ వాగ్దానాలు తక్షణ అమలు కోసం. కేంద్రంపై వత్తిడి తేవాలని సూచించారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆయా శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. చంద్రబాబు అమరావతి, పోలవరం నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ సాయం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇటీవల సంభవించిన వరదల కారణంగా జరిగిన నష్టాన్ని సరిదిద్దడానికి కేంద్ర సాయం గురించి చర్చించారు. కేంద్రప్రభుత్వ వికసితభారత్-2047విజన్ డాక్యుమెంట్ >>2



### పోలవరానికి రూ.2800 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్రం

2లో

### అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ

2లో





# హర్యానా మళ్లీ బిజెపిదే

## 48 సీట్లతో మూడోసారి అధికారంలోకి

## 37 సీట్లతో సరిపెట్టుకున్న కాంగ్రెస్

## జెకెలో కూటమి ఆధిక్యం

## నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42, కాంగ్రెస్‌కు 6

## 26 స్థానాలకే బిజెపి పరిమితం

## సిఎంలుగా మళ్లీ నాయబ్‌సింగ్, ఒమర్‌లే

| రాష్ట్రం | బిజెపి | కాంగ్రెస్ | ఐఎన్ఎల్డీ | జెజెపి | ఆప్ | ఎన్‌సి | పిడిపి | ఇతరులు |
|---|---|---|---|---|---|---|---|---|
| హర్యానా | 48 | 37 | 2 | | | | | 3 |
| జమ్ముకాశ్మీర్ | 29 | 6 | | | 1 | 42 | 3 | 9 |

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. హర్యానాలో ఇండియా కూటమికే అధికారం అని ప్రత్యేకంగా ఢంకా బజాయించి మరీ చెప్పిన సర్వేలకు హర్యానా ఓటర్లు చెక్‌పెట్టారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమిదే అధికారం అని చెప్పింది. అయితే జమ్ములో గతంకంటే బిజెపి అనూహ్యంగా బలం పెంచుకుని 29స్థానాల్లో గెలిచింది. జమ్ములో కాంగ్రెస్ పార్టీకి పట్టుబాగా పెరిగిందనిఅత్యధికస్థానాలు వస్తాయని భావించినా జమ్ముకాశ్మీర్‌ప్రజలు 370వ అధికరణం రద్దుపై తీవ్ర ఆగ్రహాన్ని తమ ఓట్లరూపంలో వెలిబుచ్చారు. కాశ్మీరీ పండిట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ఆపార్టీకి అంతగా కలిసిరాలేదు. పైగా కేంద్రపాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్‌లో మిలిటెంట్లపేరిట అక్రమ అరెస్టులని ప్రతిపక్షాలుచేసిన ప్రచారం బిజెపిని దెబ్బతీసిందనే చెప్పాలి. మొ త్తం 90 స్థానాలుంటే గవర్నర్ కోటాలో ఐదు నామినేటెడ్ స్థానాలు కూడా ఉన్నాయి. మ్యాజిక్ ఫిగర్ 48 కాగా ఎన్సీ,కాంగ్రెస్ కూటమి ఆ ఫిగర్ దాటేసింది. సిపిఎం ఒకస్థానం దక్కించుకోగా ఆమ్ ఆద్మీపార్టీకూడా జమ్ముకాశ్మీర్‌లో బోణీ చేసింది. దోడా అసెంబ్లీ స్థానంనుంచి ఆప్ అభ్యర్థి మెహరాజ్ మాలిక్ గెలుపొందారు. ఇక జమ్ముకాశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లాప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆయన తండ్రి మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా స్వయంగా సీఎం అభ్యర్థిని ప్రకటించారు. మరోపక్క నిర్ణయాత్మకంగా నిలుస్తామని ప్రకటించిన పిడిపి కేవలం మూడు సీట్లకే పరిమితం అయింది. బ్రిజ్‌బెహారా స్థానంనుంచి పోటీచేసిన పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక హర్యానాపరంగా చూస్తే అనూహ్యంగా బిజెపి దూసుకు >>2

# భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్

## అమెరికా, కెనడాకు చెందిన జె.హోప్‌ఫీల్డ్, హింటన్‌కు అత్యున్నత పురస్కారం



జె.హోప్‌ఫీల్డ్



హింటన్

స్టాక్‌హోం, అక్టోబరు 8: భౌతిక శాస్త్రంలో విశేష కృషిచేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె హోప్‌ఫీల్డ్, జెఫ్రీ, ఈ హింటన్‌లు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్‌నెట్‌వర్క్ లతో మెషిన్‌లెర్నింగ్ ఆవిష్కరణలకు ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలు ప్రకటించింది. గత యేడాది భౌతిక శాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్‌అగోస్తి, >>2

# 14 నుంచి పల్లె పండుగ

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామాల్లో మంచిరోడ్లు, విద్యుత్తు సదుపాయాలు, ఆధునీక సాంకేతికత, అంతర్జాలం వంటి కీలక సదుపాయాలుంటాయన్నారు. ప్రతి గ్రామంలో పట్టణాలకు దీటైన సదుపాయాలుంటాయన్నారు. ఆయన మంగళవారం. కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుంచివీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తుంచిన ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు జిల్ల ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని పంచాయతీల్లో నిర్వహించే పల్లెపండుగ కార్యక్రమంపై కీలక సూచలను చేశారు. కాగా ప్రతిగ్రామంలో అభివృద్ధి పనులు సత్వరమే మొదలుపెట్టాలని కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని ఇప్పటికే పవన్ కళ్యాణ్ స్పష్టం చేసిన విషయం విదితమే పాలన మొదలైన తొలి వంద రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ ఈజీఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య ఉత్పన్నం కాదన్నారు. అక్టోబర్ 14 వ తేదీ నుంచిన ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులను మొదలు పెట్టాలని అధికారులను గతంలోనే ఆదేశించారు. గ్రామ సభలలో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల ప్రారంభం గురించి ఈ సమావేశంలో చర్చించారు. 13326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు పని దినాల వివరాలను అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 14వతేదీ నుంచి వారం రోజులపాటు



### గ్రామసీమల సంపూర్ణ అభివృద్ధికి వినూత్న కార్యక్రమం

### కలెక్టర్లకు డి.సిఎం పవన్ కీలక సూచనలు

పనుల ప్రారంభాన్ని ఒక పండగలా చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. 20వ తేదీ వరకూ పంచా యతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేసారు. ఫార్మ్‌పాండ్లు, గోకులాలు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. నాణ్యతా ప్రమాణా లతో రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలను నిర్మించాలన్నారు. ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, బిటీ రోడ్లు సం క్రాంతి నాటికి పూర్తి చేసి మళ్ళీ ఘనంగా పల్లె పండుగ నిర్వహించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్, కమీషనర్ కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

**బాలికపై అఘాయిత్యం అమానుషం:** పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం చెత్త డంపింగ్ వద్ద నిన్న సాయంత్రం అఘాయిత్యం జరిగిందని తెలిసి చాలా బాధ కలిగింది. ఆ సమయంలో అప్రవిత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చింది. లేనిపక్షంలో నిందితుడు తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేది. ఈ >>2



సుంకర జ్యోత్స్న (ఫైల్)

### న్యాయవాదుల విహార యాత్రలో విషాదం

### సుంకర జ్యోత్స్న మృతి

### మరో 11 మందికి తీవ్రగాయాలు

**విజయవాడ క్రైం,అక్టోబరు 8,ప్రభాతవార్త:** న్యాయవాదుల విహారయాత్రలో పెను విషాదం చోటు చేసుకుంది. సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ భార్య గుళ్ళపల్లి జ్యోత్న బస్సు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనలో సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్‌తో పాటు మరో 10 మందికి గాయాల య్యాయి. ఐలు జాతీయ నాయకులుగా పనిచేస్తున్న సుంకర రాజేంద్రప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మహిళా >>2



మంగళవారం గరుడ వాహనసేవకు విచ్చేసిన అశేష భక్త జనం

# 'గరుడ'వీక్షణకు లక్షల్లో భక్తులు

## పద్మవ్యూహంలా మారిన తిరుమల

**తిరుమల,అక్టోబరు 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం గరుడాద్రిపై కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరుని గరుడవాహనసేవ వీక్షణకు అశేషభక్తజనం విచ్చేశారు. మంగళవారం ఉదయం నుండే ఎటుచూసినా భక్తులు తండోపతండాలుగా చేరారు. వేంకటాచలంలో వేంకటపతికి జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజు రాత్రి గరుడవాహనసేవ పవిత్రత, విశిష్టతతో కూడుకుంది. ఈ గరుడవాహనాన్నివీక్షిస్తే ముల్లోకాల్లో భక్తుల పాపాలు పటాపంచలవుతాయని పురాణవిశ్వాసం. మధ్యాహ్నం 12గంటలకే తిరుమల, ఆలయ మాఢవీధులు పద్మవ్యూహంలా మారిపోయాయి. భారీ సంఖ్యలో భక్తులు రావడంతో మాఢవీధులు గ్యాలరీలు నిండిపోవడం...ఆపై వచ్చిన భక్తులు రోడ్లపైనే తిరుగుతూ కనిపించారు. ఆర్టీసి బస్టాండు నుండి ఆనందనిలయంవరకు చేరుకునే కల్యాణకట్ట, ఆస్థానమండపం, రాంభగీచా, ఎస్వీమ్యూజియం మార్గాల్లో గేట్లన్నీ మధ్యాహ్నానికే మూసివేశారు. ఎటుచూసినా తాళాలు వేసిన గేట్లు భక్తులకు కనిపించడంతో ఎటువెళ్ళాలో తెలియక సతమతమయ్యారు. రాంభగీచా అతిధిగృహాల్లో బసచేసిన భక్తులు, కళాబృందాలు, మీడియాప్రతినిధులు ఎక్కడికక్కడే బందీలుగా మారారు. తిరుమలకొండ ఎటుచూసినా బందీ ఖానాలా మార్చేశారు. గ్యాలరీలోకి వెళ్లే భక్తులు ఆయా నిర్దేశిత >>2




9-10pg2exHMNWJQEC.qxdo/p:9-10pg2exHMNWJQEC.qxd 1/1/02 7:03 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో బిజెపి కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తల సంబరాల దృశ్యం

# హర్యానా మళ్లీ బిజెపిదే

>> వచ్చింది. ఏకైక అతిపెద్ద పార్టీగా 48 స్థానాలు గెలుచుకుంది. వెంటవెంటనే గట్టిపోటీ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ 37 స్థానాలకే పరిమితి అయింది. ఎన్నికల్లో మాజీ ఉపప్రధాని దేవీలాల్ స్థాపించిన ఐఎన్ఎల్డీ రెండుస్థానాలకే పరిమితం అయింది. కాగా ఇతరులు మూడుస్థానాల్లో గెలిచినా ఆమ్ ఆద్మీపార్టీ హర్యానాలో అన్ని స్థానాలకు పోటీచేసినా ఒక్కటి కూడా బోణీచేయలేకపోయింది. హర్యానాలో ఎన్నికలు ప్రకటించినప్పటినుంచే బిజెపి తన వ్యూహాలను అమలుచేసింది. స్థానిక నాయకత్వానికే పెద్దపీటవేస్తూ పూర్తిస్వేచ్ఛనిచ్చింది. ఇపుడు దేశంలో 13వ రాష్ట్రంగా హర్యానా బిజెపి చేతికి చిక్కింది. బిజెపి ఇచ్చిన ఎన్నికల హామీలపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఒబిసి వర్గానికి చెందిన నాయిబ్‌సింగ్ సైనీకి సీఎం పదవి ఇవ్వడం కూడా ఆసామాజికవర్గాల ఓట్లు రాబట్టింది. మహిళలకు ప్రాధాన్యతనిచ్చి ఆవర్గాలను ఆకర్షించింది. అగ్నివీర్‌లకు ప్రభుత్వ ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్లు ప్రకటించడం, 24 పంటలకు గిట్టుబాటుధరలను ప్రకటించడం వంటివి ప్రభుత్వ వ్యతిరేకతను పూర్తిగా తగ్గించేసాయి. అంతేకాకుండా అగ్నివీర్‌లకు సరళీకృత బ్యాంకురుణాలు ఇస్తామని, సిఫారసులతో ఉద్యోగాలుఇచ్చే వ్యవస్థకు చెల్లుచీటీ అని చెప్పడంతో యువత, క్రీడారంగం మొత్తం బిజెపివైపు నడిచింది. నీరజ్‌చోప్రాతోనే హర్యానా క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహానికి యువ క్రీడాకారులంతా కమలంవైపు నడిచారు. దీనితో అనూహ్యంగా హర్యానాలో మూడోసారి గెలిచి బిజెపి హ్యాట్రిక్ సాధించింది. మరోసారి నాయిబ్‌సింగ్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నట్లు ఆపార్టీ సంకేతాలువదిలింది.

# న్యాయవాదుల విహార యాత్రలో విషాదం

>> సామాజిక సమస్యలపై నిరంతరం పనిచేసే జ్యోత్స్న విద్యార్థి దశ నుండి చురుగ్గా ఉద్యమాల్లో పనిచేశారు. మహిళా సంఘంలో నగరంలో అనేక సంవత్సరాల పాటు పనిచేసారు. సారా ఉద్యమం, మహిళలపై వేధింపులకు వ్యతిరేకంగా మహిళలను సమీకరించలో కృషి చేశారు. మహిళా న్యాయ సలహా సంఘాన్ని కూడ ఏర్పాటు చేసి మహిళలెదుర్కొంటున్న న్యాయమైన సమస్యలకు ఆమె తన వంతు సహకారం అందించేవారు. అమరావతి బాలోత్సవం ప్రారంభం నుండి ఇప్పటి వరకు పిల్లల పండుగ నిర్వహణలో ఆమె కీలక పాత్ర పోషించేవారు. తరుణీ తరంగాలు ద్వారా మహిళా ఫెస్ట్‌ల నిర్వహణలో స్టెప్ ఎ హెడ్ ఫర్ ఈక్వాలిటీ సంస్థ ఏర్పాటు చేసి దానికి అధ్యక్షురాలిగా వ్యవహరించారు. ఐద్వా విజయవాడ సిటీ అధ్యక్షురాలిగా కూడ ఆమె పనిచేశారు. సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తున్న తరుణంలో జ్యోత్స్నతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. వీరిద్దరు వివాహం చేసుకున్నారు. వివాహం అయిన తర్వాత జ్యోత్స్న విజయవాడ ఐద్వా సిటీ అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. చిన్నప్పటి నుండి వామపక్ష భావాలతో మమేకమైన ఆమె నిరంతరం మహిళా సమస్యలపై, సామాజిక అంశాలపై మహిళా సాధికారత కోసం కృషి చేశారు. రాజస్థాన్‌కు బెజవాడ న్యాయవాదులు సుమారు 80 మంది బెజవాడ బార్ అసోసియేషన్ నుండి రెండు బస్సుల ద్వారా రాజస్థాన్ రాష్ట్రం లోని పలు ప్రాంతాల, విహారయాత్రలకు వెళ్ళి మంగళవారం ఉదయం తెల్లవారుజామున రాజస్థాన్ రాష్ట్రం లోని జోధ్‌పూర్ హైవేపై సుమారు 3.30 గంటలకు బస్సు ఆగి ఉన్న ట్రక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జ్యోత్స్న అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె భర్త అయిన సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్‌తో పాటు మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరు జైపూర్ దగ్గర లోని బార్వాలో చికిత్స పొందుతున్నారు. ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం విమాన మార్గం ద్వారా విజయవాడకు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో పలువురు సిపిఎం నాయకులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్ ఇంటికి చేరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# డిసెంబర్‌లో విశాఖ రైల్వేజోన్

>> రూపొందిస్తున్నామని ప్రధానితో చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం శతవసంతాలు నిర్వహించుకునే 2047నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి, తలసరి ఆదా యాన్ని 43 వేల డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ లక్ష్య సాధనం కోసం కేంద్రం నుంచి తగిన సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థి తులు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. రాష్ట్రాభివృద్ధికి అతి ముఖ్యమైన జాతీయ రహదారులు ప్రాజెక్టులను మంజూరు చేయాలని కోరారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజనను ఆంధ్రప్రదేశ్‌లో మరింత మందికి విస్తరించేందుకు వీలుగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు రాజధాని అమరవాతిలో మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు సాయంచేయడానికి ప్రధాన సానుకూలంగా స్పందించినట్లు సీఎం ఓ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ నైపుణ్యాలు, డిజిటల్ అక్షరాస్యత పెంపొందించడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయండి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సెమీకండక్టర్ పరిశ్రమలను ఏపీకి రప్పించడానికి అనుకూలమైన వాతావరణం కల్పించండి. ఉన్నతశ్రేణి ఉద్యోగాల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల వాటా పెంచడానికి వీలుగా ఫ్యాబ్రికేషన్ సౌకర్యాలను ఏపీకి తీసుకురండి . అంతర్జాతీయ సౌజన్యంతో రాష్ట్రం లో డేటా రాయబార కార్యాలయం ఏర్పాటు చేయండి. డ్రోన్, సీసీటీవీ టెక్నాలజీలను ప్రోత్సహించే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని స్టార్టప్‌లకు మద్దతివ్వండి. 2034 కల్లా పేదరికం లేని రాష్ట్ర లక్ష్యాన్ని చేరుకోవడానికి మీ శాఖపరంగా చేయూతనివ్వండి అని మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# పోలవరానికి రూ.2800 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్రం

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ.2800కోట్ల నిధుల విడుదల చేసింది. ఒక విధంగా ఇది ఏపీకి మంచిక బురు. ఏ పద్దు కింద ఈ మొత్తాన్నివిడుదల చేసిందో స్పష్టమైన సమాచారం రాలేదు. పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కింద రూ.800 కోట్లు, అడ్వాన్సుగా పనులు చేపట్టేందుకు రూ.2000 కోట్లు ఇచ్చినట్లుగా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. 2014 లో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులు రీయింబర్స్ చేస్తూ వస్తోంది. అంటే తొలుత రాష్ట్రప్రభుత్వం నిధులు, ఖర్చుచేసి పనులు చేయిస్తే ఆ బిల్లులు పంపించాక కేంద్ర పరిశీలించి దశల వారీగా నిధులు విడుదల చేస్తూ వస్తోంది. జగన్ ప్రభుత్వంలోనూ అడ్వాన్సుగా నిధులు ఇవ్వాలని పదేపదే కోరినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు . అడ్వాన్సుగా ఇచ్చేందుకు తొలిసారిగా అంగీకారం మోదీ ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకుంది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రాజెక్టు సాకారం దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. రూ.30436 కోట్లతో ప్రాజెక్టు కొత్త డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం నెల రోజుల కొందటే ఆమోదించింది. దీంతో గతంలో ఇచ్చిన నిధులు పోనూ రూ.12157 కోట్లు కేంద్రం నుంచి అదనంగా పొందేందుకు వీలు చిక్కింది. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి ఈ నిధులు అడ్వాన్సుగా ఇచ్చేందుకు అంగీకరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.6వేల కోట్లు వచ్చే ఏడాది రూ.6157 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర పచ్చజెండా ఊపింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లోనే రూ. 7 వేల కోట్ల వరకు అవసరమని పోలవరం అధికారులు చెబుతున్నారు. పోలవరంలో చేసిన పనులకు సంబంధించి కేంద్రం నుంచి రూ.1615.47కోట్ల బకాయిలు రాష్ట్రానికి రావాల్సి ఉంది. అయితే ప్రభుత్వం రూ.1615.47 కోట్ల విలువైన పనులు చేసినప్పటికీ అందులో కాంట్రాక్టులు చెల్లించిన మొత్తం రూ.800 కోట్లే , పైగా పాత డీపీఆర్ ప్రకారం ఆ నిధులు ఇచ్చేందుకు నిధులు తీసుకునేందుకు వెసులుబాటు కలిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చెల్లించి, బిల్లులు కూడా సమర్పించిన రూ.800కోట్లు రీయింబర్స్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే రూ.2000కోట్లు తక్షణమే అడ్వాన్స్‌గా కావాలని అడిగినందున ఆ మొత్తం ఇచ్చి ఉంటారని పోలవరంఅధికారులుభావిస్తు న్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారం భమయ్యాక కేంద్రం ఇంత వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, నిధులు మంజూరుకావడం ఇదే తొలిసారని జలవనరులశాఖ అధికారులు చెబుతున్నారు.

## రాజస్థాన్ ముఖ్యమంత్రితో మాట్లాడిన సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజస్థాన్ ముఖ్యమంత్రి బజన్ లాల్ శర్మతో ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు. రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన విజయవాడ నుంచి వెళ్లిన న్యాయవాదుల బృందం బస్సు. ప్రమాద ఘటనపై ఆ రాష్ట్ర సీఎంతో మాట్లాడిన చంద్రబాబు బాధితులకు అవసరమైన సాయం అందించాలని కోరిన సీఎం. ప్రమాదంలో విజయవాడకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జోత్స్న మృతి పలువురికి తీవ్ర గాయాలు. ఘటనపై రాజస్థాన్ సీఎంతో మాట్లాడి ప్రమాద బాధితులకు మెరుగైన సాయం అందించాలని కోరిన చంద్రబాబు. అడ్వకేట్లు తిరిగి ఇంటికి రావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 437182
2nd Prize Rs.7000/- 66372
3rd Prize Rs.3500/-
00263 08136 14295 28673 50310
57731 67720 71687 80205 81961
4th Prize Rs.200/-
2155 2876 3022 4808 5227
8225 8315 8437 9176 9204
5th Prize Rs.100/-
2302 2662 3035 4185 4728
4751 7303 7503 9023 9901
6th Prize Rs.50/-
0027 1394 2763 4664 6749 8621
0083 1454 2766 4945 6959 8639
0385 1625 2843 5083 6974 8787
0465 1819 2874 5213 7043 8806
0534 1937 3211 5277 7218 8959
0542 2038 3417 5367 7275 9075
0650 2094 3453 5458 7378 9103
0742 2095 3651 5466 7383 9162
0743 2286 3696 5490 7404 9279
0930 2305 3812 5683 7762 9281
0945 2310 4080 5920 7764 9329
0946 2440 4107 5972 7819 9427
0954 2509 4112 5980 7959 9615
1097 2527 4279 5985 7967 9767
1179 2703 4301 6116 8005 9836
1329 2730 4313 6449 8056
1343 2750 4453 6747 8138

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 260292
2nd Prize Rs.7000/- 42615
3rd Prize Rs.3500/-
01514 20857 24749 48020 73357
73787 81873 84190 89920 95275
4th Prize Rs.200/-
1042 2786 2788 3318 4021
4107 6872 9050 9712 9950
5th Prize Rs.100/-
0263 1350 1750 2017 2484
2507 4003 5989 9001 9302
6th Prize Rs.50/-
0138 2131 3785 5600 7092 8136
0168 2160 3897 5632 7131 8184
0300 2198 3955 5754 7201 8269
0307 2363 4568 5792 7408 8398
0538 2369 4837 5851 7424 8436
0592 2377 4857 5912 7458 8858
0662 2672 4963 5990 7490 8864
0689 2779 4975 5992 7516 8983
0748 2840 5110 6073 7549 9248
1342 2855 5162 6091 7654 9714
1404 2911 5190 6135 7785 9727
1626 2926 5235 6239 7816 9732
1637 3098 5259 6422 7863 9754
1865 3248 5412 6779 7892 9802
1927 3503 5457 6913 7948 9831
1928 3538 5531 7020 8006
1933 3726 5554 7055 8110

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 664366
2nd Prize Rs.7000/- 34199
3rd Prize Rs.3500/-
02204 02530 22567 51736 55383
63685 66411 70953 81384 93941
4th Prize Rs.200/-
0308 0336 1540 3460 4849
5784 6576 7046 7632 8994
5th Prize Rs.100/-
2334 2901 3062 4330 6331
6364 7380 7649 8376 9210
6th Prize Rs.50/-
0050 2115 3440 5522 7207 8807
0407 2199 3649 5593 7269 8930
0464 2256 3744 5615 7402 9026
0494 2385 3789 5927 7541 9087
0911 2515 3795 5972 7874 9147
0924 2618 3811 6061 7959 9227
1049 2632 3848 6088 8071 9300
1197 2724 3935 6237 8089 9457
1261 2729 4304 6243 8385 9611
1319 2769 4372 6545 8516 9645
1395 2957 4742 6551 8578 9659
1452 3099 4822 6689 8605 9701
1499 3133 5010 6791 8622 9748
1586 3176 5163 6886 8687 9837
1619 3327 5229 7028 8744 9910
1697 3384 5333 7055 8747
1912 3419 5502 7167 8793

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 513181
2nd Prize Rs.7000/- 87834
3rd Prize Rs.3500/-
01705 02323 19865 24298 32390
59211 79045 90524 95524 97351
4th Prize Rs.200/-
2309 3891 6173 6346 7950
8029 8663 8878 8954 9316
5th Prize Rs.100/-
0167 1255 2416 3194 3275
4588 5521 5918 8309 9387
6th Prize Rs.50/-
0195 1392 2866 4181 6124 8054
0306 1448 2969 4199 6214 8596
0381 1609 3064 4202 6280 8616
0433 1954 3312 4293 6415 8667
0463 2044 3487 4408 6418 8738
0726 2073 3513 4501 6552 8798
0839 2103 3545 4665 6682 8886
0849 2152 3632 4765 6985 8959
0882 2176 3663 4942 7104 9154
1047 2263 3688 5358 7211 9270
1106 2284 3791 5435 7217 9471
1122 2312 3974 5538 7338 9497
1210 2462 3978 5794 7581 9501
1224 2696 4047 5863 7693 9612
1231 2701 4098 5993 7713 9932
1264 2753 4109 5999 7728
1325 2772 4169 6068 7980

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 174328
2nd Prize Rs.7000/- 25998
3rd Prize Rs.3500/-
01915 02453 13698 17914 26732
26792 38908 47283 78218 83566
4th Prize Rs.200/-
0565 1154 1328 1386 1564
4914 5166 7673 8710 8991
5th Prize Rs.100/-
0602 2248 3490 5292 5621
6625 7971 8349 9259 9333
6th Prize Rs.50/-
0007 1806 3024 4975 6052 8056
0081 1891 3097 5031 6066 8310
0097 1957 3184 5045 6315 8324
0320 2034 3215 5090 6322 8767
0393 2085 3260 5189 6590 8808
0429 2179 3295 5198 6618 8813
0437 2269 3346 5381 6662 8888
0453 2320 3597 5395 6825 9060
0909 2376 3858 5467 6845 9117
1109 2405 3860 5516 6857 9129
1246 2464 3929 5596 7012 9206
1332 2541 4018 5657 7197 9226
1354 2587 4236 5725 7256 9444
1391 2605 4313 5731 7639 9869
1431 2623 4401 5772 7732 9903
1546 2928 4432 5790 7756
1569 2997 4618 5872 7928

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 933799
2nd Prize Rs.7000/- 47968
3rd Prize Rs.3500/-
12619 13550 40706 58318 58715
65382 69730 79030 87375 99398
4th Prize Rs.200/-
0551 0598 1269 2089 2627
2767 4416 6244 6999 9174
5th Prize Rs.100/-
1355 1592 4506 4642 5526
5691 7557 8600 9678 9857
6th Prize Rs.50/-
0120 2536 3902 5007 6775 8743
0160 2549 3976 5162 6825 8867
0214 2564 4009 5197 7369 8983
0419 2604 4112 5361 7478 9090
0456 2765 4133 5371 7720 9141
0683 2840 4175 5485 7754 9190
0891 2926 4180 5716 7762 9211
0916 3032 4191 5734 7956 9234
0929 3051 4260 5767 8072 9258
1104 3106 4393 5902 8196 9323
1135 3295 4402 6268 8242 9388
1392 3313 4596 6384 8317 9424
1458 3470 4651 6406 8526 9443
1720 3496 4660 6518 8528 9444
2220 3644 4677 6528 8566 9815
2492 3788 4678 6642 8595
2514 3821 4821 6741 8680

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 296436
2nd Prize Rs.7000/- 93623
3rd Prize Rs.3500/-
01566 12055 21587 26215 27925
36136 38551 43722 66794 74232
4th Prize Rs.200/-
0452 2136 2938 3253 3387
3630 4780 7287 8706 8959
5th Prize Rs.100/-
1016 2890 3256 4939 6104
6269 7883 8569 8801 9918
6th Prize Rs.50/-
0157 2552 4480 6261 7662 8537
0172 2582 4622 6350 7713 8576
0245 2691 4965 6454 7894 8682
0274 2795 5069 6571 7896 8732
0393 2885 5074 6787 7903 8827
0449 3063 5249 6831 7908 9032
1188 3294 5292 6925 7934 9041
1330 3529 5401 7102 8087 9070
1366 3606 5407 7128 8090 9276
1586 3897 5478 7163 8128 9358
1836 3971 5565 7207 8171 9546
1939 4013 5581 7266 8283 9638
1974 4161 5625 7310 8323 9750
2002 4305 5716 7566 8363 9784
2301 4318 5961 7603 8416 9917
2319 4334 6015 7629 8419
2422 4417 6138 7658 8494

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 647945
2nd Prize Rs.7000/- 38292
3rd Prize Rs.3500/-
10488 15657 17205 41030 50053
51604 56543 62899 77063 79166
4th Prize Rs.200/-
0979 2769 3407 3630 6241
6961 8134 8648 8662 8680
5th Prize Rs.100/-
0289 0360 4325 4803 4995
5235 7596 7732 9366 9681
6th Prize Rs.50/-
0005 1838 3721 5284 7309 8813
0035 1863 3790 5304 7466 8856
0050 1943 3841 5481 7578 8881
0155 2187 3936 5487 7585 8924
0269 2262 4057 5549 7633 9091
0308 2418 4132 5565 7803 9184
0980 2425 4266 5605 7906 9467
1027 2459 4373 5745 7982 9504
1343 2556 4491 5852 8072 9508
1363 2602 4507 5929 8097 9525
1482 2685 4797 6160 8238 9600
1512 2856 4843 6327 8392 9751
1643 3106 4961 6643 8520 9783
1774 3175 4962 6702 8728 9966
1801 3316 5029 7033 8740 9969
1826 3366 5193 7050 8772
1827 3443 5232 7195 8784

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 425650
2nd Prize Rs.7000/- 22840
3rd Prize Rs.3500/-
01210 12517 34903 36638 37012
46185 50838 92749 98925 99366
4th Prize Rs.200/-
1134 2108 5719 5955 6466
6678 7753 8459 9574 9907
5th Prize Rs.100/-
1225 3988 4306 5102 5637
8227 8344 8357 8490 9787
6th Prize Rs.50/-
0100 2673 4606 6419 7626 8577
0158 2780 5094 6451 7660 8624
0291 2797 5139 6493 7722 8635
0448 2909 5155 6499 7820 8783
0585 2987 5430 6558 7822 9088
0594 3659 5479 6572 7840 9214
0770 3706 5508 6628 7868 9216
0884 3802 5510 6724 7964 9334
1010 3846 5580 6737 7974 9388
1117 4006 5640 6836 8129 9408
1147 4176 5701 6915 8226 9677
1565 4268 5863 6933 8307 9732
2078 4272 5907 6947 8320 9793
2381 4360 5944 7246 8432 9906
2398 4369 5960 7332 8447 9917
2544 4470 6289 7597 8470
2637 4543 6310 7598 8573

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 857332
2nd Prize Rs.7000/- 43171
3rd Prize Rs.3500/-
04359 09310 25494 32957 36301
41025 43303 46202 59728 69176
4th Prize Rs.200/-
0112 0269 1142 3995 5183
5762 8131 9046 9537 9593
5th Prize Rs.100/-
0261 0628 1552 3482 5157
6176 6207 7611 7761 9372
6th Prize Rs.50/-
0198 1729 3561 5267 7142 9126
0342 2247 3570 5333 7372 9168
0343 2296 3579 5453 7388 9190
0353 2369 3605 5620 7555 9300
0413 2569 3691 5693 7621 9322
0473 2668 3708 5750 7804 9389
0601 2811 3827 6162 7891 9538
0738 2888 4110 6220 7944 9539
0742 2948 4133 6258 7966 9559
0749 2984 4312 6294 8241 9645
0768 2998 4317 6296 8277 9675
0815 3002 4346 6311 8295 9746
1136 3039 4380 6380 8453 9791
1259 3207 4391 6404 8490 9885
1360 3245 4683 6754 8645 9965
1610 3333 4846 6811 8717
1696 3341 4904 7056 8940

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 321733
2nd Prize Rs.7000/- 46841
3rd Prize Rs.3500/-
16835 27458 39741 41232 54073
55937 68707 88808 91250 97766
4th Prize Rs.200/-
2380 2626 3334 3476 5031
5232 7675 7810 8453 9863
5th Prize Rs.100/-
1359 3416 3937 4716 6637
6765 8066 8345 8810 9010
6th Prize Rs.50/-
0074 2564 3637 5339 6746 8774
0314 2775 3731 5398 7052 9009
0349 2822 3801 5532 7072 9042
0362 2917 4400 5653 7153 9115
0657 2935 4416 5788 7259 9190
0828 2979 4449 5821 7343 9201
0846 3069 4530 5942 7421 9294
1030 3092 4589 6064 7579 9306
1161 3132 4647 6124 7631 9311
1279 3156 4761 6165 7732 9373
1487 3186 4808 6315 7831 9506
1784 3386 4839 6329 8013 9709
1879 3387 4994 6349 8222 9763
1910 3422 5023 6353 8241 9962
2067 3469 5173 6369 8365 9965
2498 3495 5257 6498 8573
2550 3618 5312 6616 8734

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 742124
2nd Prize Rs.7000/- 76593
3rd Prize Rs.3500/-
13560 15859 24868 39996 45902
54637 61210 63491 79945 86723
4th Prize Rs.200/-
0723 1186 4206 4926 4944
5727 6495 8301 8428 8533
5th Prize Rs.100/-
0769 1778 3222 5957 7090
7576 7885 8694 9087 9988
6th Prize Rs.50/-
0039 2198 4166 5843 7217 8558
0040 2405 4286 5934 7306 8685
0187 2764 4549 5956 7372 8831
0197 2801 4583 6036 7447 8952
0256 3170 4673 6037 7571 9021
0316 3189 4725 6194 7585 9262
0442 3396 4798 6207 7651 9276
0495 3447 4802 6255 7671 9327
0762 3653 4828 6300 7686 9462
0835 3681 4964 6430 7718 9517
1060 3729 5080 6457 7743 9635
1073 3960 5083 6539 7933 9669
1476 3977 5093 6561 8297 9778
1568 3981 5241 6710 8361 9947
1634 3998 5256 6738 8388 9991
1639 4086 5313 6846 8460
1642 4147 5479 7133 8499

# కేంద్ర మంత్రి కుమారస్వామితో చంద్రబాబు భేటీ

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు వరుస సమావేశాలతో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన చంద్రబాబు తాజాగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది.



మంగళవారం కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తల సంబరాల దృశ్యం

# అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ

## కేంద్రమంత్రి గడ్కరీని కోరిన సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు . ఈభేటీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. రాజధాని అమరావతికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ, అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే అమరావతి రాయలసీమ జిల్లాల కనెక్టివిటీ సహా రాష్ట్రంలోని పలు ఇతర జాతీయ రహదారుల గురించి చర్చించారు. ఇపీలో అమరావతి ఔటరు రింగ్‌రోడ్డుతో సహా పలు కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సముఖతను వ్యక్తం చేసింది. అమరావతి– హైదరాబాద్ మధ్య ఆరు వరసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి అనుమతినిచ్చింది. రాష్ట్రంలో ఔటర్‌రింగ్ రోడ్డుతో సహా పలు కీలక రహదారుల ప్రాజెక్టులకు కేంద్రం అనుమతినిచ్చింది. ఈ అంశాలన్నింటిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కీలక సమాచారాన్ని తెలిపారు. ఈ సమాచారమంతా మీడియాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం అధికార యంత్రాంగం వెల్లడించింది. ఎక్స్ వేదికలో చంద్రబాబు రోడ్ల ప్రాజెక్టులకు, రాష్ట్రంలోని అన్ని కీలక రహదారుల అనుమతి లభించిన విషయాన్ని వెల్లడిం, ఆనేజ. సీఎం చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోడీతో సహా పులువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అభివృద్ధి సహకరించాలని కోరారు. ఈ క్రమంలోనే ఆయన పలు రహదారుల ప్రాజెక్టులను కేంద్రం ముందు ఉంచినట్లు వెల్లడించారు. జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిపిన చర్చల్లో ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుమతి లభించింది. సీఎం చంద్రబాబు సమాచారాన్ని అనుసరించి అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్టును భూసేకరణ సహా మొత్తం రూ.20–25వేల కోట్లుకుపైగా నిర్మాణ వ్యయాన్ని భరించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అమరావతి, హైదరాబాద్ మధ్య మెరుగైన అనుసంధానం కోసం ఇప్పుడున్న జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా 60–70కిమీటర్లు దూరం తగ్గే విధంగా సిక్స్ లైన్లు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి కేంద్రం ప్రాథమికంగా అనుమతినిచ్చింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ నుంచి మేదరమెట్ల వరకు తలపెట్టిన ఎక్స్‌ప్రెస్‌వేని అమరావతితో అనుసంధానిస్తూ ,మేదరమెట్ల –అమరావతి మధ్య 90 కి.మీ పొడవైన గ్రీన్‌ఫీల్డ్ హైవేని నిర్మించాలన్న ప్రతిపాదనపై అనుకూలరీతిలో కేంద్రం స్పందించింది. ఓఆర్ఆర్ సహా ఈ రహదారుల నిర్మాణం ఆరంభమయితే రెండు, మూడు ఏళ్ళలోనే పలు మార్పులు వస్తాయి. రాజధాని అమరావతితో పాటు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొత్తదనం శోభిస్తోంది. మౌలిక వసతుల కల్పన కుడా వేగంగా ముందు సాగుతాయి., అభివృద్ధి వేగవంత అవుతుంది. ఆర్థిక కార్యకలాపాలు బలీయమై, ముందుకు సాగుతాయి. అమరావతికి మెరుగైన అనుసంధాన ఏర్పడితే, పెట్టుబడిదారులు వరుసలు కడతారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. లక్షల సంఖనయలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ విరమించుకుంది. విజయవాడ – హైదారాబాద్ మధ్య ప్రస్తుతం 270.7కిమీటర్లు పొడవైన జాతీయ రహదారి ఉంది. దాన్ని ఆరు వరుసలకు విస్తరించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. అమరావతి–హైదారాబాద్ మధ్య దూరం తగ్గించేందుకు, నేరుగా కనెక్టివిటీ ఏర్పడేందుకు, గ్రీన్‌పీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దేశంలో ప్రస్తుతో రూ.వేల కోట్ల వ్యయంతో 20కిపైగా ఎక్స్‌ప్రెవేల నిర్మాణం జరుగుతుంది. హైదారాబాద్, అమరావతి మధ్య ఎక్స్‌ప్రెస్ హామీ విభజన చట్టంలోను ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. ఇది కార్యచరణకు నోచుకుంటే ఇప్పుడున్న హైవేపై వత్తిడి తగ్గుతుంది. అమరావతి– హైదారాబాద్ మధ్య దూరం 60–70 కిలో మీటర్లు వరకు తగ్గుతుంది. విజయవాడ తూర్పు బైపాస్ రహదారి ప్రతిపాదనకు కేంద్రాన్ని అనుమతినివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. విజయవాడ వెస్ట్‌వైపు నుంచి చిన్న అవుటపల్లి నుంచి కాజా వరకు 47,8 కిలో మీటర్లు ఆరులైన్లు రహదారి నిర్మాణ దాదాపుగా తుదిదశకు వచ్చింది. ఈ క్రమంలో విజయవాడ ఈస్ట్ బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ముప్పవరం – అమరావతి మధ్య 90కిలో మీటర్లు రహదారి నిర్మాణ ప్రతిపాదనకు సముఖత వ్యక్తమైంది. వీటిన్నంటికి కేంద్రం అంగీకరించింది. సంబంధింత అంశాలు కార్యచరణకు వస్తే రాష్ట్రం పురోగతి దిశలో ముందుకు దూసుకుని పోతుందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణానికి మద్దతు అందిస్తున్నారు అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. మరోవైపు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో సమావేశంపై కూడా ఎక్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరో పోస్టు పెట్టారు. డిసెంబర్‌లో వైజాగ్ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తామని ఏపీలో రైల్వే శాఖ 73743 కోట్ల రూపాయల పెట్టుబడుల పెడుతోంది. హౌరా చెన్నై నాలుగు లైన్ల ప్రాజెక్టులో ఇది భాగం 73 రైల్వేస్టేషన్లో ఆధునికరిస్తారు. మరిన్ని స్థానిక రైళ్లను నడుపుతారు.

## వారం - వర్జ్యం

తేది : 09-10-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
షష్ఠి, మ.12.15
మూల తె.5.14,
వర్జ్యం : తె.3.34-5.14
దు.ఉ.11.39-12.26
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.7.00-8.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కర్కాటకం :** బంధువులతో అనవసరంగా మాటపడాల్సిన సమయం, జాగ్రత్త అవసరం.

**సింహం:** ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలుగుతుంది.

**కన్య :** సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. పనులు నత్తనడకన సాగుతాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెట్టినా అధిగమిస్తారు. అనుకున్న దొకటి జరిగేది వేరొకటిగా ఉంటుంది.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయం అందుతుంది.

**మకరం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** ఊహించని బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా వ్యాపిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 14 నుంచి పల్లె పండుగ

>> అమానుష చర్యను సభ్యసమాజం లోని ప్రతి ఒక్కరు ఖండించాలి. ఇటువంటి సంఘటనల పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలిని, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు అందజేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము. ఇటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకు లను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి సహాయం అందించాలని స్పష్టం చేశాము.

# 'గరుడ' వీక్షణకు లక్షల్లో భక్తులు

>> మార్గాల్లో తప్ప ఇంకెక్కడా ప్రవేశించడానికి వీలులేకపోయింది. చాలావరకు భక్తులు పోలీసులతో గొడవకు దిగారు. **తిరుమలలో 23ఎల్ఇడి స్క్రీన్లు:** గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులకు గరుడవాహనసేవను వీక్షించేందుకు ఆలయ మాఢవీధుల్లో ,భక్తుల రద్దీ వున్న ఇతరప్రాంతాల్లో 23పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. తిరుమలలో అన్ని ప్రధాన కూడళ్లలో పెద్దపెద్ద స్క్రీన్లు ఏర్పాటుచేయడంతో గరుడసేవపై స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఐజి శ్రీధర్, అనంతపురం డిఐజి షిమోషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ అవగాహనతో భక్తులకు కొంత కష్టాలు లేకుండా చూశారు. పూర్తిస్థాయిలో భారీ పోలీసుభద్రత నడుమ భక్తులు. గరుడుడు సాగడంతో ప్రశాంతంగా ముగిసింది.

# భౌతికశాస్త్రంలో ఇద్దరికి నోబెల్

>> హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్ స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యూలియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకూ 117 సార్లు భౌతిక శాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. వైద్యవిభాగంతో మొదలయిన నోబెల్ పురస్కారాలు ఈనెల 14వ రకూ కొనసాగుతుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా నేడు భౌతిక శాస్త్రంలో నోబెల్‌గ్రహీతల పేర్లను వెల్లడించారు. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతిబహుమతి అక్టోబరు 14నఅర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

09-10Pg3exHMNWJQEPCK.qxdo/p:09-10Pg3exHMNWJQEPCK.qxd 1/1/02 6:57 AM Page 1





పెన్మత్స రామచంద్రరాజుకు నియామక పత్రం అందజేస్తున్న డాక్టర్ గజల్ శ్రీనివాస్

## 3వ ప్రపంచ తెలుగు మహాసభల ముఖ్య సంచాలకునిగా పెన్మత్స రామచంద్రరాజు

**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరులో జరగనున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల ముఖ్య సంచాలకునిగా పెన్మత్స రామచంద్రరాజు నియమితుల య్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరులో 2026 జనవరి 3,4,5 తేదిల్లో 2026న మూడవ ప్రపంచ తెలుగుమహాసభలు జరుగుతాయని శ్రీనివాస్ తెలిపారు,.ఈ సభలకు సహ సమన్వయకర్తగా వాసిరెడ్డి విద్యాసాగర్‌లు వ్యవహరిస్తారని తెలిపారు.పెన్మత్స, వాసిరెడ్డిలకు మీడియా సమక్షంలోనే నియామక పత్రాలను గజల్ శ్రీనివాస్ అందజేసారు.ఈ సందర్భంగా వారు ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు తమ వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.డాక్టర్ కడిమిళ్ళ వరప్రసాద్ సహస్రావధాని, రెడ్డప్ప దవేజి,సింగం లక్ష్మీనారాయణ, వడ్లమాని రవి, బాబుశ్రీ, అడ్డాలవాసు,అన్నాప్రగడ రవి, లఖ్కంరాజు సునీత, కంచర్ల ఆంజనేయులు,మేడికొండ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండపై 'గరుడ' కష్టాలు!



**పి.పద్మనాభమ్‌తిరుమల:** అనూహ్యరీతిలో ఒక్కసారిగా బ్రహ్మోత్సవాల సమయంలో పెరిగిన అశేషసంఖ్య భక్తులతో తిరుమల ఆలయ మాఢవీధులు గ్యాలరీలు మంగళవారం మధ్యాహ్నానికి పూర్తిగా నిండిపోయాయి. అసలు భక్తులు కొండపై ఎటువెళ్ళాలో....ఎక్కడకు చేరుకోవాలో దిక్కుతోచని పరిస్థితిగా మారింది. గరుడవాహనసేవకు భక్తుల రద్దీని ముందే ఊహించిన టిటిడి ఆ దిశగా ఏర్పాట్లు చేసినా,ఉదయం 11గంటల నుండి భక్తులను గ్యాలరీల్లోకి వరుసక్రమంలో పద్దతిగా అనుమతించడంతో మధ్యాహ్నం 1గంటకు పూర్తిగా భక్తులు చేరారు. ఎండను కూడా లెక్కచేయకుండా ఎంతో విశిష్టత ఉన్న ఏడుకొండస్వామి గరుడవాహనాన్ని వీక్షించి ముక్తిని పొందాలని తపనతో గంటలతరబడి వేచిఉన్నారు. ప్రతి సంవత్సరం తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన....108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి. దసరా సెలవులు కూడా కలసి రావడంతో మంగళవారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు దక్షిణాదిరాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాఢవీధుల్లోని 200 గ్యాలరీల్లోనే దాదాపు 2లక్షలమంది భక్తులు కూర్చున్నారు. తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా కలసి రావడంతో సుమారుగా 3.50లక్షలమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. గరుడసేవపై సర్వాలంకార భూషితుడైన మలయప్పను వీక్షించి తమ కోర్కెలు చెబుదామని విచ్చేసిన భక్తులతో మధ్యాహ్నం 1గంటకే తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. బ్రహ్మోత్సవాలకు శుభ ముమూర్తం ఖరారైన రోజుల్లోనే గరుడసేవ రద్దీ నెలరోజుల ముందుగానే ఊహించిన టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు ,ఏర్పాట్లు చేపట్టారు.

**అశేషంగా తరలివచ్చిన భక్తులతో మధ్యాహ్నానికే నిండిన గ్యాలరీలు**

**1గంటకు మాడవీధుల గేట్లకు తాళాలు**

కొందరు అధికారులు అనుభవజ్ఞులు ఉండటంతో మాఢవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా ఎప్పటికప్పుడు విషయాలు ప్రకటించడం జరిగింది. అనూహ్యంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. మాఢవీధుల వెలుపల ఉన్న భక్తులు గ్యాలరీల్లోకి చేరుకోవడానికి పోలీసులతో రాంభగీచా విశ్రాంతి గృహాలు, లేపాక్షి కూడలి, వరాహస్వామి గేట్, పడమరమాఢవీధి గేట్‌ల వద్ద కొంత అసౌకర్యానికి గురయ్యారు. వాగ్వాదానికి దిగాల్సి వచ్చింది.

సుమారు మరో లక్ష మందివరకు భక్తులు తిరుమలలోనే పలు చోట్ల వెలుపల వేచివున్నారు. సాయంత్రం 5గంటల సమయంలో మాఢవీధుల్లోని గ్యాలరీలను టిటిడి, పోలీసు అధికారులు పరిశీలించి, వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో దాదాపు ఐదువేలమంది పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ముందుగానే 7లక్షల లడ్డూలు సిద్ధం చేసి నిల్వవుంచుకోవడంతో భక్తులకు లడ్డూప్రసాదాల కొరత రానీయలేదు. అల్పాహారంగా ఐదులక్షలకుపైగా పులిహోర ప్యాకెట్లు, పాలు, కాఫీ, సుండల్, కిచిడీ పంపిణీ చేశారు. దాదాపు 1,500మంది శ్రీవారిసేవకులు, టిటిడి విజిలెన్స్, పోలీసులు, ఉద్యోగులు అందరూ భక్తుల సేవలో తరించారు.

**-అలిపిరి వద్ద ఆగిపోయిన వాహనాలు:** గరుడసేవరోజు తిరుమలకు పూర్తిగా ద్విచక్రవాహనాలను నిషేధించిన టిటిడి, పోలీసు అధికారులు సాయంత్రం 3గంటలకే నాలుగుచక్రాల వాహనాలను కూడా అలిపిరి వద్ద ఆపివేశారు. తిరుమలలో 23ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం 7వేల వాహనాలకు మాత్రమే సరిపోయింది.

ఈ కారణంగా సుదూర ప్రాంతాల నుంచేగాక తిరుపతి పరిసరాల్లోని భక్తులు కూడా తమతమ వాహనాలను అలిపిరిలోనే ఆపివేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తిరుమలకు చేరుకోవాల్సి వచ్చింది. తిరుమలలో పలుప్రాంతాల్లో భక్తులకు వీలుగా జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేసి ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా గరుడసేవ వీక్షించేలా వసతులు కల్పించారు. ఈ ఏడాది అదనంగా మరో 50వేలమంది భక్తులకు ఆలయం ఎదురుగా వున్న గ్యాలరీల్లో, తూర్పు మాఢవీధి గ్యాలరీల్లోనికి భక్తులను రాత్రి 9గంటల తరువాత అనుమతించి వాహనసేవ వీక్షించేలా పోలీసులు చక్కగా సేవలందించారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## గరుడాద్రివాసునికి గరుడవాహనసేవ

### - 3లక్షలమంది భక్తుల వీక్షణం



**తిరుమల,అక్టోబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో ఏడుకొండలు ఏడులోకాలకు ప్రతీతి. ఇందులో గరుడాద్రి(వేంకటాద్రి)పర్వతంపై కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి అత్యంత వైభవంగా జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ మంగళవారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య సాగింది. సాయంత్రం 6.30గంటలకు గరుడవాహనంపై అధిరోహించి భక్తకోటిని ఏడుకొండలవాడు కటాక్షించాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత విశేషసర్వాలంకభూషితుడైన శ్రీనివాసుడు కనువిందుచేస్తూ గరుడవాహనాన్ని అధిరోహించాడు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య ఆలయమాఢవీధుల్లో ఊరేగాడు. పౌరాణిక నేపధ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

**- ఘాట్‌లో సాఫీగా కదలిన వాహనాలు:** రాత్రి గరుడవాహనసేవను వీక్షించిన భక్తులు మెల్లమెల్లగా తిరుపతికి వెనుదిరిగారు. ద్విచక్రవాహనాలు పూర్తిగా నిషేధించడంతో భక్తులు తమతమ సొంతవాహనాల్లో, ఆర్టీసి బస్సుల్లో తిరుగుప్రయాణమయ్యారు. ఒక్కసారిగా వాహనాలు తిరుమల నుండి తిరుపతికి రాత్రి 8గంటల నుండి బయలుదేరడంతో సాఫీగా కదిలాయి. ఘాట్‌లో అక్కడక్కడా ట్రాఫిక్ స్తంభించింది. అడుగడుగునా పోలీసులు వాహనాలను క్రమబద్దీకరించడంతో భక్తులకు ట్రాఫిక్ తంటాలు తప్పాయి.

## 'కమనీయం శ్రీకాంతునిరూపం'



**తిరుమల,అక్టోబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుని కమనీయచిరుదరహాస రూపం అద్భుతం...అనిర్వచనీయం. అంతటి మాయామోహనరూపంతో మలయప్పస్వామిసాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళ వారం ఉదయం శృంగారరసాధి దేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఉదయం దంతపు పల్లకిపై చేతిలో మలయప్ప స్వామి బంగారపుచిలుకను ధరించి మరోరూపం లో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశారు. "పుంసాంమోహసరూపాయ" అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. గజాలు,అశ్వాలు ముందుకు కదులుతుండగా భక్తుల కోలాటాలు, డ్రమ్స్‌వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరని ఈ మోహినీ రూపం ద్వారా తెలియజేశాడు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

## కాత్యాయని అలంకారంలో జ్ఞానప్రసూనాంబ అమ్మవారి దివ్యదర్శనం

### నవరాత్రి ఉత్సవాలతో ఆలయాల్లో సందడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. మంగళవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకోసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. నకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మ గుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండి పాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. ఈ ఏడాది ఉత్సవాలకు సంబందించి శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ అధికారులు, సిబ్బంది, అర్చకులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు. ఆలయంలోనే కాకుండా అనుంబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి.



కాత్యాయిని అలంకారంలో జ్ఞానప్రసూనాంబ

## నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన వివరాలపై నివేదిక

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** నిషేదిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించిన వివరాల నివేదికను అందజేయాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సోమవరాం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన హాజరయ్యారు. నిషేదిత భూముల జాబితా నుంచి చట్టబద్దంగా రిజిస్ట్రేషన్ జరిగినవి, చట్టాన్ని ఉల్లంఘించిన వాటి పూర్తి వివరాలను నివేదికలో స్పష్టంలో అందజేయాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ వివరించారు. ఇప్పటికే సమర్పించిన వివరాలను పునఃపరిశీలించాలని ఆమె సూచించారు. రిజిస్ట్రేషన్ జరిగిన భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. నివేదికలో ప్రతి అంశం కచ్చితంగా నమోదు చేయాలన్నారు.ఎటువంటి సందేహాలకు అవకాశం లేకుండా సమాచారం ఉండాలన్నారు. ఎటువంటి అవకతవకలకు తావుండ కూడదన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో భూ సేకరణ కార్యాదికారి దుర్గాప్రసాద్ ఉన్నారు.

## వాకాటి ఫిర్యాదుపై దర్యాప్తు ముమ్మరం

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త** మాజీ ఎమ్మెల్యే వాకాటి నారాయణరెడ్డిని సిబిఐ అధికారుల పేరుతో రూ. 15 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తూ మానసి క్షోభకు గురిచేసిన కేసులో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు నెల్లూరు పోలీసులు తెలిపారు. వాకాటి బ్యాంక్ అకౌంట్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయంటూ కొందరు సైబర్ నేరగాళ్లు పోలీసుల వేషధారణలో వాకాటి నారాయణరెడ్డికి ఫోన్ చేసి వేధించిన సంఘటనపై సోమవారం రాత్రి ఫిర్యాదు అందుకున్న నెల్లూరు వేదయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఈ కేసు పై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వేదాయపాలెం ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు తెలిపారు.

## రైల్వే సిబ్బంది ఖాతాల్లో బోనస్ జమ

### - కేవలం ఒక్క రోజులో బోనస్ ప్రక్రియ పూర్తి చేసిన తొలి రైల్వే డివిజన్‌గా గుంతకల్లు రికార్డు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే కార్మికులకు బోనస్ ప్రక్రియను కేవలం ఒకే ఒక్క రోజులో పూర్తి చేసి మరోసారి జోనల్ లోనే రికార్డు నిలిపింది. డివిజన్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బోనస్‌ను గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో, శుక్రవారం రైల్వే బోర్డు, జోనల్ అధికారులు బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను జారీ చేయడం, గుంతకల్లు డిఆర్ఎం ఎం. విజయ్ కుమార్, అదనపు డిఆర్ఎం యం. సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి.రామిరెడ్డిలు తమ తమ కార్యాల యాల్లోనే ఉండి పర్యవేక్షిస్తు కార్మికుల బోనస్ చెల్లింపులకై ప్రత్యేక ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది రైల్వే డివిజన్‌లో పని చేస్తున్న దాదాపు 14,850 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల, 33 లక్షల, 30వేల, 242 రూపాయలకు పైగా బోనస్‌ను సోమవారం రాత్రికి కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమా చేశారు. బోనస్‌కు సంబంధించి పై అధికారుల ఆదేశాలు వెలువడగానే పర్సనల్, అకౌంట్స్ విభాగాల అధికారులు ప్రత్యేకంగా సెల్స్ ఏర్పాటు చేసి రేయింబవళ్లు పనిచేసి నిర్ణీత గడువు లోనే కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్ జమా చేసిన తొలి రైల్వే డివిజన్‌గా గుంతకల్లు డివిజన్ మరోసారి తన రికార్డును నిలుపుకోవడం విశేషం.

## ధర్మవరం సిఐ తల్లి స్వర్ణకుమారి దారుణ హత్య

### అదృశ్యమైన పదిరోజులకు వీడిన మిస్టరీ

### హత్యచేసి శ్మశానంలో పాతశవం కింద పూడ్చిన వైనం

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో పది రోజుల క్రితం అదృశ్యమైన ధర్మవరం సిఐ తల్లి స్వర్ణకుమారి (62) దారుణహత్యకు గురైన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. హత్యచేసిన స్వర్ణకుమారిని అయోధ్యనగర్ వెనుక వున్న స్మశానంలో పాతశవం వున్న గుంతలోనే గొనెసంచిలో పెట్టి పూడ్చేశారు. తాలుకా పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణశివారులోని జగన్‌కాలనీలో నివాసం వున్న స్వర్ణకుమారి ఒంటరిగా జీవనం కొనసాగిస్తోంది. ఈమె కుమారుడు ధర్మవరంలో సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒంటరిగా మదనపల్లెలో వుండే స్వర్ణకుమారికి దైవభక్తి ఎక్కువ కావటంతో తరచూ ఆలయాలకు వెళుతూ వుంటుంది. ఈ క్రమంలో గత నెల 28న తన ఇంటి సమీపంలో వున్న వెంకటేష్ ఆలయంకు తీసుకెళ్తానని చెప్పటంతో అతనితో కలిసి ఇంట్లో నుంచి వెళ్లింది. 11 గంటల సమయంలో స్వర్ణకుమారి స్నేహితురాలు ఫోన్ చేయగా, ఫోను పనిచేయలేదు. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. ఆలయాలకు వెళ్లే అలవాటు వున్న స్వర్ణకుమారి ఎక్కడికైన పూజకు వెళ్లివుంటుందని అనుకున్నారు. ఎక్కడికి వెళ్లిన 1వ తేది ఫించన్ కోసం వచ్చే అమె ఈనెల 1వ తేది రాకపోవటంతో స్థానికులకు అనుమానం కలిగింది. ఈ విషయంను ధర్మవరంలో వున్న కుమారుడు నాగేంద్రప్రసాద్‌కు తెలిపారు. వెంటనే మదనపల్లెకు చేరుకున్న నాగేంద్ర ప్రసాద్ తల్లి అదృశ్యమైనట్లు తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. దర్యాప్తులో స్వర్ణకుమారికి సంబంధించిన నగలు ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో వున్నట్లు గుర్తించారు. వాటిని అమె అదృశ్యమైన రోజే రూ.4.5లక్షలకు కుదవ పెట్టినట్లు తెలిసింది. స్వర్ణకుమారిని ఇంట్లో నుంచి తీసుకెళ్లిన వెంకటేష్ శనివారం, ఆదివారం ఇంటి వద్దనే వుండి అనంతరం పరార్ కావటంతో పోలీసులు వెంకటేష్‌పై అనుమానం కలిగింది. దీంతో అతని కోసం పలుచోట్ల గాలించగా మంగళవారం బెంగళూరులో వున్నట్లు గుర్తించారు. అతని అదుపులోకి తీసుకుని స్వర్ణకుమారి గురించి విచారించగా, అమెను హత్యచేసి పూడ్చేసినట్లు తెలిసింది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు అయోధ్యనగర్‌లోని



నిందితుడు వెంకటేష్



స్వర్ణకుమారి పాతచిత్రం

స్మశానవాటికలో పాతశవం వున్న గోతిలోనే పూడ్చినట్లు గుర్తించి, మృతదేహంను వెలికి తీశారు. గొనెసంచిలో కట్టి గుంతలో పడేశారు. మృతదేహం కొద్దిగా కుళ్లినట్లు వుండటంతో స్మశానంలోనే శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. అదృశ్యం కేసును హత్యకేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ కొండయ్య, సిఐ కళావెంకటరమణలు తెలిపారు.

## నేడు మహాసరస్వతి దేవిగా దుర్గమ్మ



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 8, ప్రభాత'వార్త' :** విద్యలన్నిటికి ఆటపట్టు, సకల వేదాలసారం, సకల శాస్త్రాలకు మూలం, శరన్నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి దుర్గమ్మవారు శ్రీ మహాసరస్వతి దేవిగా బుధవారం అనుగ్రహించనున్నారు.

సకల దారిద్ర్యాలకు మూలమైన అవిద్యను రూపుమాపి జ్ఞాన మనే వెలుగును ప్రసాదించే శ్రీ మహాసరస్వతి అమ్మవారిగా దుర్గమ్మను దర్శించుకుంటే సృష్టి, స్థితి, లయలతో కొట్టుమిట్టాడుతున్న జీవాత్మకు పరమాత్మ సాక్షాత్కారం లభించి ఐహికబంధాలనుండి విడివడి జీవన్ముక్తి లభిస్తుందని వేదోక్తి.

## గంగ నీరందిస్తేనే పంట..లేకుంటే తంటా



పంటభూములను దుక్కులు దున్ని వదిలేసిన దృశ్యం

**తొట్టంబేడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వ్యవసాయం వరుణుడి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి సాగుతోంది.ఈ ప్రాంతాల్లో శాశ్వత సాగునీటిని అందించే ప్రాజెక్టులు లేవు. స్వర్ణముఖిపరీవాహక ప్రాంతమైనా కొన్ని గ్రామాలకే పరిమితం. తొట్టంబేడులో వ్యవసాయానికి తెలుగుగంగ ఆసరాగా ఉంది. పూర్వం ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాజులు ముఖ్యంగా శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఊరూరా చెరువులును తవ్వించారు. ఈ చెరువులు వర్షం నీటితోనే నిండాలి. సాధారణంగా జూలై నుంచి ఆడపాదడపా అక్టోబర్ వరకు వర్షపునీటితోనే నిండాలి. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో భారీ వర్షాలు కురుస్తాయి. ఈప్రాంతాల్లో సాధారణ సగటు వర్షపాతం 1320మి.మీ కాగా ఈప్రాంతాల్లో తూర్పు మండలాల్లో ప్రధాన వ్యవసాయ ప్రాంతమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్నదాతలు వరుణుడి జాడకోసం ఎదురుచూస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తడంతో ప్రస్తుత రబీసీజన్ ప్రారంభమయ్యేనాటికి దుక్కులుదున్ని నార్లుపోస్తారు. అయితే ఈఏడాది వరుణుడి జాడలేకపోవడం, పక్కనే ఉన్న తెలుగుగంగ కాలువలో నీళ్ళు ఉన్నా పంటపొలాలకు ఉపయోగించరాదన్న అధికారులు ఆంక్షలు అన్ని కలపి అన్నదాతలను కుంగదీస్తున్నారు. .మండలంలో ప్రస్తుత రబీ సీజన్‌లో వరి 5వేల హెక్టార్లలోను, వేరుశనగ 200హెక్టార్లుతోను సాగుచేస్తున్నారు. ఇక చెరకు పంటతో పాటు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేస్తున్నారు. ప్రస్తుతం అన్నదాతలను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించేందుకు వ్యవసాయాధికారులు దృష్టిసారించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**తెలుగుగంగ ఉన్నా ఉపయోగం శూన్యం:** వ్యవసాయభూములకు ప్రధాన కాలువగా తెలుగగంగ కాలువను చెప్పుకోవచ్చును. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎంతో మహోన్నత ఆశయంలో అటు అన్నదాతలకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపకల్పన చేసిన తెలుగుగంగ కాలువ ఒక్కతొట్టంబేడు మండలంలోనే కాకుండా కెవిబిపురం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లోని వేలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తోంది. అంతేకాకుండా తమిళనాడు,తిరుపతి ప్రజల దాహార్తిని తీర్చుతోంది. అయితే గత వారం రోజుల క్రితం గంగ కాలువలో నీటిని విడుదల చేశారు. దీంతో పంటలు వేసుకుంటామనుకున్న అన్నదాతలకు నిరాశ ఎదురవుతోంది. గంగ కాలువలో నీరు పంటలకు కాదని, తమిళనాడు ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాత్రమే ప్రభుత్వం 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం గంగ కాలువలో 700క్యూసెక్కులకు పైగా నీరు ప్రవహిస్తోంది. ఎక్కడ అన్నదాతలు ఈనీటిని పంటపొలాలకు మళ్ళిస్తారో అని గంగ అధికారులు కాలువగట్లపై నిఘా వేశారు.

## పిఠాపురంలో మైనర్ బాలికపై అత్యాచారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** 16 ఏళ్ల బాలికపై టిడిపి నేత అత్యాచారానికి ఒడికట్టాడు. పిఠాపురం పట్టణా నికి చెందిన ఆటో డ్రైవర్ దుర్గాడ జాన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దుర్గాడ విజయలక్ష్మి భర్త. సోమవారం డ్రైవర్ జాన్ మరో మహిళతో కలిసి స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద బాలికను ఆటోలో ఎక్కించుకున్నారు. మాదాపురం డంపింగ్ యార్డ్‌కు తీసుకెళ్లి మహిళను కాపలా పెట్టి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని బాలికను వైద్య పరీక్షలు ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. నిందితులను అదుపులో తీసుకుని పోలీసులు విచారణ చేశారు. చికిత్స పొందుతున్నబాలికను సిపిఎం బృందం పరామర్శించి బాధితురాలి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెల్సుకున్నారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ బాలికపై అత్యాచారం జరగడం దారుణం అన్నారు. ఘటనకు పాల్పడిన వ్యక్తి టిడిపి పట్టణ మహిళ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ భర్త డి.జాను, సుబ్బలక్ష్మి అనే మరో మహిళతో కలిసి బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారన్నారు. మహిళలు బాలికలకు రక్షణ కరువైందని ఇటీవల కాలంలో హత్యాచారాలు పెరిగిపోయాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
సంఖ్య : 20-22/2024-25, తేది: 30.09.2024
శ్రీకాకుళం జిల్లాలో 03 పనులకు అంచనా విలువ : రూ.22.00 లక్షలు, అర్హత గల గుత్తేదారుల నుండి టెండర్లు ఆహ్వానించడమైనది. Grant : ZPP-15th Finance. టెండరు డాక్యుమెంటు లభించు తేది: 14.10.2024, ఉ.11.00గం. నుండి 22.10.2024, సా.4.00గం. వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం.9100120607.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య శాఖ, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.NO. 14225/CL/ADVT/1/1/2022-23 తేదీ: 08.10.2024

9-10Pg6exHMNWJQE.qxd:9-10Pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





## ఆచార్య రాచపాళెంకు జీవన సాఫల్య పురస్కారం

**అనంతపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** స్పందన అనంత కవుల వేదిక అనంత సాహితీ లోకాన్ని ఆధునిక వైపు నడిపిస్తూ, ఆధునిక కవిత్వానికి దిశా నిర్దేశం చేస్తున్న ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి చం.స్పందన ఆత్మీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారంను ప్రకటించింది. స్వర్ణ భారతి సాక్షిగా, పొలి, రెండు ప్రపంచాలు వంటి కవితా సంపుటాలను వెలువరించడంతోపాటు అనేక కవిత్వ విశ్లేషణ వ్యాసాలు రాసిన సుదీర్ఘ కృషికి గుర్తింపుగా స్పందన కన్వీనర్లు ఆచార్య రాచపాళెంను 2023 చం.స్పందన ఆత్మీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారానికి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. త్వరలో అనంతపురంలో జరగనున్న జీవన సాఫల్య పురస్కార ప్రధాన సభలో ఆచార్య రాచపాళెంకు నగదు బహుమతితోపాటుగా, జ్ఞాపిక, శాలువతో ఘన సత్కార కార్యక్రమం జరుగుతుందని స్పందన అనంత కవుల వేదిక అధ్యక్షులు తూముచర్ల రాజారామ్, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ శాస్త్రి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆచార్య రాచపాళెంకు చం.స్పందన జీవన సాఫల్య పురస్కారం లభించినందుకు స్పందన సభ్యులు షమీవుల్లా, అంకె శ్రీనివాస్, నందవరం కేశవరెడ్డి, రాధేయ, షేక్ నబి రసూల్, బండి నారాయణస్వామి, రాముడు, మధుర శ్రీ తదితర సాహితీ వేత్తలు హర్షం వెలిబుచ్చారు.

# కాదంబరి ఎవరో తెలియదు..

## వైఎస్సార్సీనేత విద్యాసాగర్ కట్టుకథ అల్లారు:

### వాంగ్మూలంలో సాక్షులు

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కాదంబరీ జెత్వానీతో మాకు పరిచయం లేదు. ఆమె నుంచి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో 5 ఎకరాల భూమిని కొనుగోలు చేశామనటం అబద్ధం . అందుకు అడ్వాన్సుగా ఆమెకు రూ.5 లక్షలు చెల్లించలేదు. అని బాలీవుడ్ నటి జెత్వానీ కేసులో కీలక సాక్షులైన నాగేశ్వరరాజు భరత్‌కుమార్‌లు న్యాయాధికారి ఎదుట సోమవారం వాంగ్మూలం ఇచ్చారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గత నెలలో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు ఇప్పటికే నటితోపాటు మరో సాక్షి శ్రీనివాసరావుల స్టేట్‌మెంట్లను కోర్టులో రికార్డు చేయించారు. సోమవారం విజయవాడలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కృష్ణా జిల్లా మొవ్వ మండలం కోసూరుకు చెందిన చిందా వీరవెంకట నాగేశ్వరరాజు, ఆయన అల్లుడు పెనమలూరు మండలం యనమల కుదురుకు చెందిన బోరుకాటి భరత్‌కుమార్‌ల వాంగ్మూలాలను మేజిస్ట్రేట్ నమోదు చేశారు. మాకు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌తో పెద్దగా సంబంధాలు లేవు. ఆయన తండ్రి జడ్పీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావుతో సాన్నిహిత్యం ఉండేది. విద్యాసాగర్ 2014లో వైకాపా తరఫున పెనమలూరు నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పుడే మేం చివరిసారిగా ఆయన్ను చూశాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో కాదంబరిపై నమోదైన కేసులో మమ్మల్ని సాక్షులుగా చేర్చారు. జగ్గయ్యపేటలో విద్యాసాగర్‌కు చెందిన 5 ఎకరాల స్థలాన్ని ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి తన పేరిట బోగస్ పత్రాలు సృష్టించి , మాకు విక్రయించిందని మేం అప్పట్లో స్టేట్‌మెంట్ ఇచ్చామన్నది అబద్ధం, ఈ కేసులోకి మమ్మల్ని అనవసరంగాలాగారు. మా పరువుకు భంగం కలిగించారు. దీనిపై కూచిపూడి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. తప్పుడు కేసు నమోదు చేసేందుకు విద్యాసాగర్ కట్టుకథ అల్లారు అని నాగేశ్వరరాజు భరత్‌కుమార్‌లు వాంగ్మూలంలో పేర్కొన్నారు.

# 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించండి..

## కేంద్రాన్ని కోరిన రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ వామపక్ష తీవ్రవాద కార్యకలాపాల నిర్మూలనకు భద్రతా సంబంధ వ్యయం పథకంకింద 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. సోమవారం దిల్లీలో కేంద్ర హోంమంత్రి ఆధ్వర్యంలో జరిగిన నక్సల్ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , మంత్రుల సదస్సులో ఆమె ఈ మేరకు ప్రత్యేక విజ్ఞాపన చేశారు. వామపక్ష ప్రభావం అధికంగా ఉన్న ఖమ్మం, విశఖపట్నం తూర్పుగోదావరి జిల్లాల్లో అదనపు మానవవనరులను మోహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రత్యేక పోలీసు అధికారుల గౌరవ వేతనానికి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.25.69 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు. గత ఏడాది జూన్‌లో వివిధ పనుల కోసం రాష్ట్రం నుంచి తరలించిన 5 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలే అందుబాటులో ఉన్నాయని దీనివల్ల నక్సల్ నిర్మూలన కార్యకలాపాలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రంలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు కేటాయించిన 346 మొబైల్ టవర్లలో ఇంకా 53 టవర్ల పనులు ప్రారంభించాల్సి ఉందని, వాటిని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతాల్లో 1455 కిలోమీటర్ల రహదారులు వంతెనల నిర్మాణం కోసం పంపిన ప్రతిపాదనలకు వెంటనే ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తవలస మండల రెల్లి వద్ద గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం 526 ఎకరాల భూమి గుర్తించామని ఆ ప్రాజెక్టుకు త్వరగా అనుమతివ్వాలని కోరారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమరవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో యాంటీ నార్కొటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని అనిత కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దాని సామర్థ్య నిర్మాణం, ఇతర రాష్ట్రాలతో కలిసి సంయుక్త టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు కేంద్రం నుంచి సహాయసహకారాలు అందించాలని కోరారు. దీనివల్ల రాష్ట్రంలో గంజాయి సమస్యను అరికట్టడంతోపాటు, నక్సలైట్లకు ఆర్థిక వనరులు సమకూర్చేవారి కార్యకలాపాలు అరికట్టేందుకూ వీలవుతుందని అమిత్‌షాకు వివరించారు. సీఎస్ నీరబ్‌కుమార్‌ప్రసాద్, డీజీపీ ద్వారకాతిరుమల రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కలిసిన నటుడు షాయాజీ షిండే



**విజయవాడ,అక్టోబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్రాల్లో ప్రతి నాయక పాత్రదారి షాయాజీ షిండే ఏపీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పవన్‌తో షిండే పలు అంశాలపైన మాట్లాడుతూ ఒక నిబద్ధతతో పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు అభినందించారు.ఆలయాల్లో ప్రసాదంతో పాటు భక్తులకు ఒక మొక్కను కుడా అందిస్తే పచ్చదనం పెరుగుతుందంటూ షిందు తన ఆలోచనను పవన్‌తో వ్యక్తం చేసారు.గతంలో ఇదే అంశంపై షిండే ఇటీవల ఒక మీడియా సమావేశంలో కీలకంగా ప్రకటించారు.తాను భావాలను పవన్ కల్యాణ్‌తో పంచుకుంటానని ఆయన తెలిపారు.అన్నట్లుగానే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిగత మజిలీ కార్యాలయానికి షిండే వచ్చి,ఆయనతో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.ఆ మేరకు పవన్‌కు షిండే వినతి పత్రం అందజేసారు.ఈ అంశంపై డి.,సీఎం పవన్ స్పందించారు.తప్పకుండా ఈ సూచనను సీఎం చంద్రబాబుతోను,తమ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటానని షిండేకు మాట ఇచ్చారు.ఈ విషయాన్ని జనసేన పార్టీ తన అధికారిక "ఎక్స్" వేదిక వెల్లడించింది.

# వడ్డీలతో పెరిగిపోతున్న దేవస్థానం బకాయిలు

## ఆటుపోటుల మధ్య శ్రీకాళహస్తి మున్సిపాలిటి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పురపాలకసంఘానికి కొందరు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించకపోవటంతో అప్పులపై వడ్డీలకు వడ్డీలతో రానిబకాయిలు తడిసి మోపెడు లెక్కల్లో చూపుతుంది. అసలు కంటే వడ్డీల లెక్క నాలుగైదురెట్లు పెరిగింది. రాని బకాయిలు కోట్లలో చూపుతుంది. ఇక శ్రీకాళహస్తికి రావాల్సిన దేవస్థానం నుంచి మొత్తాలు వసూలు కావటం లేదు. అయితే చెల్లింపుల్లో దేవస్థానం నిర్లక్ష్యం వహించటంతో మున్సిపాలిటి అభివృద్దిలో వెనుకబడుతుంది. అయితే అభివృద్ది పనులు చేపట్టాలంటే పన్నులు వసూలు చేయాల్సిందే. 2016లో ఇక్కడ పని చేసిన ప్రస్తుత విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పని చేస్తున్న ఇఓ మున్సిపాలిటికి 2004 నుంచి ఇస్తున్న పార్కింగ్ ఫీజులు రూ.30లక్షలకు ఎగానమం పెడుతూ తీర్మానం రాసారు.దాంతో మున్సిపాలిటికి ప్రతి ఏడాది వచ్చే రూ.30లక్షలు అదాయం తగ్గింది. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 20,907 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వాటి నుంచి ప్రతి ఏటా పన్నుల డిమాండ్ రూ.11కోట్ల డిమాండ్ ఉంది. అయితే ప్రతి ఏడాది సిబ్బంది పరుగులు తీసి వసూళ్లు చేస్తే 90శాతం వసూలు అవుతుంది. ఇక ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.6 కోట్లు బకాయిలు వసూలు కావాల్సి ఉంది. స్కిట్ కళాశాల రూ.80లక్షలు ఉంది. అయితే ఈ బకాయిలకు సంబంధించి కోర్టులో కేసులు నడుస్తున్నందువల్ల పెండింగ్, ఇక కేంద్ర సంస్థ రైల్వేస్టేషన్ రూ.15లక్షలు బకాయిలు ఉంది. దాంతో ఇక్కడ వసూళ్ళ కోసం కోర్టును ఆశ్రయించారు.ఈ కళాశాలను మూసివేసారు. విడిఓ ట్రైనింగ్ సెంటర్ రూ.12లక్షలు బకాయి ఉంది.ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన బకాయిలు వసూలు అవుతాయా? అని చర్చించుకుంటున్నారు. 2004కు పూర్వం దేవస్థానం కార్‌పార్కింగ్‌తో పాటు మున్సిపల్ పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారు. అయితే పుణ్యక్షేత్రంలో రెండు పార్కింగ్ ఫీజులు కట్టడానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని భావించి ఒకే ఫీజు వసూలు చేయాలని అప్పటి నాయకులు తీర్మానించారు.

# నల్లమల అడవిలో అలుగును వేటాడిన వ్యక్తులను అరెస్టు చేసిన అధికారులు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త** నల్లమల అరణ్యం పెద్ద దోర్నాల అటవీ శాఖ రేంజ్ పరిధి చిలకచర్ల బోడుగూడెం అటవీ ప్రాంతంలో అలుగును వేటాది అమ్మకానికి సిద్ధమైన ఐదుగురు సభ్యుల గల ముఠాలో దోర్నాల అటవీ రేంజ్ అధికారులు ముగ్గురిని పట్టుకుని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారైనట్లు ఫారెస్టు అధికారులు ఎస్‌కే మునీర్, నాయబ్ రసూల్ మగళవారం తెలిపారు. పరారైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో పెద్దదోర్నాల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మాండ్ల పెద్దన్న, సుందరయ్య కాలనీకి చెందిన మందా బాబురావు, జమ్మి దోర్నాలకు చెందిన చాట్ల దానమయ్యలు ఉన్నారు. పరారైన వారిలో పెద్దరవీడు మండలం ప్రగల్లపాడుకు చెందిన కుడుములు బయ్యన్న, చిలకచర్ల బోడుగూడానికి చెందిన దాసరి బుడ్డన్న ఉన్నట్లు డీఆర్‌ఓ నాయబ్ రసూలన, ఎఫ్ఎస్‌ఓ మునీర్ తెలిపారు. పల్లమల అటవిలో వేటాడిన అలుగును దళారుల ద్వారా అమ్మకానికి పెట్టినట్లు పారెస్టు అధికారులు గుర్తించారు. ఈ మేరకుఅందిన సమాచారం మేరకు చిన్న గుడిపాడు వద్ద ఆర్డీటీ కార్యాలయం వద్ద అనుమానంగా ఉన్న కొందరిని



అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తీగ లాగితే డొంక కదిలింది. చల్లకచర్లకు చెందిన దాసరి బుడ్డన్న వేటాడిన అలుగును కొత్తూరుకు చెందిన మాండ్ల పెద్దన్న ద్వారా అమ్ముకునేందుకు ప్రయత్నం సాగించారు. మాండ్ల పెద్దన్న ప్రగల్లపాడుకు చెందిన కుడుముల బయ్యన్నను సంప్రదించి అలుగును అమ్మి పెట్టమని అప్పగించాడు. దీంతో కుడుముల బయ్యన్న వద్దకు మంద బాబురావు, చాట్ల దానమయ్యలు వెళ్లి బేరసారాలు కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో అదుపులోకి తీసుకున్న నిందితుల నుండి వారి ఫోన్ కాల్ డేటా ద్వారా అక్రమ రవాణా గుట్టు వ్యవహారం ఫారెస్టు అధికారుల విచారణలో బయట పడ్డట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. ఇద్దరు నిందితులు పట్టుపడితే గాలి అలుగు ఎక్కడున్నది.. దీని స్మగ్లింగ్ వెనుక ఎవరు ఉన్నది పూర్తి సమాచారం వచ్చే అవకాశం ఉంది. ప్రగళ్లపాడుకు చెందిన వ్యక్తి అలుగును కోసుకుని వండుకుతిన్నట్లు తెలిపాడని, అలుగు తమ స్వాధీనంలో లేదని ఫారెస్టు అధికారులు తెలిపారు. మిగతా ఇద్దరు నిందితులు ఫారెస్టు అధికారులకు పట్టుబడితే అలుగు స్మగ్లింగ్ వ్యవహారం పూర్తిగా బయటపడుతుంది. ఏదీ ఏమైనప్పటికి గత వారం రోజులుగా ఫారెస్టు అధికారులు వన్య ప్రాణాలు వేటాడుతున్న వ్యక్తుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. ఇది లా ఉండగా వైద్య శాస్త్రంలో అలుగుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. దీర్ఘకాలిక రోగాలకు, శక్తి సామర్థ్యాలకు అలుగు ఎంతో ప్రయోజనకారి అని, వైద్యం పేరుతో కొందరు వాటిని యథేచ్ఛగా వేటాడుతూ ఆ జాతి ఆనవాలు లేకుండా చేస్తున్నారు. పర్యావరణ సమతుల్యానికి వన్యప్రాంతంలో ఎంతగానో ఉపయోగపతాయి. జీవకోటికి పర్యావరణానికి ఉపయోగపడే వన్యప్రాణులు స్మగ్లర్ల చేతిలో బలి అవడం దురదృష్టం. వన్యప్రాణి సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఆహార భద్రత తనిఖీల కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఒప్పంద దృశ్యం

# ఆహారభద్రత కోసం ఎఫ్ఎస్ఎస్ఎఐతో

## రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆహార భద్రత తనిఖీల కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.ఈ మేరకు (ఎఫ్ఎస్ఎస్ఏఐ) కార్యాలయంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో రూ.88కోట్లు ఒప్పందం(ఎమ్‌వోయూ) జరిగింది.ఈ ఒప్పం దాన్ని అనుసరించి ల్యాబ్‌లు, మౌలిక వసతులు ఏర్పాటుతో పాటు సిబ్బందికి ఎఫ్ఎస్ఎస్ఏఐ శిక్షణ ఇవ్వనుంది. రూ. 40కోట్లుతో విశాఖ,తిరుమల, కర్నూలుల్లో ప్రభుత్వం మైక్రో బయాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో జిల్లాలో 5 ప్రాథమిక ప్రయోగ కేంద్రాలు,15 మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది., ప్రతి ల్యాబ్‌లో రూ.21కోట్లుతో మౌలిక వసతుల ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. గత అయిదేళ్ళలో ఆహార భద్రత,ప్రమాణాల్లో రాష్ట్ర ర్యాంకు దిగజారిన పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ పందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏపీ ఆహార భద్రతా ప్రమాణాల చట్టం అమలుకు పటిష్టమై చర్యలు తీసుకున్నట్లు జరిగింది.ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జికూటివ్ ఆఫీసర్ జి,కమలవర్ధనరావు,ఏపీ ఫుడ్ సెఫ్టీట కమీషనర్ సి.హారికిరణ్, ఎఫ్ఎస్ఎస్ఎఐ ఈ ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచిత ఇసుక అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొల్లు రవీంద్ర

## తక్కువ ధరకే నాణ్యమైన మద్యం సరఫరా

**విజయవాడ అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఉచిత ఇసుక అందించాలనే లక్ష్యంతో జులై 8 నుంచి రాష్ట్ర ప్రభుత్వంఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చిందని అక్టోబరు 16 నుంచి పూర్తిస్థాయిలో వినియోగదారులకు ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర గనుల భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి నగరంలోని రహదారులు భవనాల అతిథుల గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రభావంతో జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతం నుంచి ఇసుక బయటకు తెచ్చేందుకు అవకాశం లేదని, అయితే అక్టోబరు 16 నుంచి పూర్తిస్థాయిలో వినియోగదారులకు ఉచిత ఇసుకను అందుబాటులోకి తెస్తామని, ఆ లోపుగా ర్యాం పుల నిర్మాణం ఇతర రవాణా సౌకర్యాలను సమకూర్చటం జరుగుతుందన్నారు. జిల్లాల డీసిల్టేషన్ పాయింట్లు 28, మాన్యువల్ 8, సెమీ మేకనైజ్డ్ రీచ్‌లు 48 ఉన్నాయన్నాయని, అదేవిధంగా పట్టా భూములను గుర్తించి వాటి నుంచి సైతం డిమాండ్కు తగ్గ ఇసుకను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉచిత ఇసుక విధానమును పర్యవేక్షిం చేందుకు అదేవిధంగా ధరలను నిర్ణయించేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ పర్యవేక్షిస్తుం దన్నారు.వినియోగదారుల ఉచిత ఇసుక పొందుటకు కేవలం రవాణా, నిర్వహణ ఖర్చులు మాత్రమే చెల్లించాల్సి ఉంటుం దన్నారు. సొంత వాహనం కలిగిన వారు లోడింగ్ చార్జీలు మాత్రమే చెల్లించి ఇసుకను పొందవచ్చు అన్నారు. వినియోగ దారులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకొచ్చిందని, దీనిలో భాగంగా ఇటీవల 3336 షాపులకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. షాపు పొందేందుకు దరఖాస్తు ఫీజ్ రెండు లక్షలు చెల్లించి డ్రాలో పాల్గొనవచ్చని, ఇప్పటివరకు దాదాపు 20 వేల దరఖాస్తులు వచ్చాయని మంత్రి తెలిపారు.తర్వాతి దశలో గీత కార్మికులకు 10 శాతం 340 షాపులు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా డ్రా నిర్వహిస్తామన్నారు. భారతదేశంలోని ఏ ప్రాంతం నుంచైనా ఒక మనిషి ఎన్ని దరఖాస్తు లైన చేసుకొని డ్రాలో పాల్గొనవచ్చని ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో కూడా ఈనెల 10 వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు బండి రామకృష్ణ తలారి సోమశేఖర్ కుంచె నాని ఇలియాజ్ పాషా, ఖాజావలి, కొట్టే వెంకటరావు పాల్గొన్నారు.

# సిరులతల్లి శ్రీ మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మ

## సిఎం పట్టువస్త్ర సమర్పణకు ఏర్పాట్లు ముమ్మరం

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 8, ప్రభాత'వార్త' :** బుధవారం దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున శ్రీ అమ్మవారిని దర్శించుకుంటారని, ఆమేరకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్రదేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. శ్రీమహాలక్ష్మిదేవిగా దుర్గమ మ్మను దర్శించుకున్న మంత్రి ఇంద్రకీలాద్రి దిగువన మోడల్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మూలా నక్షత్రం సందర్భంగా పెద్దఎత్తున ఏర్పాట్లు చేసినట్లు



దుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం సిబ్బంది, ఎమ్మెల్యే గురుప్రసాద్

వెల్లడించారు. అశేషంగా తరలివచ్చే భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. సిఎం పట్టువస్త్ర సమర్పణ సందర్భంగా సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులుండవని స్పష్టంచేశారు. మూడు క్యూలైన్లను మాత్రమే దర్శనానికి అనుమతిస్తా మన్నారు. అన్ని క్యూలైన్లలోనూ ఉచిత దర్శనం మాత్రమే వుంటుందని, రు.100, రు.300, రు.500ల దర్శన టికట్లు రద్దు చేశామన్నారు. కార్యక్రమంలో దేవదాయ ప్రిన్సిపల్ సెక్రటరి సత్యనారాయణ, కలెక్టర్ జి సృజన, ఇఓ కె ఎస్ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంగళవారం దుర్గమ్మ ఆలయంలోని మీడియా పాయింట్లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పురాణపండ శ్రీనివాస్ రచించిన హరే హరే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దుర్గమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించడానికి బుధవారం రానున్న సందర్భంగా నగరంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తామని, ఆయా సమయాలకు అనుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ చేపడతామని విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు వెల్లడించారు. కెనకదుర్గ ఫ్లైఓవర్‌పై ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలుండవన్నారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద వున్న ఫ్లైఓవర్‌పై మాత్రం ట్రాఫిక్ నిలిపివేస్తామన్నారు. ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న 4500 మందితో పాటు మరో 1100 మంది పోలీసులు విధులను 110 హోల్డింగ్ టీంలుగా నిర్వహిస్తార న్నారు. అన్నప్రసాదం కేంద్రాలు, ప్రసాదాలు విక్రయించే కౌం టర్ల వద్ద రద్దీ లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, అన్నదాన కేంద్రాల ఏర్పాట్లు, మంచినీరు, మజ్జిగ, పసిపిల్లలకు వేడిపాలు పంపిణీ వంటివి అందరికి అందేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులవల్ల తొక్కిసలాట జరగకుంటా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే అత్యవసర వైద్య సేవలందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారికి జరుగుతున్న దసరా ఉత్సవాల్లో తోబుట్టువు అన్నవరం



శ్రీసత్యనారాయణ స్వామివారి తరపున శ్రీ అన్నవరం సత్యనారాయణస్వామి వారి దేవస్థానం నుండి ఆలయ అధికారులు పట్టువస్త్రాలను తీసుకొని దుర్గమ్మవారి ఆలయానికి రాగా వారికి మేళతాళాలు, మంగలవాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో పండితులు మంగళకరస్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించిన అన్నవరం సత్యనారాయణ స్వామివారి దేవస్థానం అధికారులకు దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రాలను అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. జగజ్జనని దుర్గమ్మకు పెద్దకుమారుడు శ్రీ కాణీపాకం వరసిద్ది వినాయక స్వామివారి తరపను శ్రీ కాణీపాకం వరసిద్ధి వినాయక స్వామివార్ల దేవస్థానం ఇఓ గురుప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్ , ఆలయ అర్చకులు పట్టు వస్త్రాలను తీసుకొని దుర్గమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. వారికి మేళతాళాలు, మంగల వాయిద్యాలు, వేదమంత్ర పఠనాలతో పండితులు మంగళకరస్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించిన అన్నవరం సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఇఓ పట్టెం గురుప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే డా మురళీమోహన్ తదితర బృందానికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రాలను అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# పెండింగ్ బిల్లులపై ఉద్యమ కార్యాచరణ: ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమ కార్యాచరణను ప్రకటించాల్సి ఉంటుందని తెలిపారు. పీఆర్‌టీయూ టీఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రెండు రోజులపాటు హైదరాబాద్‌లో జరగగా.. సమావేశాల్లో ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తిరిగి రాష్ట్ర అధ్యక్షులుగా పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎన్నిక కాగా.. రాష్ట్రన ప్రధాన కార్యదర్శిగా పుల్గం దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, మెడికల్, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు మరియు రెగ్యులర్ వేతనాలకు సంబంధించిన సప్లిమెంటరీ బిల్లులు మొత్తం దసరా పండుగలోపు చెల్లించాలని.. లేనిపక్షంలో పెండింగ్ బిల్లుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణను చేపడతామన్నారు. ఉపాధ్యాయులు తాము దాచుకున్న సొమ్మును సైతం తమ అవసరాలకు సరైన సమయంలో పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున వెంటనే పెండింగ్ బిల్లులన్నీ ఏకమొత్తంలో చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను దసరా కానుకగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ నివేదికను తెప్పించుకొని 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలన్నారు. అలాగే ఉద్యోగులకు సంబంధించిన నగదు రహిత హెల్త్‌కార్డులను జనవరిలోగా అమలు పరచాలని రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

9-10Pg5exHMNWJQE.qxd:9-10Pg5exHMNWJQE.qxd 1/1/02 6:14 AM Page 1



# యుఎస్ ప్రెసిడెంట్‌గా గెలిస్తే పుతిన్‌ను కలవబోను

## డెమోక్రటిక్ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్




**వాషింగ్టన్, అక్టోబరు 8:** అమెరికాలో వచ్చే నెల అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమె రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే రష్యా-ఉక్రెయిన్‌ల శాంతి చర్చల్లో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలవబోనని ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో వారి మధ్య శాంతి చర్చల్లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కలుస్తారా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆమె ఈ మేరకు బదులిచ్చారు. 'ఉక్రెయిన్ లేకుండా ద్వైపాక్షిక చర్చలు కావు. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఆ దేశమే చెప్పాలి' అని ఆమె పేర్కొన్నారు. ఇక, ఉక్రెయిన్‌పై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విధానాలపై హారిస్ విమర్శలను పునరుద్ఘాటించారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉండి ఉంటే పుతిన్ ప్రస్తుతం ఉక్రెయిన్‌లోని కీవ్‌లో అధికారాన్ని సాధించేవారన్నారు.

**ట్రంప్ అధ్యక్షుడయ్యే వరకు వెన్నంటే ఉంటా: మస్క్**

వచ్చే నెల అమెరికాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ అధ్యక్షుడయ్యే వరకు తాను వెన్నంటే ఉంటానని మస్క్ వెల్లడించారు. టకర్ కార్లసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ట్రంప్ గెలవకపోతే అమెరికాకు ఇవే చివరి ఎన్నికలని మస్క్ అభిప్రాయపడ్డారు. డెమోక్రాట్లు గెలిస్తే ప్రజాస్వామ్యానికి ముప్పని ఆయన ఆరోపించారు. ఇటీవల అమెరికాలో కీలకంగా మారిన వలసదారుల అంశంపై ఆయన స్పందించారు. ఉద్దేశపూర్వకంగా వారిని కొన్ని కీలక రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తాను నమ్ముతున్నానన్నారు. వారికి పౌరసత్వం లభిస్తే వారు డెమోక్రాట్ల ఓటర్లుగా మారతారని విమర్శించారు. మరో నాలుగేళ్లు అమెరికాను పరిపాలిస్తే చట్ట విరుద్ధమైన చర్యలను అమలు చేస్తారన్నారు. ఫలితంగా స్వింగ్ స్టేట్స్ కనుమరుగవుతాయని విమర్శలు చేశారు.

# యుద్ధం ముగింపునకు భారత్ మద్దతు అవసరం

## ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ ఆశాభావం



**టెల్‌అవీవ్, అక్టోబరు 8:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతుంది. ఈ ఘర్షణలు ప్రారంభమై యేడాది పూర్తయింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ మాజీ ప్రధాని ఎహుద్ ఓల్మెర్ట్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముగించాలనే పిలుపునకు భారత ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇస్తారని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. అంతర్జాతీయ నాయకులలో భారత ప్రధాని ముఖ్యమైన నాయకుడని ఓల్మెర్ట్ పేర్కొన్నారు. 'ఇజ్రాయెల్-హమాస్‌ల సమస్యను పరిష్కరించేందుకు భారత్ నుంచి మద్దతు అవసరం. భారత్ అపారమైన, ముఖ్యమైన అత్యంత గౌరవనీయమైన దేశం. యుద్ధం ముగింపునకు ఆ దేశ నాయకత్వం మాకు, పాలస్తీనియన్లకు అత్యంత అవసరం' అని ఆయన పేర్కొన్నారు. యుద్ధం ముగించాల్సిన సమయం వచ్చిందన్నారు. గాజాలో యుద్ధాన్ని ఆపాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంటుందని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. 'మేము హమాస్ సైనిక శక్తిని విచ్ఛిన్నం చేశాం. గాజాలోని అనేక సొరంగాలను ధ్వంసం చేశాం. ఇజ్రాయెల్‌కు చెందిన వారు ఎంతోమంది ఇప్పటికీ హమాస్ చేతిలో బందీలుగా ఉన్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి యుద్ధాన్ని ఆపవలసి వస్తే, అది కచ్చితంగా చేయాలి' అని ఆయన వెల్లడించారు. గత యేడాది అక్టోబరు 7న హమాస్ దక్షిణ ఇజ్రాయెల్‌పై భీకర దాడులు చేశారు. ఈ దాడుల్లో 1,200మంది మృత్యువాతపడగా, 250 మంది బందీలుగా తీసుకెళ్లారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. వీటిలో 42 వేలమందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందగా, రెండు మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# రేపటి నుంచి లావోస్ పర్యటనకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ప్రధాని నరేంద్రమోడతీ రెండు రోజులపాటు లావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 10,11 తేదీల్లో ఆయన లావోస్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ సందర్భంగా మోడీ 21వ ఆసియాన్, ఇండియా సమ్మిట్, 19వ ఈస్ట్ ఏషియా సదస్సులో పాల్గొనన్నారని పేర్కొంది. ప్రస్తుతం ఆసియాన్, ఇండియాకు లావోస్ అధ్యక్షత వహిస్తోంది. ఈ సమావేశాల్లో భారత్ వివిధ దేశాలతో భాగస్వామ్య ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై చర్చించే అవకాశముందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా మోడీ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక విషయాలకు సంబంధించిన సమావేశాల్లోనూ పాల్గొనన్నారని సమాచారం. భారతదేశంలో యాక్ట్‌ఈస్ట్ పాలసీ వచ్చి దశాబ్దకాలం అవుతోంది. ఈ పాలసీ ఇండో, పసిఫిక్ అభివృద్ధికి కీలక స్తంభం వంటిది అని విదేశాంగశాఖ పేర్కొంది. కాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వేళ ప్రధాని నరేంద్ర మోడీ ఇరుదేశాలను సందర్శించి యుద్ధం ముగింపు విషయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన ఇటలీ, అమెరికాలోనూ పర్యటించారు. ప్రస్తుతం మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోడీతో విస్తృతస్థాయిలో సమాలోచనలు జరిపారు.

# జమ్ముకశ్మీర్ తదుపరి సిఎంగా ఒమర్ అబ్దుల్లానే

## నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడి



**శ్రీనగర్, అక్టోబరు 8:** ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ దూసుకెళుతోంది. ఎన్నికల ముందే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఈ పార్టీ తాజాగా వెలువడుతున్న ఫలితాల్లో గెలుపు, ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. దీంతో తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు ఒమర్ అబ్దుల్లానే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని తెలిపారు. పదేళ్ల తరువాత ప్రజలు తమ తీర్పును తెలియజేశారు. ఆగస్టు 5 నాటి నిర్ణయాన్ని తాము అంగీకరించడంలేదని స్పష్టంగా చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మా కూటమి నిరంతరం పోరాడుతుంది అని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 2 గంటల వరకు వెలువడిన ఫలితాల ప్రకారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆధిక్యం, విజయం కలిపి 41స్థానాలతో దూసుకెళుతోంది. బిజెపి 29 స్థానాలకు పరిమితమైంది. పిడిపి 4, కాంగ్రెస్ 5, ఇతరులు 11 స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 46 స్థానాలు అవసరం.

# ఎన్నికలను తేలికగా తీసుకోవద్దు..

## హర్యానా ఫలితాలవేళ కేజ్రీవాల్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతి కిలబడింది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల్లో అతివిశ్వాసం పనికి రాదని వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడి పనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఆయన సొంత రాష్ట్రం హర్యానాలో ఆప్ ఖాతా తెరవలేదు. హర్యానాలో బిజెపి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పయనిస్తోంది. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్ ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం బిజెపికి లాభించిందనే చెప్పాలి. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులైనాయి. చివరకు ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తారుమారయ్యాయి. ఇక త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.



# హర్యానా ఇవిఎంలపై అనుమానం

## ఓట్లలెక్కింపులో అవకతవకలు: కాంగ్రెస్‌నేతలు జైరామ్‌రమేష్, పవన్‌ఖేరా

**న్యూఢిల్లీ,అక్టోబరు 8:** హర్యానాలో అసెంబ్లీ ఓట్ల లెక్కింపు సక్రమంగా జరగలేదని, ఎన్నికల ఓట్ల లెక్కింపు వివరాలను సకాలంలో అప్‌డేట్ చేయలేదని కాంగ్రెస్‌సీనియర్ నాయకులు జైరామ్ రమేష్, పవన్‌ఖేరాలు అనుమానాలు వ్యక్తం చేసారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించడంలేదని వారు స్పష్టం చేసారు. ఈవిఎంలలో అవకతవకలు జరిగాయని ప్రజల అభీష్టాన్ని బిజెపి తారుమారుచేసిందని ఆరోపించారు. మధ్యాహ్నంవరకూ తాను ఈసీతో టచ్‌లో ఉంటూమూడు జిల్లాల్లోని ఈవిఎంలపై ఫిర్యాదు చేసినట్లు జైరామ్‌రమేష్ చెప్పారు. హర్యానాలో ఫలితాలు పూర్తిగా అనూహ్యంగా ఆశ్చర్యకరంగా ఉన్నాయని రమేష్ అన్నారు. క్షేత్రస్థాయికపరిస్థితికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజాభీష్టాన్ని తారుమారు చేయడమేనని ప్రజాస్వామ్య ప్రక్రియను నాశనం చేయడమేనని విమర్శించారు. మంగళవారం ఉదయమే ఈసీ వెబ్‌సైట్‌లో ఫలితాల సరళి అప్‌డేట్ సక్రమంగా జరగలేదంటూ జైరామ్ రమేష్ ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన ఈసీ కాంగ్రెస్ ఆరోపణలు బాధ్యతా రాహిత్యం అని పేర్కొంది. మరో కాంగ్రెస్ నేత పవన్‌ఖేరా కూడా హర్యానా ఫలితాలు అనూహ్యంగా ఉన్నాయన్నారు.

# ఒడిశాలో ప్రభుత్వ భవనాలకు కాషాయరంగు : అధికారుల ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఒడిశాలోని బిజెపి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలను కాషాయం, ఎరుపు రంగుల్లోకి మార్చాలని నిర్ణయించింది. ఈ మేరకు ఓ అధికార ప్రకటనను సైతం విడుదల చేసింది. మరమ్మతులు, పునరుద్ధరణ పనుల్లో భాగంగా రాష్ట్రంలోని అన్ని కొత్త ప్రభుత్వ భవనాలకు అలాగే ప్రస్తుత భవనాలకు ఏకరీతిన రంగు వేయాలని నిర్ణయించాం. దీన్ని అనుసరించేందుకు ప్రభుత్వ ఆమోదాన్ని తెలియజేయాలని కోరాం అని ప్రజాపనులశాఖ స్పెషల్ సెక్రటరీ లక్ష్మీకాంత పాడి పేర్కొన్నారు. ఇక, భవనాల బయటి గోడలకు ఎరుపురంగు అంచులతో కాషాయం రంగు వేయనున్నట్లు అందులో వెల్లడించారు.



వర్షాకాలం అనంతరం ఈ పెయింటింగ్ పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వివిధ విభాగాల ఇంజనీర్లకు సైతం లేఖలు అందచేశారు. వివిధ శాఖలతో చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వ భవనాలకు ఏకరూప రంగు ఖరారు చేసినట్లు రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ సైతం విలేకరులతో వెల్లడించారు.

# వైద్యుల ఆందోళనకు మద్దతుగా 50 మంది రాజీనామా

**కోల్‌కత్తా, అక్టోబరు 8:** బెంగాల్‌లోని కోల్‌కత్తా ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యవిద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో రాష్ట్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులుచేపట్టిన నిరాహార



దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతుప్రకటించారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావంప్రకటించగా తాజాగా ఆర్జీకర్ ఆసుపత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు బోధనా సిబ్బంది మూకుమ్మడి రాజీనామాలు చేసారు. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. గత ఆగస్టు 9వ తేదీ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తిమేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు.

తమ డిమాండ్లను నెరవే ర్చేందుకు రాష్ట్రప్రభుత్వం హామీ ఇవ్వ డంతో 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈక్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం నుంచి సానుకూల కార్యాచరణ లేదని చేపట్టిన నిరవదికదీక్ష మంగళవారానికి నాలుగోరోజుకు చేరింది. మంగళవారం సాయంత్రం పెద్ద ఎత్తున ఆసుపత్రి ఎదుట నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు.

# 'పట్టు' పట్టిన వినేశ్ ఫొగాట్: హర్యానా ఎన్నికల్లో విజయం

**చండీగఢ్, అక్టోబరు 8:** కుస్తీ యోధురాలు, కాంగ్రెస్ నాయకురాలు వినేశ్ ఫొగాట్ హర్యానా ఎన్నికల్లో విజయం సాధించారు. జులానా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. పారిస్ ఒలింపిక్స్ వేదికగా తృటిలో పతకాన్ని చేజార్చుకున్న ఆమె ఎన్నికల సమరంలో మాత్రం ఓటమిని దరి చేరనివ్వలేదు. ఈ స్థానంలో బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి యోగేశ్‌కుమార్, ఆప్ అభ్యర్థి కవితా రాణి ఆమె చేతిలో పరాజయం పాలయ్యారు. గెలుపు అనంతరం వినేశ్ మీడియాతో మాట్లాడారు. ప్రజల ప్రేమ ఫలితాల్లో కనిపించింది. ఇది ప్రజల పోరాటం. అందులో వారు గెలిచారు. నేను వారి ప్రతినిధిని మాత్రమే. రాబోయే అయిదేళ్లపాటు ప్రజల అంచనాలు అందుకోవడానికి కృషి చేస్తా. ఈ దేశం నాకు ఇచ్చిన ప్రేమ, నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అని తెలిపారు. వినేశ్ విజయంపై రెజ్లర్ బజరంగ్ పునియా అభినందనలు తెలుపుతూ పోస్టు పెట్టారు. విజయం సాధించిన భారత పుత్రిక వినేశ్ ఫొగాట్‌కు అభినందనలు. ఇది జులానా సీటుకు సంబంధించిన పోటీ కాదు. అలాగే ఏదో మూడు నాలుగు స్థానాలు, పార్టీల మధ్య పోరు అసలే కాదు. ఈ పోరు బలమైన అణచివేత శక్తుల మధ్య జరిగింది. అందులో వినేశ్ గెలిచింది అని ఆమె ఫొటోను షేర్ చేశారు. తన సమీప బిజెపి ప్రత్యర్థిపై ఆరువేల ఓట్ల తేడాతో ఆమె గెలుపొందారు. అక్టోబర్ 5న హర్యానాలో ఎన్నికలు జరగ్గా ఈ రోజు ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ రాష్ట్రంలో బిజెపి మూడోసారి అధికారాన్ని చేపట్టేదిశగా పయనిస్తోంది. తొలుత కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా తర్వాత కమలం ధాటికి నిలవలేక రెండో స్థానానికి పరిమితమైంది. ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురైన సంగతి తెలిసిందే. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఖాళీ చేతులతో ఆమె స్వదేశానికి చేరుకోవాల్సి వచ్చింది. ఆ పరిణామం యావత్ భారతావనిని బాధించింది. అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించిన ఆమె కాంగ్రెస్ చేరి రాజకీయ ప్రయాణాన్ని ఆరంభించింది.



# ముందస్తు సర్వేలు తలకిందులు!

## హర్యానాలో బిజెపి హ్యాట్రిక్



**చండీఘర్, అక్టోబరు 8:** లోక్‌సభ ఎన్నికల్లో జరిగిన నష్టం నుంచి బిజెపి గణనీయంగా కోలుకోగలిగింది. 90 నియోజకవర్గాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. బిజెపి హర్యానాలో 48 స్థానాలు గెలుచుకుని మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధంచేసుకుంటుంటే ఎన్నికల ముందస్తు సర్వేలను అనుసరించి కాంగ్రెస్ కూటమిదే హర్యానా అన్న ఫలితాలు తారుమారయ్యాయి. ఓటర్ల నాడిని రాజకీయ పార్టీలు పసిగట్టలేకపోయాయి. అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ ప్రభుత్వ వ్యతిరేకతను సైతం అధిగమించి హర్యానాలో బిజెపి ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి పగ్గాలుచేపడుతోంది. కేంద్రంలో బిజెపి హ్యాట్రిక్ సాధించినట్లే, హర్యానాలో కూడా బిజెపి హ్యాట్రిక్ సాధించింది. 37 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకుంది. ఐఎన్ఎల్‌డి రెండుస్థానాలు, ఇతరులు మూడుస్థానాలు గెలిచారు. కాగా అన్ని స్థానాలకు పోటీచేసిన ఆప్ బోణీచేయలేకపోయింది. అలాగే జన్‌నాయక్ జనతాపార్టీకూడా ఫలితాలు సాధించలేకపోయింది. హిందీ హార్ట్‌ల్యాండ్‌లోభాగంగా నిలిచిన హర్యానాలో పట్టునిలుపుకున్న పార్టీకి కొండంత బలం చేకూరింది. హర్యానా విజయంతో బిజెపి ఖాతాలోకి 13వ రాష్ట్రం చేరింది. 2029 ఎన్నికలకు సన్నాహాలను ఉత్సాహంగా ప్రారంభించాలన్న ప్రత్యర్థుల ఆశలపై నీళ్లుచల్లినట్లయింది. మోడీషా ద్వయాన్ని ఓడించడం అంత తేలికకాదన్న సంకేతాలు పంపించింది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేసింది. ప్రభుత్వవ్యతిరేకతను సులువగా అధిగమించింది. జాట్ సామాజికవర్గం కాంగ్రెస్ వైపు వెళుతోందని గ్రహించిన బిజెపి ఒబిసి వర్గానికిచెందిన నాయబ్‌సింగ్‌సైనీకి ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి ఆవర్గాలకు చేరువ అయింది. దీనితో రాష్ట్రంలో జాట్ వర్సెస్ నాన్‌జాట్ అన్న పోరాటం సాగింది. దళితుల్లో బలమైన జాతవ్‌లు కాంగ్రెస్‌పక్షం వహిస్తే మిగిలిన కులాలు బిజెపివైపు నిలిచాయి. అగ్రకులాలు, పంజాబీలు కూడా ఈ ఎన్నికల్లో బిజెపికి కలిసి వచ్చారు. లోక్‌సభ ఎన్నికల నష్టం పూడ్చుకునేందుకు బ్రాహ్మణులకు పార్టీ పగ్గాలు అప్పగించింది. 11సీట్లు ఈ వర్గానికి కేటాయించింది. కాంగ్రెస్‌పరంగాచూస్తే జాట్ దళిత్‌కూటమిని ఏర్పాటుచేసింది. అందుకోసమే సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా బిజెపి జాగ్రత్తలు తీసుకుంది. మహిళలే లక్ష్యంగా బిజెపి చేసిన ప్రచారం కలిసొచ్చింది. రైతు ఆందోళనలతో వచ్చిన నిరసననుంచి బయటపడేందుకు 24 పంటలకు కనీస మద్దతుధర ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ వ్యతిరేకతను ఇలా తగ్గించుకోగలిగింది. నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు పది పారిశ్రామిక కారిడార్లతో 50వేల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించగలిగింది. ఇక అగ్నివర్‌లపరంగా కమలం పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు కూడా హర్యానాలో తొలగిపోయాయి. పదిశాతం రిజర్వేషన్లు తోపాటు బ్యాంకు రుణాలు మంజూరు సరళీకృతం చేస్తామని ప్రకటించింది. బల్లెం వీరుడు నీరజ్‌చోప్రా హర్యానాకు చెందినవారే కావడంతో రాష్ట్రంలో క్రీడాసంస్కృతిని ప్రోత్సహిస్తున్నట్లు ఆవర్గానికి బలంగాచేరువకాగలిగింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం వంటివి కమలానికి కలిసొచ్చాయి. ఒలింపిక్ నర్సరీలు ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించింది. అలాగే ప్రతిభావంతు లయిన నిరుద్యోగ యువత బిజెపి వెంటనే నడిచింది. రాష్ట్రనాయకత్వానికే పూర్తిస్వేచ్ఛనిస్తూ బిజెపి హర్యానాలోప్రధానిమోడీ సభలను కూడా కేవలం నాలుగుకే పరిమితంచేసింది. అసమ్మతి ఎక్కువ ఉన్న సగానికిపైగా ఎమ్మెల్యేలను మార్చేసింది. మొత్తం 60 మంది కొత్తవారికి టికెట్లు ఇచ్చింది. ఇక గురుగ్రామ్, రేవారి, మహేంద్రఘడ్‌ప్రాంతాల్లో ఉన్న అహిర్వాల్ బెల్ట్ బిజెపికి అండగా నిలిచింది. 28 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ అర్బన్ ఓటర్లున్నారు. వారంతా ఈసారి కమలానికే ఓట్లువేసారు. 2019లో మిగిలినచోట్ల సీట్లు తగ్గినా ఈసారి మాత్రం గతంకంటే ఒకటి ఎక్కువే బిజెపికి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో గురుగ్రామ్ రోహ్‌తక్, భివాని మహేంద్రఘడ్‌లోని 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో 10 కమలంతోనే నిలిచాయి.

# కాంగ్రెస్, బిజెపి మధ్యలో జిలేబీ!



**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** హర్యానా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇపుడు హర్యానాలో కాంగ్రెస్, బిజెపిమధ్యలో జిలేబి అన్న చర్చ తారస్థాయికి చేరింది. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జిలేబీ ప్రస్తావన తెచ్చారు. గొహనా ప్రాంతంలో మాట్లాడుతూ మాథురామ్ హల్వాయినుంచి తెచ్చిన ఆస్వీట్ల బాక్స్‌ను పట్టుకొని దేశవ్యాప్తంగా విక్రయించాలని ఎగుమతిచేయాలంటూ ప్రసంగించారు. దానివల్ల ఉపాధి పెరుగుతుందన్నారు. 20వేలనుంచి 50 వేలమందికి ఉపాధి లభించవచ్చన్నారు. మాథురామ్ వంటి వ్యాపార వేత్తలు కేంద్రం తెచ్చిన పెద్దనోట్ల రద్దు, జీఎస్టీవల్ల ఇబ్బందులు పడ్డారని అన్నారు. అప్పట్లో బిజెపినేత రవిశంకర్‌ప్రసాద్ కౌంటర్ ఇస్తూ నాకు గొహనా జిలేబీ అంటే ఇష్టం వాటి ఫ్యాక్టరీ అమెరికాలో పెట్టాలని రాహుల్ అంటున్నారు. అసలు వాటిని ఎలా తయారు చేస్తారు. ఎలా అమ్ముతారు అనేవి ఆయన అర్థంచేసుకోవాలి. ఆయనకు ప్రసంగాలు రాసేవారు ఈ విషయాలు స్పష్టంగా వివరించాలని ఎద్దేవాచేసారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా ప్రధానిమోడీ గొహనా జిలేబిని ప్రస్తావించారు. కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురుప్రధానులు వస్తారని, ప్రధాని పదవి ఏమైనా మాతురామ్ జిలేబీయా పంచుకోడానికి అని ఛలోక్తులు వేసారు. ఇపుడు బిజెపి విజయం సాధించడంతో బిజెపి కౌంటర్ ఇస్తూ జిలేబీలకు పెద్ద మొత్తంలో జిలేబీలకు ఆర్డర్ ఇచ్చింది.

# దీపావళికి అయోధ్యలో రెండులక్షల దీపాలు



**అయోధ్య, అక్టోబరు 8:** దీపావళి పండుగరోజున అయోధ్యలో లక్షలాది దీపాలు వెలిగేఏర్పాట్లు జరుగుతున్నాయి. రామాయణయుగాన్ని తలపించే విధంగా అయోధ్య ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. రామ జన్మభూమి ప్రధాన మార్గంనుంచి గర్భగుడ వరకూ భారీ అలంకరణ చేస్తున్నారు. ఈసారి దీపావళికి ఆలయ ప్రాంగణంలో రెండు లక్షల దీపాలు వెలిగించేందుకు సన్నాహాలుచేస్తున్నట్లు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ తెలిపారు. ట్రస్ట్‌చైనా వస్తువులు దీపాలను నిషేధించింది. రెండులక్షల దీపాలు వెలిగించి గిన్నిస్ రికార్డు నెలకొల్పే లక్ష్యంతో ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. ట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మీడియాతోమాట్లాడుతూ దీపావళినాడు శ్రీరాముడు అయోధ్యకు తిరిగివచ్చే దృశ్యాలను పునశ్చరణచేయడమే లక్ష్యంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. భారత్ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, మనం అంతా పండుగలను ఎలా ఎప్పుడు జరుపుకోవాలనే వివరాలను పండితులనుంచే తెలుసుకుంటామన్నారు. జన్మాష్టమి వంటి పండుగలను నక్షత్రం, ఆరోజు ఉదయం ఉన్న తిథి ప్రకారం జరుపుకుంటారని తెలిపారు. కాశీ పంచాంగాన్ని అనుసరించి దీపావళి అక్టోబరు 31న వచ్చిందని ఆరోజు రెండులక్షల దీపాలు వెలిగిస్తామన్నారు.

# సఫారీ బస్సులోకి చిరుత!



**బెంగళూరు, అక్టోబరు 8:** జూపార్కులో జంతువులు చూసేందుకు ఎగబడి వెళ్లే పర్యాటకులకు ఒక చిరుత వణుకు పుట్టించింది. సఫారీకోసం బయలుదేరి మినీబస్సులోకి ఎక్కేందుకు ప్రయత్నించి చిరుత బస్సులోని పర్యాటకులను సైతం గజగజ వణికించింది. ఆదివారం సాయంత్రం కర్ణాటకలోని బన్నెరఘట్ట బయోలాజికల్ పార్కులో చోటుచేసుకుంది. ఈఘటనను అదే బస్సులో ప్రయాణిస్తున్న పలువురుతమ కెమేరాల్లో బంధించారు. విడియోలో చిరుతపులి బస్సు కిటికీలోంచి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. చిరుతపులిని చూసిన పర్యాటకులు భయంతో కేకలు వేయడం విడియోలో కనిపించింది. చిరుతపులి బస్సు కిటికీకి వేలాడుతూ బస్సులోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. అయితే సఫారీల సమయంలో ఇలాంటి ఘటనలు సర్వసాధారణమని బన్నెరఘట్ట బయోలాజికల్‌పార్కు అధికారులు చెప్పారు. ఈఘటనలో ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

కొన్నిసార్లు చిరుతపులులు సఫారీ వాహనాలపై దూకుడు వైఖరిని ప్రదర్శిస్తాయని డిప్యూటి కన్సర్వేటర్ వెల్లడించారు.

## శాంతి ఆశ్రమం భూముల్లో పెట్రోల్ బంక్ భవనం..

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

శాంతి ఆశ్రమంలో భూముల్లో పెట్రోల్ బంక్ భవనం కూల్చివేత ప్రారంభం అయ్యింది. ఆశ్రమంలో అక్రమ కట్టడాలపై జీవీఎంసీకి జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు చేశారు. ఆశ్రమంలో భూముల్లో అక్రమంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ భవనాన్ని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు. ఈ భూములు అన్నింటిని ఖాళీచేసి శాంతి ఆశ్రమానికి అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన తర్వాత కూడా కాంక్రీట్ స్లాబ్ వేయడంపై టౌన్ ప్లానింగ్ కన్నెర్ర చేసిందన్నారు. ఈ భూములు అన్నింటిని ఖాళీచేసి శాంతి ఆశ్రమానికి అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన తర్వాత కూడా కాంక్రీట్ స్లాబ్ వేయడంపై టౌన్‌ప్లానింగ్ అధికారులు కన్నెర్ర చేశారు. విశాఖ నగర పాలక సంస్థ వార్డు నెం.19 లోని శ్రీశాంతి ఆశ్రమంనకు అప్పగించాలంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా అక్కడ కట్టడాలకు జీవీఎంసీ అనుమతించడాన్ని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మండిపడ్డారు. ఈమేరకు సోమవారం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. భూములను కొందరు ప్రవేట్ వ్యక్తులు యోగాశ్రమం అనే పేరుతో తమ చేతుల్లోకి తీసుకొని అందులో వైజాగ్ డ్రైవ్ ఇన్ హోటల్ పేరుతో ఫుడ్ కోర్టు రెస్టారెంట్లు షెడ్లు ప్రవేట్ వాహనాల పార్కింగ్ క్రికెట్ కోచింగ్ షెడ్లు జిమ్ ఆటో మొబైల్ షెడ్లు పెట్రోల్ బంక్ వంటి వాణిజ్యసముదాయాలకు అద్దెలకు ఇచ్చి కోట్లాది రూపాయలు సంపాదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సంస్థ లనుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మించినా కేవలం ట్రేడ్ లైసెన్స్ ఒక్కటే తీసుకొని అక్కడ వాణిజ్య సముదాయాల నిర్వహిస్తున్నా జీవీఎంసీ స్పందించ పోవడాన్ని ఆయన తప్పు పట్టారు. అక్కడితోఆగకుండా ఇప్పుడు కొత్తగా మరల కాంక్రీట్ స్లాబ్ వేసి కొత్త భవనం నిర్మాణం చేస్తున్నారని ఫోటోలతో ఫిర్యాదు చేశారు. ప్రైవేటు వ్యక్తుల ఆదీనంలో శాంతి ఆశ్రమంనకు సంబంధించిన భూములపై ఆశ్రమ నిర్వాహకులు గత నాలుగు దశాబ్దాలు నుంచి కోర్టులు ద్వారా న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని ఎట్టకేలకా సుప్రీంకోర్టు ఆశ్రమానికి అనుకూలంగా తీర్పు నిచ్చి ఈ ఏడాది సెప్టెంబర్ మాసాంతానికి వాణిజ్య సముదాయాలను ఖాళీ చేయమని తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తులు కొత్త కట్టడాలకు యోగాశ్రమం ఆవరణలో వైజాగ్ డ్రైవ్ ఇన్ హోటల్ వారిఫుడ్ కోర్టు రెస్టారెంట్‌తో పాటు అక్కడ ఉన్న అన్ని వాణాజ్య సముదాయాలను ఇప్పుడు కొత్తగా కాంక్రీట్ స్లాబ్ వేసి కడుతున్న నిర్మాణాలను తొలగించాలని మూర్తి యాదవ్ కోరారు.

## 35వ వార్డులో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ఆకస్మిక పర్యటన

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



విశాఖనగరంలోని 35వ వార్డులో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ఆకస్మిక పర్యటన వార్డులో గల మురుగు కాలువలు, డ్రైనేజీ సమస్యలు పారిశుధ్య సమస్యలపై స్థానిక నేతలు స్థానికులు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య సిబ్బంది, వార్డు జీవీఎంసీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎక్కడ మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని తద్వారా దోమల నివారణ చేసి డెంగ్యూ మలేరియా వంటి విషజ్వరాలలు ప్రబలకుండా సిబ్బంది తగు జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు. చెత్త సేకరించే ప్రాంతాలను బ్లీచింగ్ చేయాలని పారిశుధ్య సమస్యలపై రాజీ లేకుండా పూర్తిస్థాయిలో తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచన చేశారు. జోనల్ కమిషనర్ పర్యటనలో 35వ వార్డు ఇన్చార్జ్ జనసేన సీనియర్ నాయులు కోసూరి శ్రీనివాసరావు, జనసేన వార్డు ప్రెసిడెంట్ లంక త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు. వార్డు ఇన్చార్జ్ జనసేన సీనియర్ నాయకులు కోసూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు మేరకు నిరతంం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సేవలు చేస్తూ వారికి ఏవిధంగా కార్యక్రమంలో స్థానిక నేతలుఅయిన విషయంలో సరే సమస్యలు తలెత్తితే వెంటనే జీవీఎంసీ సిబ్బందికి తెలియజేయాలి.ఈకార్యక్రమంలో నాయకులు సతీష్, గుణ, అశోక్, ఆర్టివో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ అమ్మవారు

అగనంపూడి, అక్టోబర్ 8, ప్రభాతవార్త



అగనంపూడి జంక్షన్‌లో వున్న శ్రీదుర్గాలమ్మ ఆల యంలో శ్రీదుర్గాదేవి నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవిగా భక్తులకు మంగళవారం దర్శనమిచ్చారు. శ్రీఅమ్మవారిని దసరా శులతో అలంకరించడం జరిగింది. 68255 రూపాయలతో అలంకరించడం జరిగింది. బుధవారం మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధనకే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చిత్తా గణేష్ తెలియజేశారు.

## హర్యానాలో బిజెపి ప్రజా విజయం : బిజెపి జిల్లా నాయకుల హర్షం

కూనవరం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



హర్యానా రాష్ట్రంలో వరుసగా మూడవసారి భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల అల్లూరి జిల్లా కూనవరం మండలంలో బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు పాయం వెంకయ్య, నోముల రామారావులు మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ ఆ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు బిజెపి పార్టీపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందించారు. అలాగే బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్న ఇండియా కూటమికి ఈ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. మండల బిజెపి నాయకులు కరక పవన్, కారం దొరయ్యలు పాల్గొన్నారు.

## దేవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు

మధురవాడ, అక్టోబర్ 8, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దేవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు సందర్శించారు. అక్కడ గల బిపిహెచ్‌యు సైట్ జాయింట్ ఇన్స్పెక్షన్ డిప్యూటీ ఇంజనీర్ ఆర్‌డబ్ల్యుఎస్ కాంట్రాక్టర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చేశారు. తదుపరి ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలందరికీ డిఎంహెచ్ఓ సమావేశం నిర్వహించారు. ఏఎన్ఎంఎస్, ఆశా యాప్ అప్డేషన్ సూపర్వైజర్స్ బాధ్యతలు, ఆశా బాధ్యతలు టిబి గురించి లెప్రసీ కేసెస్ సర్వే ప్రసవములు మాతా శిశు సేవలు గురించి పలు సూచనలు చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి సమీక్ష చేశారు. ఆర్‌సిహెచ్ బ్యాగ్ లాగ్స్ లేకుండా చూసుకోవాలని అల్ బిజి వ్యాక్సినేషన్ ఎన్‌సిడి సేవలు వాటిపై సూచనలు చేశారు. ఎపి ఫీవర్ డెంగ్యూ కేసులు ఉన్నచో రేపే కమ్యూనిటీ తక్షణ చర్యలు తీసుకోవాలని మట్టి పక్కల యాంటీ లార్వల్ ఆపరేషన్ జరిగాయే లేదో తెలుసుకుని అక్కడ ప్రజలకు అవగాహన కలుగ చేశారు. ఎనిమియా మీద ఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు సూపర్ వైజర్స్ ను లబ్దిదారులను ఇంటింటా గర్భిణీలను ఇంటికి అమయందివాలని తెలిపారు.

## 2024-25 సంవత్సరంలో విశాఖ విమానాశ్రయం నుంచి 6.8శాతం విమానప్రయాణాలు

జగదాంబ,అక్టోబర్ 8, ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి క్యూ2-2024-25 సంవత్సరానికి 6.8 శాతం ఎయిర్‌క్రాఫ్ట్ మూవ్‌మెంట్ పెరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.కె.కుమార్‌రాజా, వైస్‌ప్రెసిడెంట్ ఒ.నరేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు డి.ఎస్.వర్మ తెలిపారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ నుంచి 7,02,787 మంది ప్రయాణీకులు క్యూ2 ఆఫ్ ఎఫ్‌వై-2024-25లో ప్రయాణించినారని తెలిపారు. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి 2024-25లో జులైలోని 1720 ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి 22,5261మంది, ఆగస్టు 24లో 1872 ఎయిర్‌క్రాఫ్ట్‌పై 252311 మంది ప్రయాణీకులు సెప్టెంబర్-24 1806 ఎయిర్‌క్రాఫ్ట్‌లో 225215 ప్రయాణీకులు, మొత్తం 702787. మొత్తం ఎయిర్‌క్రాఫ్ట్ 5052లో ప్రయాణీకులు 694931 మంది ప్రయాణించినట్లు తెలిపారు. మొత్తం 6.80శాతం, ప్రయాణీకులు 1.20 శాతం ప్రయాణీకుల సంఖ్యగా తెలిపారు. గత ఏడాదికన్నా 6.8శాతం ఎయిర్‌క్రాఫ్ట్ మూవ్‌మెంట్, 1.12 శాతం క్యూ2 ఆఫ్ 2024-2025 సంవత్సరంలో ప్రయాణికులు పెరిగారని తెలిపారు.

## స్టీల్‌ప్లాంట్ భవిష్యత్తు పదిలం : ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామి ని కలిసి విశాఖ ఉక్కు కర్మాగార భవిష్యత్తు పై కీలక చర్చలు జరిపారు. కేంద్రం నుంచి పూర్తి మద్దతు లభించిందని, స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు సురక్షితంగా ఉంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. డిసెంబర్‌లో రైల్వే జోన్ ఏర్పాటు పూర్తవుతుందని ఎంపీ శ్రీభరత్ కేంద్ర రైల్వే మంత్రి తో జరిగినసమావేశంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటును డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అలాగే విశాఖ అమరావతి మధ్య కొత్త రైల్వే లైన్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని హామీ లభించిందని ప్రకటించారు.

### మల్టీ లెవెల్ కారిడార్ త్వరలో ప్రారంభం..

విశాఖలో మెట్రో ప్రాజెక్టు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ కారిడార్‌పై చర్చలు జరిపి వీటిని త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి నితిన్‌గడ్కరీ హామీ ఇచ్చారని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ ప్రాజెక్టులు నగరంలోని కనెక్టివిటీ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### విశాఖ అభివృద్ధి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది..

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం ప్రభుత్వ సహకారంతో మరింత ప్రగతిని సాదించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని ఎంపీ పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖపట్నం సమృద్ధిగా అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రతి ప్రయత్నం చేయడం కోసం కేంద్రం ప్రభుత్వంతో కొనసాగుతున్న ఈ చర్చలను కొనసాగిస్తామనే నమ్మకాని ఆయన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పులు చేర్పులు తీసుకురావడం యువతకు ఉపాది అవకాశాలు పెంచడం, ఉక్కు పరిశ్రమలో ఉద్యోగ భద్రతను మెరుగుపరచడం కోసం కృషి చేస్తామని శ్రీభరత్ తెలిపారు.

## చండీదేవి రూపంలో కన్యకాపరమేశ్వరి

7వ పేజీ తరువాయి..

అరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు.

### సామూహిక లలితా సహస్రనామ పారాయణం, వారాహిదేవి పూజలు..

ఆలయ మండపంలో ప్రతిష్ఠించిన వాసవీ కనక దుర్గాదేవికి ఆలయ సంఘ మహిళా సభ్యులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం గావించారు.సుమారు 200 లమంది మహిలచే విష్ణుకమల పూజల్ని దేవాలయ అర్చకులు, చంద్రమౌళి గంగాధర మల్వేశ్వరశర్మ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కుంకుమ పూజలకు మహిళా సభ్యులు కట్టమూరి ప్రసన్న కె.దంతేశ్వరిపాలూరి స్వర్ణలత, బాదం కమలశ్రీ ,కుంచం సత్యవతి, సి.విశాల, సినీ సుజాత, కె.శైలజ, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు నమోదు చేయించుకున్న సుమారు 450 మంది భక్తుల పేరిట పూజాధికాలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్‌లు కడమిశెట్టి వెంకటరమణ, వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, పూసర్ల సంజీవి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. బుదవారం సరస్వతి దేవి రూపంలో అలంకరణతో పాటు సుమారు 1500 మంది విద్యార్ధులచే సరస్వతి పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.

## జిల్లా కమిటీ సమక్షంలో డిస్ట్రిక్ట్ లెవెల్ మెటర్నల్ డెత్ రివ్యూ

### కలెక్టర్ హరీంధర్‌ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జగదీశ్వరరావు

మధురవాడ, అక్టోబర్ 8, ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ హరీంధర్‌ప్రసాద్, జిల్లా అరోగ్య శాఖాధికారి జగదీశ్వరరావు ఆద్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమక్షంలో డిస్ట్రిక్ట్ లెవెల్ మెటర్నల్‌డెత్ రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. జూలై నుంచి సెప్టెంబర్ వరకు 4మాతృమరణాలు సంబవిం చాయి. వీటిలో రైల్వే న్యూ కోలనీ పట్టణ ఆరోగ్యకేంద్ర పరిధిలో 1,బుచ్చిరాజు పాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో 1, దుర్గాబజార్ ఆరోగ్య కేంద్ర పరిధిలో 1 సంబవించాయి డా.పి జగదీశ్వరరావు మాట్లాడుతూ ఇకముందు మాతృమరణాలు సాధ్యమైనంత వరకు జరగకూడదని ఎన్ఎంఎస్‌కు సంబందిత వైద్యాధకిఆరులకు ఆదేశించారు. స్త్రీ గర్భవతి అయనప్పటి నుంచి సమయానుకూలంగా వ్యాది నిరోధక టీకాలు ఇప్పించడం సమతుల్య ఆహారం తినాలని సలహాలు ఇవ్వటం, రెగ్యులర్ విజిట్స్ చేయడం రక్తహీనత ఉన్నట్లయితే ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్, గర్భిణీని గుర్తించి డాక్టర్స్ దగ్గరకు తీసుకుని వెళ్లి వైద్య అందేటట్లు చూడం మాతృమరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనములు వినియోగించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డా.శంకర్‌ప్రసాద్, డిసిహెచ్‌ఎస్ డా.బి. ఉమావతి, డా.కెవి ఎస్ఎం సంధ్యాదేవి, కేజీహెచ్ డా.ఉషాప్రసాద్, డా.శ్రవణ్, డా.జి వి గణేష్, ఏనిస్తీషియా కేజీహెచ్ డా.ఎస్‌సి బి.నాయుడు, బ్లడ్ బ్యాంకు ఎస్ జయదేవి, ఐసిడిఎస్ ఐ.మనోరమ, వి.త్రినాధరావు, 108, మెడికల్ ఆఫీసర్స్ నాగభూషణం, ఎంపిహెచ్ ఈఒ వైద్యాధికారులు ఏఎన్ఎంఎస్, ఎంపిహెచ్‌ఎస్‌లు పాల్గొన్నారు.

## అలరించిన బాలు స్వరాభిషేకం

జగదాంబ,అక్టోబర్ 8, ప్రభాతవార్త



ఎస్పీబి స్వరాభిషేకం సినీ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో 'బాలు స్వరాభిషేకం' పేరిట ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి సంగీతప్రియులను అలరించింది. పల్లాబాబ్జి, రంజిత పాడిన నన్ను వదలి నీవు పోలేవులే..అది నిజములే, వెంకట్ స్వరూప పాడిన గిలిగా గిలిగిలిగా, విశ్వ ప్రసాద, కోమలి పాడిన జోరుగున్నది, వివనారాయణ, హర్షప్రియ పాడిన అందగత్తె ఆటకేమో, ఎల్ వెంకటేష్, స్వరూప పాడిన మీనా మీనా, బిమ్మిడిసత్యనారాయణ, మాధురి పాడిన ముద్దుతో శృంగారం వంటి ప్రజాదరణ పొందిన గీతాలు ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముందుగా కళాసంస్థల ప్రతినిధులు కొణతాలరాజు, మహమ్మద్‌ఖాన్, ఎంవి రాజశేఖర్, వెంకటేష్ మాస్టార్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. లక్ష్మిస్వరూప వ్యాఖ్యానంతో కార్యక్రమం రక్తికట్టింది.

## మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉమాదేవి



జగదాంబ,అక్టోబర్ 8, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ టూటౌన్‌పోలీస్ స్టేషన్ ఎదురుగా గల శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఉమాదేవి మహాలక్ష్మిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు భార్గవశర్మ సాంప్రదాయరీతిలో ఘనంగా ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి దివ్యమంగళహారతులు ఇచ్చారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఆలయ ఇఒ రమాభాయి, మన్మధరెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రజల్లో అవగాహన

జగదాంబ,అక్టోబర్ 8, ప్రభాతవార్త




రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా విశాఖ మెడికవర్ హాస్పిటల్స్ సామాజిక సేవా కార్యక్రమంలో మంగళవారం ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. రోడ్డు ప్రమాదానికి గురై ధ్వంసమైన కారును విశాఖలో వివిధ ప్రాంతాల్లో ప్రదర్శన ఉంచడం ద్వారా ప్రజాచైతన్యంతీసుకువచ్చే కార్యక్రమాన్ని మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, విశాఖ ట్రాఫిక్ పోలీస్ విభాగం సంయుక్తంగా నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం తరుపున సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్‌కుమార్; డాక్టర్ ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్,డాక్టర్ వినయ్‌భూషణ్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్‌ప్రవీణ్, డాక్టర్ హేమంత్‌లు విశాఖ ట్రాఫిక్ పోలీసు విభాగం తరుపున ట్రాఫిక్ సిఐ కెఎస్ఎన్‌వి ప్రసాద్ జెండా ఊపి అవగాహన ర్యాలీ వాహనం ప్రారంభించారు. విశాఖ నగరంలో ప్రమాదాలునివారించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రమాదానికి గురైన వాహనాన్ని విశాఖ నగరంలో ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందనిమెడికవర్ హిస్పిటల్స్ యాజమాన్యం తెలియచేసింది.విశాఖనగరంలో యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారని ఫలితంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నగరంలో ట్రాఫిక్ నియంత్రణ పాటించడం వాటి ద్వారా ప్రమాదాలు నివారించాలని ఉద్దేశ్యంతో విశాఖట్రాఫిక్ పోలీస్ ప్రజా చైతన్యం తీసుకువస్తుందని విశాఖ ట్రాఫిక్ సిఐ కెఎస్ఎన్‌వి ప్రసాద్ వివరించారు.

## అంగరంగ వైభవంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



ఆరిలోవ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతాలో దూళి రఘు సౌజన్య దంపతుల ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు అమ్మవారికి వివిధ రకాల అలంకారాలతో అమ్మవారిని ముస్తాబుచేసి విశేష పూజలు చేస్తున్నారు. సాయంత్రం చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దూళి రఘు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు పురష్కరించుకొని కుంకుమార్చనాలు, అదే విధంగా సుమారు 3వేల మందికిపైగా భారీ అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## డిఆర్ హెచ్‌పి దాఖలు చేసిన ఆదిత్య ఇన్ఫోటెక్

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఆదిత్య ఇన్ఫోటెక్ లిమిటెడ్ 2024ఆర్థిక సంవత్సరంలో ఆదాయాల పరంగా భారతదేశంలోని వీడియో నిఘా పరిశ్రమలో 20.2శాతం మార్కెట్ వాటాతో వీడియో భద్రత నిఘా ఉత్పత్తులు పరిష్కారాలు సేవలను అందించే అతిపెద్ద భారతీయ యాజమాన్య సంస్థ ఆదిత ఇన్ఫోటెక్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాకి దాఖలు చేసింది. కంపెనీ ఈక్విటీ షేర్ల ఆఫర్ ద్వారా రూ.13వందల మిలియన్ వరకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా నిధులను సేకరించాలని యోచిస్తోంది ఈ ఆఫర్‌లో రూ.5వేల మిలియన్ మిలియన్ ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యూ రూ.800మిలియన్ల వరకవు విక్ర యించే షేర్‌హోల్డర్ ద్వారా అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడే ఈక్వి టీ షేర్లను బిఎస్ఈ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో జాబితాచేయాలని ప్రతిపాధించబడింది.

## స్వాల్ ఫర్ టుమారో 2024 విజేతలను ప్రకటించిన సామ్‌సంగ్

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

సామ్‌సంగ్ తమ ప్రతిష్టాత్మక జాతీయ విద్య ఆవిష్కరణల పోటీ అయిన సాల్వ్ ఫర్ టుమారో 2024 3వ ఎడిషనల్‌లో గెలుపొందిన జట్లను ప్రకటించింది. పలు విభాగాలలో ఎకోటెక్ ఇన్నోవేటర్ మెటల్ బృందాలను విజేతలుగా సామ్‌సంగ్ ఇండియా ప్రకటించింది. అస్సాంలోని గోలాఘాట్ కు చెందిన ఎకోటెక్ ఇన్నోవేటర్ స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్‌గా నిలవగా కర్ణాటకలోని ఉడిపికి చెందిన మెటల్ యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్‌గా ప్రకటించబడింది. ఇది ప్రధాన భారతీయ నగరాల ఆవల ప్రోగ్రామ్ పరిధిని ప్రదర్శించిన కాలుష్య రహిత త్రాగునీటికి సమానమైన అవకాశాలను గురించి ఒక ఆలోచనను ఎకోటెక్ ఇన్నోవేటర్ అభివృద్ధి చేసింది. ప్రోటోటైప్ అవ్వాన్స్ మెంట్ కోసం రూ.25లక్షల సీడ్ గ్రాంట్‌ను అందుకుంది. భూగర్భ జలాల నుంచి ఆర్సెన్సిక్ ను తొలగించే సాంకేతను అభివృద్ధి చేసిన మెటల్ ఐటీ ఢిల్లీలో లక్షల గ్రాంట్‌ను అందుకుంది.సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ జెబి పార్కు భారతదేశంలోని ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కోఆర్డినేటర్ షొంబి షార్ప్ ఈ జట్లకు సర్టిఫికేట్లు ట్రోఫీలను ప్రధానం చేశారు. కమ్యూనిటీ ఛాంపియన్ పాఠశాల విద్యలో సహాయం చేయడానికి సమస్యను పరిష్కరించే ఆలోచనను ప్రోత్సహించడానికి సాంసంగ్ ఉత్పత్తులను అందుకుంటుంది.

## ఆకర్షణీయంగా బొమ్మలకొలువు

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త



మహానగర విశాఖ ఆర్కేబీచ్ నౌరోజీరోడ్డులో జి.శాంతి అనే మహిళ వారి స్వగృహంలో అశ్వయుజ మాసం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు దసరా సందర్బంగా బొమ్మల కొలువును ఆకర్షణీయంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మన సనాతన సంప్రదాయంలో భాగమైన బొమ్మలకొలువును గత 15 సంవత్సరాలుగా నిర్విరామంగా ఏరాపటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. మన సంస్కృతిని బవిష్యత్ తరాలకు అందచేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తన భర్త విశాఖ రసజ్ఞ వేదిక వ్యవస్థాపకులు, ప్రముఖ చర్మ వైద్య నిపుణులు జి.రఘురామారావు సహకారం ఎంతో ఉందన్నారు. బొమ్మలకొలువును సందర్శించడానికి స్థానికంగానేకాకుండా వివిధ ప్రాంతాల నుంచి మహిళలు విచ్చేసి ఆకర్షణగా ఏర్పాటుచేసిన బొమ్మలకొలువును సందర్శిస్తున్నారన్నారు.

## మెగా బ్లాక్‌బస్టర్ సేల్ సాధించిన మీషో

ఆరిలోవ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్ మీషో, సెప్టెంబర్ 27 నుండి అక్టోబర్ 6 వరకు జరిగిన దాని ప్రధాన మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్ 2024 సందర్భంగా అద్భుతమైన పండుగ విక్రయాలను చూసిందని కంపెనీ డిమాండ్‌లో అద్భుతమైన పెరుగుదలను సాధించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. గత ఏడాదిలో పోలిస్తే ఈ ఏడాది మొత్తం ఆర్డర్లు 40 శాతం పైగా పెరిగాయని ఇంకా, విక్రయ కాలంలో, ప్లాట్‌ఫారమ్ ఎంగేజ్‌మెంట్‌లో చెప్పకోదగ్గ స్పైక్‌ను చూసిందని 3 కోట్ల యాప్ డౌన్‌లోడ్‌లను సాధించిందన్నారు. సేల్ యొక్క అద్భుతమైన విజయాన్ని ప్రతిభింబిస్తూ మీషోలో యూజర్ గ్రోత్ జనరల్ మేనేజర్ మిలన్ పార్టానీ మాట్లాడుతూ మీషో యొక్క అద్భుతమైన వృద్ధి రెండు ప్రధాన సూత్రాలపై నిర్మించబడిందని తక్కువ ధరలకు సేవలందించడం, విస్తృత ఎంపికను అందించడం జరిగిందన్నారు. పరిశ్రమ అంచనాలను మించి ఆర్డర్‌లలో 40 శాతం వృద్ధిని సాధించామని యాప్ డౌన్‌లోడ్‌లలో 135 శాతం వృద్ధిని సాధించామన్నారు.

## నక్సలిజంపై తుది పోరుకు ..

7వ పేజీ తరువాయి..

అవసరమైన 800మంది పోలీస్ అధికారులను రిక్రూట్ చేయాలని కోరారు. అలాగే విజయనగరం జిల్లాలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రంకు 526ఎకరాలు సేకరించామని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రానికి మద్దతు తెలుసుతూనే రాష్ట్రానికి అవసరమైనవి చాకచక్యంగా అడుగుతున్న అనితను ఏపీకి సరైన హోం మంత్రి లభించారంటూ నవ్వుతూ అమిత్‌షా ప్రసంశించారు.

### అన్న రేవంత్‌తో అనిత చర్చలు..

ఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం మంత్రి అనిత ప్రత్యేక చర్చలు జరిపారు. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ నాయకులతో రేవంత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. అనిత రేవంత్ ది అన్నా చెల్లెళ్ళ అనుబందం ముఖ్యమంత్రి కాకముందు నుంచి ఇద్దరి మధ్య సోదర బంధం ఉంది. ఎన్నికల అనంతరం రేవంతరెడ్డి తెలంగాణ కు ముఖ్యమంత్రి కాగా అనిత ఏపీ హోం మంత్రి అయ్యారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అనితపై పెట్టిన అక్రమ కేసులు గురించి అన్న రేవంత్‌రెడ్డితో చెప్పుకుని బాధపడేవారు. ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతున్న ఆ తరుణంలో రేవంత్‌రెడ్డి అనితలో ఆత్మస్థైర్యం కలిగించారు ఢిల్లీలో జరిగిన ఈభేటీలో తెలుగు రాష్ట్రాలు రెండూ పరస్పర అవగాహనతో సాగాలని వివాదాలు తలేత్తకుండా చూడాలని ఈ సందర్భంగా అనిత రేవంత్‌రెడ్డి ని కోరానని తెలిపింది.

## కారు ఢీ కొని వృద్ధురాలు మృతి

అనందపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని మామిడి లోవ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందింది పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మామిడిలోవ గ్రామానికి చెందిన పినిశెట్టి అప్పలకొండ, (65) తమ గ్రామం వద్దఏ అనందపురం పెందుర్తి జాతీయ రహదారికి ఆవల వైపు వెళ్ళడానికి నడుసుకుంటూ వెళ్తోంది. ఈలోగా విజయనగరం నుంచి తొనంగి వెళ్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో రోడ్డుపై తుళ్ళి పడిన అప్పలకొండ తీవ్ర గాయాలు పాలై అక్కడి కక్కడే మృతి చెందింది.ఎస్ఐ గంట్యాడ సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు..

పాల్గొనటం జరిగింది. బుధవారం శ్రీ విద్యాలక్ష్మి అలంకారములోగల అమ్మవారికి పుష్పయాగం జరుపబడును అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉపకమిషనర్ కార్యనిర్వహాధికారిణి కె శోభారాణి, సహాయ కార్యనిర్వహణాదికారి కె తిరుమలేశ్వరరావు, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## మహాకాళి అవతారంలో శ్రీమహాలక్ష్మి దుర్గ అమ్మవారు



### శ్రీ గురువాయురప్పన్ అవతారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి

విశాఖపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మహాకాళి అవతారంలో శ్రీ మహాలక్ష్మి దుర్గ అమ్మవారు, శ్రీ గురువాయురప్పన్ అవతారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శినం ఇచ్చారు. సీతమ్మధారలో వేంచేసియున్న శ్రీమహాగణపతి ప్రసన్న వేంకటేశ్వర శ్రీ అయ్యప్ప, శ్రీ షిర్డిసాయిబాబా వారి దేవాలంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రులు తోపాటు శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి బ్రహోత్సవాలు గురువారం నుండి ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఉదయం 6 గంటలనుండి దుర్గాహోమం , ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం తోపాటు మహాలక్ష్మి దుర్గ అమ్మవారికి అభిషేకం ,బ్రహోత్సవాలు నిర వ్హిస్తూన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణసేవ (అన్నధాన )కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం జి.సుశీల వారి శిష్యబృందంచే భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకుంటూన్నరు.

## శారదా పీఠంపై రాష్ట్రపతికి తెలుగుశక్తి ఫిర్యాదు

విశాఖపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



అనధికార పీఠానికి అక్రమంగా భూముల కేటాయింపు అంశం పై సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేసారు. ఈ నేపధ్యంలోనే ఆయన మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో ఫిర్యాదు లేఖను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం తెలంగాణలో గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూ అనధికార శారదా పీఠానికి వివిధ ప్రాంతాల్లో అక్రమంగా భూములు కేటాయించిన విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. శారదా పీఠం హిందూ ధార్మిక తీసుకువెతున్నానని తెలిపారు.

## ఘనంగా హారిద్ర అర్చన

జగదాంబ,అక్టోబర్ 8, ప్రభాతవార్త

పెందుర్తి శ్రీరాంపురం శ్రీమహాకామేశ్వరిపీఠంలో జరుగుతున్న శ్రీదేవి వరన్నవరాత్రి మహోత్సవాల సందర ్భంగా అమ్మవారికి హరిద్ర అర్చన జరిగింది.

## బహుముఖ ప్రజ్ఞాశాలి కులపతి అడవిబాపిరాజు జయంతి

జగదాంబ,అక్టోబర్ 8, ప్రభాతవార్త



ప్రముఖ నవల రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు,బహుముఖ ప్రజ్ఞాశాలి కులపతి అడవిబాపిరాజు 129వ జయంతి బీచ్‌రోడ్డులోని విగ్రహం వద్ద నిర్వహించారు. అడవిబాపిరాజు మెమోరియల్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సన్‌మూర్తి బీచ్‌రోడ్డులో గల అడవిబాపిరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. 1895లో జన్మించిన కులపతి అడవిబాపిరాజు జీవితాన్ని కావ్యంగా మలుచుకున్నారని కొనియాడారు. న్యాకోవిదుడిగా, సినీఆర్ డైరెక్టర్‌గా, చిత్రకారునిగా ప్రముఖ నవలా రచయితగా ఆయన సేవలు అమోఘం అని అన్నారు.తెలుగు సాహిత్య రంగంలో ఎనలేని కృషిచేసిన ఆయన నేటి తరం కళాకారులకు, కవులకు ఆదర్శప్రాయం అన్నారు.గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్టు సన్‌మూర్తి తెలిపారు.

## విజయవాడ మున్సిపల్ పారిశుధ్యసిబ్బందికి అల్పాహారం పంపిణి



జగదాంబ, అక్టోబర్ 8, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కార్మిక సిబ్బందికి అల్పహారం, రాగిజావా పంపిణి చేసారు. దేవినవరాత్రుల సందర్భంగా వివేకానంద సిబ్బంది విజయవాడ అమ్మవారిని దర్శించుకుని, విజయవాడలోగల అమ్మవారి సన్నిదిలో నారాయణసేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, అరుణాచలం పుణ్యక్షేత్రం దగ్గ కూడా అన్నదానం నిర్వహిస్తామని, ఈ అన్నదానకార్యక్రమానికి సహాయం అందించిన డాక్టర్ జహీర్ అహ్మద్‌కు, హనుమంతరావుకు, శ్రీవాత్సవకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తన కొత్త బ్రాండ్ ప్రచారం చేసిన ఒప్పో ఇండియా దీపావళి వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

ఈ దీపావళికి ఒప్పో ఇండియా తన కొత్త క్యాంపెయిన్‌తో పండుగ స్ఫూర్తికి మరింత వెలుగుల్ని తీసుకువచ్చింది. యాడ్ ఫిల్మ్ ఒప్పో ఇండియా యూట్యూబ్ యాడ్ ఫిల్మ్ ఒప్పో నిస్టాగ్రామ్, ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లు సినిమాల్లో ఆయా ప్రాంతాలకు స్పష్టమైన ప్రయాణాన్ని చేయిస్తుంది దీపావళి దీపం దా ్వరా మార్గనిర్దేశం చేయబడిన ఈ చిత్రం తార్కిదీపావళి, సారాంశాన్ని సంగ్రహిస్తుంది. ఇందులో అందరినీ మంత్రముగ్దులను చేసే కత్‌పుతలీ కళారూపం ఉంది. హిమాచల్ ప్రదేశలోని నిర్మలమైన కొండ లవైపు కొనసాగుతుంది.

కెనరా బ్యాంక్ Canara Bank
A Government of India Undertaking
Syndicate
కూర్మన్నపాలెం బ్రాంచ్ (2991)
డి నెం.31-11-4/1/1, శాతవాహననగర్,
కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: 1) శ్రీమతి ఉషా మానుపర్తి, తండ్రి: మరిడిపూడి ఆంథోని, 2) శ్రీ గొడగాల భాస్కరరావు వారు తేది: 31.08.2018 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 19,75,339.53 (పంతొమ్మిది లక్షల డబ్బై ఐదు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మరియు యాభై మూడు పైసలు) + తేది: 01.09.2018 నుండి వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీస్-1, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని 30-10-2024 వ తేదిన "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 30-10-2024, మ॥ 12:00 గం.ల నుండి మ॥ 01:00 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0002991కు తేది: 28.10.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం ఎస్.ఆర్.ఒ. పరిధి, గోపాలపట్నం గ్రామం, హరిజనకాలనీ, అసెస్‌మెంట్ నెం. 121223, డి.నెం. 3-60, సర్వే నెం. 44 నందు 128 చ॥గ॥లు లేదా 107.025 చ॥మీ॥ల స్థలంలోని ప్రతి అంతస్తుకి 720 చ॥అ॥లు విస్తీర్ణంతో గ్రౌండ్ + 1వ అంతస్తు + 2వ అంతస్తు కలిగిన రెసిడెన్షియల్ ఇల్లు యావత్తు. హద్దులు: ఉత్తరం: సి. నరశింగరావు ఆర్.సి.సి. రూఫ్ట్ ఇల్లు, దక్షిణం: 15 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: ఈ ఆస్తి మరియు మునపర్తి శ్రీనివాసరావు మరియు యెల్లా లక్ష్మి ప్రసన్న ఆస్తుల మధ్య ఉమ్మడి సరిహద్దు గోడ, పడమర: ఎన్.ఈశ్వరరావు, ఎన్. నాగేశ్వరి మరియు కె. శంకరరావు గార్ల ఆర్.సి.సి. రూఫ్ట్ ఇల్లు.

రిజర్వు ధర: రూ. 42,21,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,22,100/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.comలో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 8331015620, 0891-2547984/ 8331019134.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 05.10.2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు పదిలం


ఎంపీ శ్రీభరత్





6లో

# నక్సలిజంపై తుది పోరుకు సిద్ధం



**ఫైర్ బ్రాండ్ అనితపై ప్రశంసలు**
**-ఏపీ హోంకు సరైన లీడర్ అనిత**
**-ప్రసంసించిన కేంద్రమంత్రి అమిత్‌షా**
**-అన్న రేవంతరెడ్డితో అనిత చర్చలు**

**విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

నక్సలిజంపై తుది పోరుకు తాము సైతం అంటూ ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఢీల్లీలో ఏర్పాటు చేసిన తీవ్ర వాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి హోం మంత్రి అనిత హాజరయ్యారు. సమావేశంలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా ఆమె నిలిచారు. గతంలో నక్సలిజంపై మాట్లాడడానికి, చర్యలు చేప్పడానికి భయపడే పరిస్థితులు ఉండేవి, కాని హోం మంత్రి అనిత మాత్రం నిర్భయంగా మాట్లాడడం కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్యమంత్రులను సైతం ఆకట్టుకుంది. సమావేశం అనంతరం ఆమె అమిత్‌షాతో భేటీ ఆయ్యారు.రాష్ట్రంలో నక్సలిజం అణిచి వేత దిశగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ సంపూర్ణ మాద్దతు ఉంటుందని తెలిపారు. వామపక్ష తీవ్ర వాద నిర్మూలనకు రాష్ట్రానికి మిగతా 6లో

### సాగునీటి సంఘాల
## ఎన్నికలకు ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



10లో

### ఎన్ఆర్ఇజిఎస్ పనులు
## వేగవంతం చేయండి..



10లో

### శాంతి ఆశ్రమం భూముల్లో పెట్రోల్ బంక్ భవనం
## కూల్చివేత



శాంతి ఆశ్రమం భూముల్లో అక్రమకట్టడాలపై
జీవీఎంసీ జనసేననేత పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు
-శాంతి ఆశ్రమంలో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు
కూల్చివేతలు ప్రారంభం

6లో

## దాడి వర్సెస్ కొణతాల..

**సూపర్ ఎమ్మెల్యేకు అధికారులు సలాం ..? -అనకాపల్లిని గుప్పిట పట్టిన అల్లుడు -మాజీ మంత్రి దాడి సంచలన వ్యాఖ్యలు -టీడీపీ జనసేన నడుమ బయటపడ్డ విభేదాలు**



**అనకాపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

అనకాపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల నడుమ విభేదాలు బయట పడ్డాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చాపకింద నీరులా ఉన్న విభేదాలు సోమవారం జరిగిన టీడీపీ నియోజకవర్గం సమావేశంలో అసంతృప్తి బయట పడింది. జనసేన ఎమ్మెల్యే కొణతా రామకృష్ణపై తీరుపై మాజీమంత్రి దాడి వీంభద్రరావు తనదైన శైలిలో విమర్శలు చేస్తుంటే నాయకులు కార్యకర్_లు విజిల్స్ వేస్తూ కేరింతలు కొట్టారు. తెలుగుదేశం , జనసేన కూటమి పొత్తులో భాగంగా అనకాపల్లి జనసేన కు కేటాయించారని అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలు శిరోధార్యంగా భావించి టీడీపీ కేడర్ సొంత నిధులు ఖర్చు చేసి మరీ కొణతాలను గెలిపించారని అన్నారు ఎమ్మెల్యే కొణతాల కూటమిలో మూడు పార్టీలను సమానంగా చూడాల్సి ఉండగా అల్లుడికి పెత్తనం ఇచ్చారని అన్నారు. అధికారులు ఈసూపర్ ఎమ్మెల్యే కు సలాంలు చేయడం ఆయన చెప్పిన కార్యక్రమాలే చేస్తుండడం సరికాదని అన్నారు. కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీ అని, ఆ పార్టీ నాయకులను కార్యకర్తలను పట్టించుకోక పోవడంతో వారిలో అసంతృప్తి పెరుతుందని అన్నారు. ఆదినుంచి టీడీపీ జనసేనలో పనిచేస్తున్న వారిని పట్టించుకోకుండా కుటుంబపాలన సాగడం దారుణమని అన్నారు. అనకాపల్లి నియోజక వర్గాన్ని అల్లుడు గుప్పిటపట్టారని కూటమి నాయకులు మింగలేక కక్కలేక బాధపుడతున్నారని దాడి అన్నారు.

### కూటమిలో ముసలం మొదలైందా...?

అనకాపల్లి నియోజకవర్గంలో టీడీపీ జనసేన, నడుమ ఏర్పడిన విభేదాలు ఇరు పార్టీల అధినేతలు పరిష్కరించకుంటే కూటమిలో ముసలం తప్పదని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం సమావేశంలో మాజీమంత్రి దాడి చేసిన ఆరోపణలు తాము పడుతున్న ఆవేదనకు అద్దం పడుతుందని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందనే తృప్తి తప్ప తమకేమి ఒరగలేదని కనీసం గుర్తింపు కూడా కరువైందని ద్వితీయ శ్రేణి నాయకులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా సాగుతుందని ఇక్కడ లా ఎందుకు జరగడం లేదని ఎమ్మెల్యే కొణతాల ఏదీ పట్టించుకోకుండా కుటుంబ సభ్యులకు పెత్తనం ఇవ్వడం వనల ఇరు పార్టీల మధ్యసంబంధాలుబెడిసి కొడుతున్నాయిని అంటున్నారు. నియోజవకవర్గం కు సంబందించి ఏ పనైనా కూటమి పార్టీల నాయకులతో చర్చించి ముందుకు వెడితే విభేదాలు ఎందుకొస్తాయని నియంతలా ఏక వ్యక్తి అనకాపల్లి ని శాసించడం ఇకపై ఒప్పుకునేది లేదని దేశం కేడర్ కఙాఖండిగా చెబుతుండటంతో కూటమి లో ముసలం పొంచి వుంది.



## చండీదేవి రూపంలో కన్యకాపరమేశ్వరి



### వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రులు

**విశాఖపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

కన్యకారమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ఆరవ రోజు మంగళవారం చండీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఆలయంలోని మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, వివిధ రకాల సుగంధద్రవ్యాలు, వివిధ రకాల పండ్లు రసాలతో కలిపి 108 ద్రవ్యాలు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పూలతో ,108స్వర్ణపుష్పాలతో అమ్మవారిని అలంకరించారని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు మిగతా 6లో

### శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారు
## శ్రీ విజయలక్ష్మి అలంకారంలో దర్శనం



**విశాఖపట్నం అక్టోబర్ 8, ప్రభాతవార్త**

నగరంలోని బురుజుపేటలో వేం చేసిన శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములులో భాగంగా మంగళవారం శ్రీ విజయలక్ష్మీ అలంకారంలో గులాబీల పూజ నిర్వ హించుట జరిగింది. ఈ అంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నేటి అలం కరణకుగాను విశాఖ వాస్యవ్యులు కన్నతల్లి ట్రాన్స్‌పోర్టు అధినేత కవ కొండల సత్యనారాయణమూర్తి కళావతి దంపతులు ఉభయదాతలుగా 55వేల రూపాయలు చెల్లించి గులాబీల పూజలో మిగతా 6లో

## పాపికొండల పర్యాటక ప్రాంత అభివృద్ధికి పాటుపడండి

### - మంత్రిని కోరిన జనసేన నేత సాయికృష్ణ



వి.ఆర్.పురం, అక్టోబర్, 08, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాల్లో ఒకటైన పాపికొండల పర్యాటక ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని, పర్యాటక శాఖ మంత్రి, నిడదవోలు శాసన సభ్యులు కందుల దుర్గేష్ ను జనసేన వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ కోరారు. నిడదవోలు లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సాయి కృష్ణ మంత్రిని కలిసి, ముంపు మండలాల పరిస్థితులను వివరించారు. ముంపు మండలాల్లోని పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, ముంపు మండలాల్లో పర్యటించాల్సిందిగా సాయికృష్ణ మంత్రికి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో ముంపు మండలాల్లో పర్యటిస్తానని, అదే విధంగా ముంపు మండలాల పరిస్థితులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చినట్లు సాయి కృష్ణ తెలిపారు.

**గత వైసిపి ప్రభుత్వ హయంలో పర్యాటక ప్రాంత వాసులపై కక్ష సాధింపు..**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో పర్యాటక ప్రాంత వాసుల పై కక్ష సాధింపు జరిగిందని,సాయికృష్ణ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఇందులో భాగంగానే కొల్లూరు వద్ద పర్యాటకులకు ఆశ్రయం కల్పించే బ్యాంబో హట్స్ ను నడవనీయ కుండా, ఆ ప్రాంతం పాపికొండల అభయారణ్యంలో ఉందని, అటవి శాఖ వారితో అడ్డంకులు సృష్టించి అడ్డుకున్నారని ఆరోపించారు. ఫలితంగా పాపికొండల పర్యాటక ప్రాంతంలోని వందల కుటుంభాలకు చెందిన కొండరెడ్లు గత ఐదేళ్ల పాటు ఉపాది కోల్పోయారని సాయికృష్ణ మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎటపాక గ్రామంలో ఇంటింటి సర్వే..

ఎటపాక,అక్టోబర్, 08, ప్రభాతవార్త



డిప్యూటీ డి.యం.అండ్ యాచ్.ఓ డాక్టర్ పుల్లయ్య ఆదేశాల మేరకు నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్ పర్యవేక్షణలో ఏటపాక గ్రామం లో ఇంటింటా ఫివరల్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో భాగంలో గర్భవతులు, బాలింతలను, టీబి షుగర్ సంబంధించిన అన్ని రకాల జబ్బులు గురించి సర్వే చేయడం జరిగింది. దీనిలో భాగంగా సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైపాడ్ ,పైలేరియా చికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో .Anms ఏ ఎన్ ఎం లు పార్వతి తిరుపతమ్మ CHO లలిత హెల్త్ అసిస్టెంట్లు గంగరాజు , ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## ఈతరం ఉపాధ్యాయులకు రాజులు మాస్టారు ఆదర్శప్రాయులు

### ఎఐటియుసి రాష్ట్ర నేత సీతామహాలక్ష్మీ



వి.ఆర్.పురం, అక్టోబర్, 08, ప్రభాతవార్త

ఈ తరం ఉపాధ్యాయులకు రాజులు మాస్టారు ఆదర్శప్రాయులని, ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్ సీతామహాలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని సన్నంవారిగూడెం గ్రామంలో సున్నం రాజులు మాస్టర్, వారి సతీమణి మాజీ ఎంపిపి నాగమ్మ దంపతులను సీతామహాలక్ష్మి దుశ్యాలువా కప్పి,పుష్పగుచ్చం అందించి సత్కరించారు. రాజులు మాస్టర్ ఇటీవల పదవీ విరమణ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా సీతామాలక్ష్మి మాట్లాడారు. మాస్టర్ ఎందరో విద్యార్థులను క్రమశిక్షణతో,సన్మార్గంలో నడిపించి విద్యావంతులుగా తీర్చిదిద్దారాన్నారు. అలాగే మాస్టర్ ఎందరో పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతను అందించి, వారు ఉన్నత చదువులు చదువుకునేందుకు కృషి చేశారన్నారు. వారు చూపిన మార్గంలో పయనించి వారు, అనేక మంది నేడు వివిధ ప్రభుత్వం ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. నేను, నా కుటుంభం అనే స్వార్థ బుద్ధితో, అయినవారినే పట్టించుకోని పర్మ దుర్మార్గులున్న ఈ లోకంలో రాజులు మాస్టర్ ఓ ఆదర్శ జీవి అని సీతామహాలక్ష్మి, మాస్టర్ సేవలను కొనియాడారు. మాస్టర్ ను సత్కరించిన వారిలో స్థానిక ఎంపిటిసి పూనెం ప్రతీఫ్ కుమార్, సిపిఐ (ఎం) జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఏపి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా కార్యదర్శి సున్నం రంగమ్మ తదితరులు ఉన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త



గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు వివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరహా నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 14వతేదీ పంచాయతీ వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

జిల్లాలో 645 పంచాయతీలలో పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. ఎస్.ఆర్.ఇ.జి.ఎస్. నుండి, పల్లెపండుగ- పంచాయతీ వారోత్సవాలు ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్లతో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అక్టోబరు 14 నుండి 20వ తేదీవరకు అన్ని గ్రామ పంచాయితీలలో పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమ నిర్వహణకు పంచాయతీ వారీగా షెడ్యూలు తయారు చేయాలని, కార్యక్రమ వివరాలను స్థానిక శాసనసభ్యులకు ముందుగా తెలియజేయాలన్నారు. ఆగస్టు23 తేదీన అంచనా సమావేశాలతో నిర్వహించి, విజయవంతం చేసిన గ్రామసభలలో ఆమోదించిన పనులకు పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో శంఖుస్థాపనలు చేసి సంక్రాంతి నాటికి పూర్తిచేసి, పల్లెలలో పండుగ వాతావరణం తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 100 రోజులు పనిదినాలు కల్పించాలని, భూగర్భజలాలు వృద్దిచేయుటకు అధిక ప్రాధాన్యమివ్వాలి ఇందుకు గుంతలు ఏర్పాటుచేయాలని తెలిపారు. సీసీ, బీటీ రోడ్లు, గోకులాలు, ఉద్యాన పంటలు, ఫారంపాండ్స్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న, పూర్తిచేసిన పనుల వివరాలను గ్రామస్తులకు తెలిసేలా డిస్ప్లే బోర్డులను ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ జిల్లా వివరాలు తెలియజేస్తూ జిల్లాలో 214 కోట్ల రూపాయలు పనులను గుర్తించడం జరిగిందని, 103 కోట్ల రూపాయలు పనులకు ఆమోదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అక్టోబరు 14 నుండి 20వ తేదీవరకు అన్నిగ్రామపంచాయతీలలో పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో మొదలు పెట్టిన పనులను సంక్రాంతి నాటికి పూర్తిచేస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు. భూగర్భజలాలు పెంపొందించుటకు చెక్ డ్యాంలు, కుంటలు నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఎం.ఎ. ప్రాజెక్టు అధికారి పూర్ణిమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చాపరాయిని సందర్శించిన రంపచోడవరం ఎమ్మెల్యే

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 08, ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం తిలకించేందుకు కుటుంబ సమేతంగా మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి,చాప రాయి జలపాతం వద్ద సందర్శించి తిలకించారు. అనంతరం చాప రాయిలో పనిచేస్తున్న కార్మికులతో ఫోటోలు తీసుకున్నారు. చాపరాయి ఎంతో బాగుందని మరింత అభివృద్ధి చెందవలసిన అవసరం ఉందని ఆమె అన్నారు.

## ఆకట్టుకుంటున్న బంతిపూల సోయగాలు



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 08, ప్రభాతవార్త

అరకు పాడేరు ప్రధాన జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న బోడెన్న గిరిజన రైతు పెరట్లో బంతిపూలను వేశారు. దీంతో ఆర్థిక లాభాలు పొందుతున్న మన్నారు. పర్యటకులకు బంతిపూల సోయగాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. పర్యాటక ప్రాంతాలు తిలకించేందుకు వచ్చిన పర్యటకులు బంతిపూల తోటలో ఫోటోలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఉల్లాసంగా గడుపుతున్నారు. ఫోటోలు తీసుకుంటే రూ. 20 నుంచి రూ 30 పర్యాటకులు చెల్లిస్తున్నారు. దీంతో గిరిజన రైతుకు ప్రతి ఏడాది రూ, 20 వేల నుంచి రూ,30వేల వరకు ఆదాయం వస్తుందని రైతు తెలిపారు.

## అరకులో దేవీనవరాత్రి పూజలు



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 08, ప్రభాతవార్త

మండలంలోని అరకు సంత బయలు గ్రామం లో శ్రీశ్రీశ్రీ విజయదుర్గ రుద్రమేశ్వరి మాత నవరాత్రి మహోత్సవములను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మ రూపనడంతో డప్పు వాయిదాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాఫీ రైతుల సంక్షేమమే మ్యాక్స్ సంస్థ లక్ష్యం

**ఈ ఏడాది రెండు వేల టన్నుల కాఫీ పళ్ళు సేకరణ లక్ష్యం**

**నాణ్యమైన కాఫీ సేకరణ**

**4300 మంది కాఫీ రైతులకు రూ.24 లక్షల బోనస్**

**ఈ ఏడాది కాఫీ కొనుగోలు ధర త్వరలో ప్రకటన**

పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



కాఫీ రైతులు సంక్షేమమే లక్ష్యమని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ చెప్పారు కాఫీ రైతుల నుండి నాణ్యమైన కాఫీ పళ్ళను సాటించాలని ఆదేశించారు. మంగళవారం చింతపల్లి కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ సమావేశ మందిరంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్టికల్చర్ కన్సల్టెంట్లు, ఫీల్డ్ కన్సల్టెంట్లు, చింతపల్లి, జి కె వీధి, కొయ్యూరు మండలాల లైజాన్ వర్కర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 నవంబర్ నెల నుండి కాఫీ సేకరణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. నాణ్యమైన కాఫీ పళ్ళు మాత్రమే సేకరించాలని ఆదేశించారు. 2వేల టన్నుల కాఫీ పళ్ళను సేకరించడం లక్ష్యంగా నిర్దేశించమని స్పష్టం చేశారు. గత సంవత్సరం 836 టన్నుల కాఫీ పళ్ళు సేకరించి రైతులకు కేజీకి రూ.43లు చెల్లించడం జరిగిందని చెప్పారు. దానికి అదనంగా కిలో ఒక్కంటికి మూడు రూపాయలు బోనస్ రైతులకు చెల్లిస్తున్నామని ప్రకటించారు. గత ఏడాది 189 మెట్రిక్ టన్నుల పార్చ్మెంట్, 33 టన్నుల చెర్రీ ఉత్పత్తి జరిగిందన్నారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో 6,500 కాఫీ రైతులను గుర్తించడం జరిగిందన్నారు. అనంతగిరి మండలం నుండి 50 టన్నుల, అరకు వ్యాలీ, దుంబ్రిగూడ నుండి 120 టన్నులు, హుకుంపేట 200, పెదబయలు 120, ముంచంగిపుట్టు 100, పాడేరు 120, జి మాడుగుల 350,చింతపల్లి 400 మెట్రిక్ టన్నుల కాఫీని సేకరించాలని ఆదేశించారు. రు.6.50 లక్షల వ్యయంతో కాఫీ ఎక్కువ యూనిట్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కాఫీ అధికారులు పనితీరును ఆయన ప్రశంసించారు. ఈ ఏడాది మరింత ఉత్సాహంగా పనిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్ , 11 మండలాల ఏఈఓ లు, హార్టికల్చర్ కన్సల్టెంట్లు, ఫీల్డ్ కన్సల్టెంట్లు, మ్యాక్స్ సొసైటీ అధ్యక్షులు సిగ్గే కొండలరావు, ఉపాధ్యక్షులు గాం సింహాచలం, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు మంగళవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణ సతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కన్వీనర్ అములోజు శ్రీను, గోల్తీ అప్పారావ, ఉత్సవ కమిటీ సభ్యులు శాంఠ్యాణ సంతోష్ కుమార్, గోడిసతీష్ కుమార్, ఆకోజు వాసు, ద్వారపూడి కృష్ణ, ద్వారపూడి వెంకట సంతోష్ కుమార్,భరణిక నూకేశ్వరరావు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చాపరాయిలో సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 08, ప్రభాతవార్త



పర్యటక కేంద్రం చాపరాయి జలవిహారిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హెచ్ఎస్జె రవినాథ్ తిల్హారి కుటుంబ సభ్యులతో మంగళవారం సందర్శించారు. జలవిహారిలో సందర్శించిన ఆయనకు గిరిజన సంప్రదాయ నృత్యంతో గిరి మహిళలు స్వాతగం పలికారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాలో గిరిజన మహిళలతో కుటుంబ సమేతంగా భాగస్వాములై నృత్యాన్ని ఆస్వాదించారు. జలవిహారిలో సరదా స్నానాలు ఆచరిస్తున్న పర్యటకులు, పచ్చని అందాలను చూసిన ఆయన మంత్రముగ్ధులయ్యారు.

## రాజవొమ్మంగి విద్యుత్ సబ్ ఇంజనీర్‌గా పోలేశ్వరరావు

### ఇద్దరు సచివాలయ జూనియర్ లైన్ మెన్లు



రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త

రాజవొమ్మంగి విద్యుత్ సబ్ ఇంజనీరుగా పోలేశ్వరరావు, ఇద్దరు సచివాలయాల జూనియర్ లైన్ మెన్లు బదిలీలపై వచ్చి విధుల్లోకి చేరారని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దివాకరరావు తెలిపారు. గడుఓకుర్తి సచివాలయ జూనియర్ లైన్ మెన్ గా కారం సత్తిబాబు రౌతులపూడి నుండి బదిలీపై వచ్చారు. అమినాబాద్ సచివాలయ జూనియర్ లైన్ మెన్ గా కోసు శ్రీను గంగవరం మండలం నుండి బదిలీపై వచ్చి విధుల్లోకి చేరినట్లు దివాకరరావు అన్నారు. నూతన జూనియర్ ఇంజనీర్ ను లైన్ ఇన్ స్పెక్టర్లు కిరణ్ కుమార్, వీరబాబు, లైన్ మెన్లు, అసిస్టెంట్ లైన్ మెన్లు, జూనియర్ లైన్ మెన్లు పరిచయ కార్యక్రమం జరిగింది.

## అల్లూరి జిల్లా పాడేరు కేంద్రాన్ని నర్సీపట్నం కేంద్రంగా పెడితే ఉద్యమానికి సిద్ధం

### పాడేరు ఎమ్మెల్యే,వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు:

పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



అభివృద్ధి నోచుకోని వెనకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశం తో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అల్లూరి జిల్లా గా ప్రకటించి అదే జిల్లా పాడేరు కేంద్రంగా ఉండడం వల్ల గిరిజన ప్రాంత ప్రజలకు జిల్లా అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు చెప్పుకునే విధంగా ఉంటే అదే జిల్లా నర్సీపట్నం కేంద్రంగా తరలిస్తే మాత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అలాగే జిల్లా ప్రజలు పలు సంఘాలు ఏకమై ఉద్యమం చేపడతామని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు హెచ్చరించారు. స్థానిక విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని గిరిజన ప్రాంతం స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళైనా అభివృద్ధి నోచుకోని వెనకబడిన ప్రాంతాలు గిరిజన ప్రాంతం అలాంటి ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పడి ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతుంది అలాంటి తరుణంలో ఇదే అల్లూరి జిల్లా నీ నర్సీపట్నం కేంద్రంగా కొనసాగిస్తే ఊరుకోం అని అయనహెచ్చరించారు. గిరిజన ప్రాంతం ప్రజలు బాగుపడడం కూటమి ప్రభుత్వం నికి ఇష్టం లేదు అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీధరి రాంబాబు, ఎ ఎం సి చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బడ చిట్టిబాబు,ఎ ఎం సి మెంబర్ లకే రామ సత్యవతి, ఎంపీటీసీలు:- లకే రామక్రిష్ణ పాత్రుడు, కుంతురు నరసింహ మూర్తి, సల్ల చిట్టెమ్మ, సర్పంచులు వనుగు బసవన్న దొరా, కుర్రబోయిన సన్నీ బాబు, వంతల రాంబాబు, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, పాంగి నాగరాజు, సీనియర్ నాయకులు, బోనంగి వెంకట రమణ, డిపిరాంబాబు, వి.నరేష్, భూర మహేష్, పాంగి రాజేష్, పాల్గొన్నారు.

## అమినాబాద్ కాలనీలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త

మంగళవారం అమినాబాద్ కాలనీ గ్రామంలో పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ పర్యవేక్షణ లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. యం.ఎల్.హెచ్.పి.కుమారి 53 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో యం.ఎల్.హెచ్.పి కుమారి, హెచ్.వి చిన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్యూల్, . ఏ. ఎన్. ఎం మల్లీశ్వరి, 104 డి.ఇ.ఒ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు , ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ముగిసిన వార్డుమెంబర్ల శిక్షణ

రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త



పంచాయితీ రాజ్ చట్టంపై ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వార్డు మెంబర్లకు శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది . ఈసందర్భంగా టి.ఓ.టి కోటేశ్వరరావు వార్డు మెంబర్లకు గ్రామ పంచాయితీలకు సొంత ఆదాయ వనరులు సమకూర్చుకోవడం, త్రాగునీటి సరఫరాలో గ్రామపంచాయితీల పాత్రపై వివరించారు. టి.ఓ.టి రాంబాబు మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలు నిర్వహణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, పంచాయితీ రాజ్ ఆస్తులు వాటి సంరక్షణపై విశదీకరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, పంచాయితీలకు చెందిన వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకుల వితరణ



అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సీనియర్ సిటిజన్స్ సంస్థ " మంగళవారం చోడవరం దగ్గర అప్పలరాజపురం గ్రామం లోని " శ్రీ లలితాదేవి వృద్ధఆశ్రమం " నకు వెళ్లి, రు 13,500/- లు విలువగల నిత్యావసర సరుకులను ఆశ్రమ నిర్వాహకులకు అందచేసారు. సుమారు 13,500 విలువ గల పంచదార, టీ పొడర్, వెల్లుల్లి, వంట నూనె, కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు, వేరుశెనగ పలుకులు, నూనెలు కిరాణా సరుకులు, కూరగాయలు అందచేసారు. ఈ సందర్భంగా సోషల్ సర్వీస్ గ్రూప్ నాయకులు మాట్లాడుతూ ఇకపై ప్రతీ నెల ఏదైనా ఒక అనాధ శరణాలయంనకు గాని, వృద్ధాశ్రమంనకు గాని, వికలాంగుల సంస్థ కు గాని, వారి అవసరాలకు అవసరమగు వస్తువులు అందచేయుటకు నిర్ణయికోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతీ నెల 10, 15 తారీఖుల మధ్య నిర్వహింప బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. వి,గౌరీపతి, ఎంబీవీ స్వామి, బుద్ద కాశీ,పి. జె. నాయుడు, కె. వీరభద్రరావు, ఏఎన్ వీ అప్పారావు, పగడాల వీరభద్రరావు, బొగ్గారాపు సర్వారావు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో 28 ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ..

### ఎం. ఇ.ఓ కె..వి.వి.సత్యనారాయణదొర

రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త

కె.జి.బి.వి లో నాన్ టీచింగ్ కు జిల్లాలో 28 ఉద్యోగాలకు ఆఫ్లైన్ లో దరకాస్తులను పూర్తి చేసి సకాలంలో.రాజవొమ్మంగి మండల విద్యాధికారి కార్యాలయానికి అందించాలని మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణదొర మంగళవారం తెలిపారు. ఈనెల 8 తేదీ నుండి 15 తేదీ వరకూ దరకాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దరకాస్తులను ఉన్నతస్థాయి అధికారులకు పంపుతామని తెలిపారు. హెడ్ కుక్స్, అసిస్టెంట్ కుక్స్, డే నైట్ వాచ్ మెన్లు, స్కావెంజెర్స్, చౌకీదార్, స్వీపర్స్ కు అర్హతలు ప్రకారం అర్జీలను పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఏడో తరగతి పాస్ అయ్యి, 47 సం. లోపు వయస్సు ఉండాలన్నారు. మూడు హెడ్ కుక్ లు పోస్టులు, 10 అసిస్టెంట్ కుక్ పోస్టులు, మూడు డే అండ్ నైట్ వాచ్ మెన్ లు, 6 స్కావంజర్లు , 5 స్వీపర్లు, పోస్టులు, 01చౌకీదార్లు పోస్టులు ఉన్నాయని ఎం. ఇ.ఓ..2 టి సూరయ్యరెడ్డి అన్నారు. జిల్లా ప్రాదిపదికన జరిగే ఈ పోస్టులు భర్తీలో మరిన్ని వివరాలకు కార్యాలయ పనిచేసే వేళల్లో సంప్రదించాలని సూచించారు. అన్ని మండల విద్యాశాఖ కార్యాలయాల్లో దరకాస్తులు ఇవ్వవచ్చునని తెలియజేస్తున్నారు.

## జడ్డంగి పిహెచ్‌సిలో ఆశడే

రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త



జడ్డంగి పి.హెచ్.సి లో మంగళవారం ఆశా డే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా డా.యమిని ప్రియ మాట్లాడుతూ లెప్రసీ, టి.బి వ్యాధి గ్రస్తులకు మందులను వేసుకోవాలని తెలుపుతూ కొత్త కేసులను గుర్తించాలని వైద్య సిబ్బంది , ఆశ వర్కర్లకు సూచించారు. మంగళవారం పి.హెచ్.సి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపి హెచ్.ఇ. ఓ లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి పథకాలు క్లోరినేషన్, శానిటేషన్ పై కూడా సచివాలయ ఉద్యోగులు సమన్వయం తో చేయించాలన్నారు. సిజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రసవానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రుల్లో బర్త్ వెయిటింగ్ హాల్లో చేరేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భవతులు, చిన్నారుల వివరాలు ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, యం.పి.హెచ్.ఇ.ఓ లక్ష్మణరావు, హెచ్.వి రమణ, మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్ అసిస్టెంట్ కె.రాజబాబు, యం.ఎల్.హెచ్.పి.లు భవాని, సరస్వతి, లక్ష్మి, మురళి, కుమారి, ఆరోగ్యమిత్ర రాజబాబు, 14 మంది ఏ. ఎన్. ఎం. లు, 36 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**రాజవొమ్మంగి లో...**

రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ సుష్మ , డా. ముఖర్జీ ఆధ్వర్యంలో ఆశాల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డా.సుష్మ మాట్లాడుతూ ప్రతీ రోజు వారికి కేటాయించిన గ్రామంలో ప్రతీ ఇంటిని సందర్శించి నియోనేటల్ చిల్డ్రన్స్ (29 రోజుల లోపు పిల్లలు ), 5 సంవత్సరాల లోపు పిల్లలు, వారి తల్లిదండ్రులు, 60 సం. ముసలి వారికి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రతలపై అవగాహన కల్పించాలన్నారు. చిన్న పిల్లల్లో వచ్చే రొంప, దగ్గు. మలేరియా, డెంగీ వ్యాధుల బారిన పడకుండా దోమ తెరలు వాడాలని, ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకునే లా ఇంటి యజమానులకు తెలుపాలన్నారు. టి.బి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. యం.ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్.ఎమ్స, ఆశవర్కర్స్ అందరూ పెండింగ్ లేకుండా ఆన్ లైన్ వర్క్ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డా. సుష్మ, డా. ముఖర్జీ , సి.హెచ్.ఓ పద్మావతి, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ , సుధాకర్, రమాబాయి లక్ష్మమ్మ, రామారావు, సంపత్, లక్ష్మణ్, దేవి, రేవతి హెల్త్ అసిస్టెంట్స్ నానిబాబు, లక్ష్మయ్య, సత్యనారాయణ, గపూర్, ఏ. ఎన్. యంలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## దొంగిలించబడ్డ 59 సెల్‌ఫోన్‌లు రికవరీ





పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్.పి అమిత్ బర్దర్ పాడేరు లో ఉన్న పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో మొబైల్ ఫోన్ రికవరీ మేళా నిర్వహించారు. అందులో పాంగి హరిబాబు (హుకుంపేట), సోమాలి రాము నాయుడు (అనంతగిరి), 'సి. హెచ్ రాజేష్ (చింతపల్లి) పాడేరు, దుంబ్రిగూడ,, అరకు,, అడ్డతీగల, రంప చోడవరం మరియు మారేడుమిల్లి తదితర మండలాలుకు చెందిన మొబైల్ ఫోన్ బాదితులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినందున క్రైం టీమ్ ద్వారా మొత్తం 59 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి మంగళవారం సంబంధిత పిర్యాది దారులకు ఎస్పీ చేతుల మీదుగా అందహేశారు. బాదితులు తమ యెక్క ఫోన్ లను అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకలెక్టర్ దృష్టికి పంచాయతీ సమస్యలు..!

### యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్

కొయ్యూరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని అతి మారుమూల యు.చీడిపాలెం పంచాయితీ సమస్యలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లినట్టు యు.చీడిపాలెం పంచాయతీ సర్పంచ్ దడాల రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ను ఈ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పంచాయతీ సమస్యలను క్షుణ్ణంగా వివరించి, పరిష్కరించమని విన్నవించినట్టు సర్పంచ్ దడాల రమేష్ వివరించారు. ఇందులో ముఖ్యంగా గతంలో గొట్లుపాడు, ఈదులబంధ వాగులపై మంజూరైనటువంటి బ్రిడ్జిలు తక్షణమే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని గౌరవ కలెక్టర్ గారిని కోరడం జరిగిందన్నారు. పంచాయితీలో నిర్మాణం జరుగుతున్న రోడ్లు త్వరగా పూర్తి చేయించాలని, అలాగే యు.చీడిపాలెం పంచాయతీ పరిధిలోని 24 గ్రామాలకు విద్యుత్తు లైన్మెన్ ను నియమించాలని, పలకజీడి మార్కెట్ లో, అలాగే యు.చీడిపాలెం గంగాలమ్మ గుడి వద్ద రెండు హ్యాండ్ పంపు బోర్స్ మంజూరు చేయాలని, ఈదులబంద గ్రామంలో స్కూల్ బిల్డింగ్, పలకజీడి జి.పి.ఎస్ స్కూల్ కి ప్రహరీగోడ నిర్మించాలని విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, వార్డు మెంబర్స్, వాలంటీర్స్ పాల్గొనడం జరిగినది.

## రుక్మిణిపురంలో 'పొలం పిలుస్తోంది'



ఎలమంచిలి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం పోతురెడ్డిపాలెం రుక్మినిపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు మీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ రైతులకి ఎరువుల విషయం లో పొటాష్ ఎరువు వేయవలసింది గా దాని వలన పొటాష్ లోపం లేకుండా(ఎర్ర తెగులు) వరి పంట లో పురుగులు ఉదృతి తగ్గి రోగ నిరోధక శక్తి పెరిగి పురుగుల, తెగుళ్ల ఉదృతి ని నివారించు కోవచ్చు అని తెలియజేశారు..ముదురు నారు , ఆలస్యముగా వేసిన పొలములో ఎరువులు మోతాదు పెంచాలని ఆకు ముడత పురుగు , పాము పొడ తెగులు ఉదృతి ని మించి ఎక్కువగా ఉన్నట్లు అయితే క్లోరిఫైరిఫోస్ 2 ఎం ఎల్ , హెక్సా కొనజోల్ 2 ఎం ఎల్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని ఒక ఎకరానికి పురుగు మందుల ద్రావణం మొత్తం 200 లీటర్లు నీరు పిచికారి చేస్తేనే మొక్కలకి సరిపడ అవుతుంది తెలిపారు. అన్ని రైతు సేవ కేంద్రము ల లో యూరియా ఎరువు అందుబాటులో ఉంది కావున మొదట ప్రాధాన్యత గా వరి పంటలకు వేసుకొని తదుపరి పశువుల దృష్ట్యా తీసుకు వెళ్ళమని మండల వ్యవసాయ అధికారి పి.మోహన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సహాయకులు లలిత పి ఎస్ మార్కెట్ కమిటీ లక్ష్మణ్, అభ్యుదయ రైతులు వెంకట రామయ్య, రామ నరసింగరావు,నాయుడు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

ఎలమంచిలి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

33/12/11 కె.వి ఎలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ ఎలమంచిలి టౌన్ 1v ఫీడర్ కు సంబంధించి ఎస్ ఎస్ 25 ట్రాన్స్ఫార్మర్ మార్చుటకు మరమ్మత్తుల నిమిత్తం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సప్లై నిలిపివేయబడినని ఆపరేషన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాజశేఖర్ తెలిపారు విద్యుత్ సరఫరా నిలిపివేయుబడు ప్రాంతాలు పట్టణములోని మిలటరీ కాలనీ కొత్తపేట గుంటూరు వారి వీధి యాతపేట ఈ ప్రాంతాలలో కరెంటు సరఫరా నిలిపివేయబడిన తెలిపారు కావున వినియోదారులు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు

## విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

ఎలమంచిలి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ఏపీపీడీసీఎల్ ఆధ్వర్యంలో ప్రజలకు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి కే సూర్య ప్రకాష్ డివై ఈ ఈ, ఈ వెనుక నాయుడు సిఐ విజిలెన్స్ అండ్ ఏపీ టీఎస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలకు ఎలక్ట్రికల్ ప్రమాదాలు నివారణపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజాన సునీత వైస్ ఎంపీపీ రాజాను శేషు ప్రజలు పాల్గొన్నారు

## వ్యాన్ బైక్‌ను ఢీకొట్టడంతో విద్యుత్ లైన్ మెన్‌కు గాయాలు...


### రాజమండ్రి తరలింపు

రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త



అమినాబాద్ గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై వ్యాన్ మోటార్ బైక్ ను ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న రాజవొమ్మంగి విద్యుత్ లైన్ మెన్ వల్లూరి రాంబాబు కు తీవ్రగాయాలు అయ్యాయి. జడ్డంగి పి.హెచ్.సి కి ప్రవేటు వాహనంలో రాంబాబును తరలించారు. పి.హెచ్.సి డా.యామిని ప్రియ పర్యవేక్షణలో స్టాఫ్ నర్స్ సత్యవేణి, ఎఫ్.ఎన్. ఓ పాప లు గాయాలైన రాంబాబు కన్ను పై భాగంపై కుట్లు వేశారు. పళ్ళు లోపల భాగం కూడా గాయాలు కావడం, వెన్ను భాగం కూడా డా.యామిని ప్రియ పరిశీలించారు. ప్రాథమిక వైద్య సేవలను అందించి మెరుగైన వైద్యానికి రాజమండ్రి రిఫర్ చేశారు. మంగళవారం ఉదయం రాజవొమ్మంగి నుండి మోటార్ బైక్ పై రాంబాబు జడ్డంగి గ్రామం మీదుగా అమినాబాద్ కాలనీ గ్రామం వైపు వెళుతున్నాడు. అమినాబాద్ వైపు నుండి జడ్డంగి వైపు ఎదురుగా సామాన్లను తీసుకొని వస్తున్న వ్యాన్ ఎదురెదురుగా ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్డు కు ఇరుప్రక్కల తుప్పలు దట్టంగా ఉండటం, ప్రమాదకర మలుపు వద్ద ఇరుకుగా ఉండటం వల్ల ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రజలు అంటున్నారు.

## లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారికి పూజలు



రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త

దేవీశరన్నవ రాత్రులులో భాగంగా సోమవారం లక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. మండలంలో శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, గింజర్తి, వట్టిగడ్డ, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకుంఠపురం, అమినాబాద్ కాలనీ, చికిలింత, కరుదేవపాలెం, పెదగర్రంగి పలుగ్రామాల్లో దసరా పూజలను చేస్తున్నారు.

## మద్యంషాపులకు దరఖాస్తుల వెల్లువ..

### నేటితో దరఖాస్తులకు ఆఖరి రోజు..

ఎలమంచిలి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీ ద్వారా ప్రైవేటు షాపులు కేటాయించడానికి ఎలమంచిలి ఎక్సైజ్ పరిధిలో 20 షాపులకు గాను మంగళవారం వరకు 251అప్లికేషన్లు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు ఎలమంచిలి పరిధిలో అచ్యుతాపురం 9 ఎలమంచిలి పట్టణంలో నాలుగు రూరల్ మూడు రాంబిల్లి నాలుగు షాపులకు దరఖాస్తులు ఆహ్వానించామని నేటి వరకు 251 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తులు ఇంకా పెరిగవచ్చునని అధికారులు తెలియజేశారు

## గిరిజన ప్రాంతంలో గిరిజనుడికి హక్కు లేదా?

### తోటిగిరిజనులే అన్యాయం చేస్తున్నారని ఓ గిరిజనుడు ఆవేదన

కొయ్యూరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో గిరిజనుడునైన తనకు జీవించే హక్కు లేదా? కనీస నివాసానికి ఇల్లు కట్టుకునే హక్కు లేదా? అని మండలంలోని ఎం.మాకవరం పంచాయతీ, పిట్టచలం గ్రామానికి చెందిన గిరిజనుడు సుర్ల భూమయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆయన పలు సోషల్ మీడియా గ్రూపులలో తనకు న్యాయం చేయాలంటూ గిరిజన మేధావులను ఉద్దేశించి పోస్టులు పెట్టారు. తనకు ఇద్దరు తమ్ముళ్ళు ఉన్నారని, వారికి గ్రామంలో గల తమ పాత ఇంటిని ఇచ్చి, తాను మరొకచోట ఒక చిన్న ఇల్లు నిర్మించుకున్నానని, ఆ ఇల్లు ఆనుకుని ఉన్న చిన్న స్థలం సుమారు 15 సం.లుగా తన ఆధీనంలో ఉందని, అయితే ఇప్పుడు గ్రామానికి చెందిన కొంతమంది తోటి గిరిజనులు ఆ గ్రామ కంఠంలో స్థలాన్ని తన నుండి లాగేసుకోవాలని విఫల యత్నం చేస్తూ, ఆ స్థలంలో తను నిర్మించుకున్న కంచెను, నాటిన కొబ్బరి మొక్కలను పీకేశారని ఈ పోస్టులద్వారా భూమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు, గిరిజనేతరులు కలిసి అన్యోన్యంగా జీవిస్తున్న ఇటువంటి తరుణంలో గిరిజనుడైన తన పట్ల తోటి గిరిజనులు వివక్ష చూపడం విచారంగా ఉందన్నారు. గిరిజన మేధావులు కలుగజేసుకొని తనకు న్యాయం చేయాలని, తన వాదన తప్పయితే, తనను శిక్షించాలని సుర్ల భూమయ్య సామాజిక మాధ్యమాలలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జడ్డంగి చైతన్య నగర్ నూతన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు



రాజవొమ్మంగి అక్టోబర్, 08, ప్రభాతవార్త

జడ్డంగి చైతన్యనగర్ ( ఎస్టీ కాలనీ) విద్యుత్ లోఓల్టేజ్ సమస్యతో గిరిజనులు ఇబ్బందులు పడటం జరిగేదని రంపచోడవరం రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దివాకరరావు అన్నారు. మంగళవారం 16 కె.వి.ఏ.నూతన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు జరిగిందని దివాకరరావు తెలిపారు. 30 గృహ సర్వీసులు వరకూ ఈ ట్రాన్స్ పార్మర్ ద్వారా విద్యుత్ పూర్తిస్థాయిలో సరఫరా అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో వైరామారం ఏ. ఇ. కొంగర అబ్బాయిదొర, లైన్ ఇన్ స్పెక్టర్ ముప్పన కిరణ్ కుమార్, జడ్డంగి లైన్ మెన్ రాజేష్, సచివాలయాల జూనియర్ లైన్ మెన్లు కారం సత్తిబాబు, కోసు శ్రీను, ప్రాంఛైజ్ వర్కర్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## మీటింగ్ షెడ్, మరుగుదొడ్లు , మంచి నీటి సౌకర్యాలు కల్పించండి

### - సిఐటియు సుందర్రావు డిమాండ్

పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా మినుములురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల, ఆశా డే మీటింగ్ , స్టాప్ సమావేశాలకు ప్రత్యేక షెడ్డు లేదా రూము, మంచి నీరు, బాత్ రూమ్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కావున తక్షణమే అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం చూపించాలని సిఐటియు నాయకులు ఎల్ సుందర్రావు ప్రభుత్వాన్ని , అధికారులను డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ కు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి సరైన వసతి లేకపోవడం వలన వరుసకాలంలో వర్షాలకు తడుస్తూ.,మరి వేసవికాలంలో ఎండలకు చెమటలు కార్చుకుంటూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరు బయటనే సమావేశంలో పాల్గొంటున్నారని దీని మూలంగా గర్భిణీ బాలింత లు ఐనా ఆశ వర్కర్లు వయసు పైబడిన ఆశ వర్కర్లు, సిబ్బంది అందరూ తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లకు మంచినీటి సౌకర్యం గాని, మరుగుదొడ్డి సౌకర్యంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేకపోవడం వల్ల మహిళలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , ఈ విషయమై గతంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం చేయడం లేదని కావున అధికారులు తక్షణమే ఈ సమస్యపై దృష్టి పెట్టి సమావేశ మందిరానికి సంబంధించి రేకుల షెడ్డు ను, మంచినీటి సౌకర్యాన్ని, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఆశ కార్యకర్తలు నెలవారీగా జరిగే ఆశ సమావేశాన్ని బహిష్కరించాల్సి ఉంటుందని దానికి అధికారులు - ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమవుతుందని ఆయన చెప్పారు, సమావేశలు బహిష్కరించిన తర్వాత ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకున్న ఆశ వర్కర్లతో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆ పరిస్థితి రాకుండా తక్షణమే సమస్య పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సక్రమ యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడి

### రాజేంద్రపాలెం, కొత్తవీధిలో 'పొలం పిలుస్తుంది '



కొయ్యూరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

రైతులు సక్రమ యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారానే పంటల్లో అధిక దిగుబడులు సాధించే వీలుంటుందని మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని రాజేంద్రపాలెం, కొత్త వీధిలో ' పొలం పిలుస్తుంది ' కార్యక్రమాన్ని సర్పంచ్ పీటా సింహాచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఉమాదేవి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-యూరియా ఎరువులు అవసరం మేరకే వాడుకోవాలని సూచించారు. ఒక ఎకరంలో వరి పంటకు వేయాలంటే 75 కేజీల యూరియా సరిపోతుందని సూచించారు.ఎక్కువగా వాడటం వల్ల పురుగులు, చీడపీడలు అధికం అవుతాయన్నారు. అలాగే ప్రస్తుతం పంట చిరుపొట్ట దశలో ఉంది కావున ఎకరానికి 15 కేజీల ఎంఒపి, మరియు 25 కేజీల యూరియా వెయ్యాలని సూచించారు. క్షేత్ర పరిశీలనలో ఎక్కువగా దోమ ఆశించినట్లు గుర్తించడమైనదని, నివారణకు 600 గ్రా. ఎస్పెట్ వాడాలని సూచించారు. కార్యక్రమంలో పరువులు రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గాదేవికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ సంతోష్ కుమార్

వి.ఆర్.పురం, అక్టోబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో దేవి నవరాత్రులను పురస్కరించుకొని, స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ దంపతులు మంగళవారం దుర్గాదేవికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మవారికి పురోహితులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు వేదమంత్రోచ్చరణ లతొ ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. దేవి నవరాత్రులకు శ్రీరామగిరి గ్రామంలో భక్తులు ప్రతీ రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### ఏపీటూరిజం,ట్రైకార్ కార్పొరేషన్ డైరెక్టర్లకు

## ఘనంగా ఆత్మీయ సన్మాన సమావేశం

### సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి మత్స్య రాస మణి కుమారి:



పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో ఆత్మీయ సన్మాన సమావేశం కూటమి నాయకులు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పర్యాటక సంస్థ అభివృద్ధి డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు,ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణ రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని అంకిత భావంతో పనిచేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గిరిజన ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాడేరు నియోజకవర్గం లో ఉన్న ఐదు మండల నుండి విచ్చేసిన కూటమి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఇరువురు నాయకులకు బోకెలు అందజేసి, శాలువాతో సన్మాన%శీ% కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుదీర్ఘకాలంగా పార్టీలో ఉన్న సమస్యల కోసం చర్చించారు. ఓటమికి గల కారణాలు వంటి ముఖ్య అంశాలు చర్చించారు. పార్టీ యొక్క పూర్వ స్థితిగతులను గుర్తు చేసుకున్నారు. అలాగే సభ్యత్వ నమోదు కోసం కార్యకర్తలు నాయకులకు సూచనలు తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ వల్ల ప్రజలకు కలిగే మంచి కోసం తెలియజేయాలన్నారు. పార్టీనీ బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో మాజీ ఛైర్మన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి.చిట్టిబాబు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు, మాసాడి. భీమన్న, టిడిపి మండల అధ్యక్షులు కొయ్యూరు గోలిసింగి సత్యనారయణ, రాష్ట్ర కార్యదర్శి కొర్రు రమూర్తి, పోటుకురు సన్యాసి రావు, సర్పంచ్ బుజ్జి బాబు, మొట్టడం రామక్రిష్ణ, గెమ్మెలి దేవుడు బాబు, కీముడు లక్ష్మయ్య, బెర సత్యనారయణ,లకే జోగి రాజు, సామిరెడ్డి నగబ్బాయి, కొండపల్లి పిన్నాయ, మత్స్య రాస, సన్యాసి రాజు, పలసీ కృష్ణ మూర్తి,లకే బాలయ్య దొర, గె మ్మెలి అప్పారావు, పాలసి రామయ్య, గే మ్మెలి అప్పారావు, లంబోరి అప్పలరాజు, మత్స్య రాస రాజు, మాజీ ఎంపీపీ కొర్ర పద్మ , మాటే అప్పారావు, సెగ్గె కొండలరావు, సోమేలి.రమణ బాబు, లొచెలి మహేశ్, కె. వి వి ఎస్ ఎస్ ప్రసాద్,కొఠారి చిన్న కొండబాబు,శోభ శ్రీను, ఖాన్, గేమ్మెలి కొండబాబు, కొండపల్లి సింహాచలం, అరగడ లక్మి నాయుడు, కొండపల్లి బాలయ్య, తెరవాడ వెంకటరమణ, రాజు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆదివాసీలంతా చేయిచేయి కలిపి..

## శ్రమదానంతో రహదారి నిర్మాణం

### స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు అవుతున్నా గులసెల్మా గ్రామంలో కానరాని అభివృద్ధి

### పాలకులకు అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్న ఫలితం శూన్యం......

### కలెక్టర్ సారూ మా గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయండీ అంటూ గిరిజనుల వేడుకోలు





ముంచంగిపుట్టు, అక్టోబర్, 08 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల బాబుసాల పంచాయితీ గులసెల్మ గ్రామ ఆదివాసి గిరిజనులు ఎటువంటి అభివృద్ధికి నోచుకోక సరైన రహదారి సదుపాయం లేక కనీసం కాలిబాట మార్గం కూడా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే అసలు వదులుకొని గ్రామస్తులంతా కలిసికట్టుగా గ్రామానికి రహదారి సదుపాయం కల్పించుకునేందుకు మంగళవారం గ్రామస్తులంతా ఏకమై చేయి చేయి కలిపి శ్రమదానం నిర్వహించి రోడ్డును నిర్మించుకునేందుకు అందరూ నడుంబిగించి రోడ్డు పనులు ప్రారంభించారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు మారిన అయినా తమ తలరాతలు మాత్రం మారటం లేదని అధికారులు సైతం తమ గోడును పట్టించుకోవడంలేదని, ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎన్ని అర్జీలు పెట్టినా అధికారులు మాత్రం స్పందించడం లేదని అక్కడి ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయాల్లో గ్రామాల్లోకి వచ్చి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి హామీలతో తమను మోసపూరిత మాటలతో మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని తర్వాత వారి ముఖం కూడా చూపించడం లేదని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తామేమి గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని తమ గ్రామానికి సరైన రహదారి సదుపాయం త్రాగునీరు విద్యుత్తు విద్య వంటి సాధారణ కోరికలు మాత్రమే కోరుతున్నామని అవి కూడా తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని గ్రామస్తులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. తమ గ్రామం మారుమూల కావడంతో సరైన రహదారి సదుపాయం లేకపోవడంతో ఎవరికి అనారోగ్యం వచ్చిన అత్యవసర పరిస్థితులు ఏర్పడిన పురిటి నొప్పులతో బాధపడే వారిని సకాలంలో ఆసుపత్రులకు తరలించాలన్న గ్రామస్తులంతా ఏకమై డోలీల సహాయంతో మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం కు తరలించే పరిస్థితి ఏర్పడుతుందని కొన్ని సమయాల్లో మార్గమధ్యలో రోగులు గాని గర్భిణీలు గాని మృత్యువాత పడే సందర్భాలు కూడా ఉన్నాయని కనీసం తమ గ్రామానికి అంబులెన్స్ వచ్చే సదుపాయం కూడా లేదని వారు వాపోయారు. అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టి మొరపెట్టుకున్న ఏ ఒక్కరు స్పందించలేదని దీంతో చేసేది లేక గ్రామస్తులంతా ఏకమై గుల సెల్మా గ్రామం నుండి గాదెలపుట్టు వరకు 2 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించుకుంటున్నామని వారన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కృష్ణారావు, హద్దు, సోమన్న, గోపాల స్వామి, గంగాధర్, విజయ్ కుమార్ లు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే రహదారి బాగులేక నిత్యం అవస్థలు పడుతున్నామని, వర్షాకాలంలో అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించాలంటే అష్ట కష్టాలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 27 కుటుంబాలకు చెందిన 212 మంది నివసిస్తున్నామని ఇప్పటికైనా పాలకులు ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి బీటీ రోడ్డును మంజూరు చేయాలని బాబుసాల పంచాయితీ గుల సెల్మా గ్రామస్తులు కోరుతున్నారు. పాలకులు అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారో లేదో వేచి చూడాలి మరి...

## ఆధునిక వ్యవసాయంతో అధిక లాభాలు

గొలుగొండ అక్టోబర్, 08 ప్రభాతవార్త



రైతులు ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారిణి సుధారాణి అన్నారు. పాకలపాడు, పుత్తడిగైరంపేట గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సమీకృత వ్యవసాయ విధానం పాటించడం వలన ఆరోగ్యవంతమైన పంటలను సాగు చేయొచ్చని వివరించారు. ప్రస్తుతం పోటీష్,యూరియా వాడలన్నారు. పచ్చి రొట్ట ఎరువులు వాడటం వలన నేలలోని చౌడుని నివారించు కోవచ్చునని తెలిపారు. వరినీ ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ యాజమాన్యం గురించి తెలియజేస్తు ప్రస్తుతం ఆకుముడత ఆశిస్తూదని తగిన మందులు పిచికారీ చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి నాయుడు, వ్యవసాయ శాఖ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలకాలి




కశింకోట అక్టోబర్, 08, ప్రభాతవార్త

ఈనెల 11న విశాఖపట్నంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో డాబా గార్డెన్లో శుక్రవారం మధ్యాహ్నం 2.00 గం,, లకు జరగబోయే ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నటువంటి మాదిగల ఆశజ్యోతిమాదిగకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలకాలని మాదిగ సంఘ నాయకులు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన అప్పారావు, సంఘ అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టమూరి మంగరాజు మంగళవారం పిలుపునిచ్చారు. ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ఏ బి సి డి ల వర్గీకరణకు అనుకూలంగా వచ్చిన తర్వాత అఖండ విజయం సాధించి మొట్టమొదటిసారిగా విశాఖపట్నంలో అడుగుపెడుతున్న మందకృష్ణ మాదిగ కి అఖండ స్వాగతం పలకాలని అన్నారు. అనకాపల్లి జిల్లాలో గల అన్ని నియోజకవర్గాల నుండి అత్యధికంగా మాదిగ, మాదిగ ఉపకులాల, సోదరులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరుతున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు దేశం లో ఉన్న ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎస్సీ ఏ బి సి డి ల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సందర్భంగా మన రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టి ఏబిసిడి వర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉప కులాల వారికి న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే చాలా నోటిఫికేషన్లు ఇచ్చారు వాటిలో మాదిగ మాదిగ ఉపకులాల నిరుద్యోగులకు ఎంతో అన్యాయం జరుగుతుందని అన్నారు. కావున ఏబిసిడిలు వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏ బి సి డి ల వర్గీకరణ అమలుపరిస్తే రాబోయే రోజుల్లో ఉద్యోగ ప్రకటనలో మాదిగ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభ వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చేవ్వేటి అప్పారావు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ కనకేశ్వరరావు, పెట్ల వెంకట నాగేశ్వరరావు, చెవ్వేటి కమల చంటి, పెట్ల బాలు, మారేడిపూడి ఈశ్వరరావు, పెట్ల అచ్చయ్య నాయుడుతదితరులు పాల్గొన్నారు

## చింతూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విగ్నేష్

చింతూరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



చింతూరు తాసిల్దార్ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా ఎం విగ్నేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టాడు. రాజువొమ్మగి మండలం నుంచి ఆయనను చింతూరు బదిలీ చేశారు. గతంలో కూనవరం ఆర్. ఐ గా, రాజవొమ్మంగి ఆర్. ఐ. గా పనిచేయడంతో పాటు, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వద్ద సీసీగా పనిచేసీ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న అనుభవం విగ్నేష్ కు ఉంది.

## ఘనంగా సామూహిక సహస్ర పసుపు కొమ్ములతో పూజలు



అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో నవరాత్రి మహోత్సవాలు భాగంగా మంగళవారం సామూహిక సహస్ర పసుపు కొమ్ములతో పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించారు. ఆలయ మండపంలో సామూహికంగా మహిళలచే సహస్ర పసుపు కొమ్ములు పూజ నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , పెంటకోట సుబ్రహ్మణ్యం,ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

### నేటి నుంచి పాడేరు మెయిన్ రోడ్డులో విజయ దశమి

# మహోత్సవాలు ప్రారంభం

### ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా విజయ దశమి మహోత్సవ వాలు పాడేరు మెయిన్ రోడ్డులో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.విజయ దశమి మహోత్సవ వాలు పాడేరు మెయిన్ రోడ్డులో ఈ నెల 9 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు చేశారు.ఈ ఉత్సవాలు నిర్వహించడానికి శ్రీ విజయ దుర్గా అమ్మవారి ప్రతిమ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు భక్తులు,ప్రజలు ఆకర్షించే విధంగా ప్రత్యేక సెట్టింగ్ ను నిర్వాహకులు ఏర్పాటు చేసారు ఈ నెల 9 వ తేదీ బుధవారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ చేయ నున్నారు.ఈ సందర్భంగా పాడేరు పట్టణంలో సారె ఊరేగింపు ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించ నున్నారు.10 వ తేదీన అమ్మవారికి కుంకుమ పూజ,సహర్ప దీపారాధన,11 వ తేదీన అమ్మవారికి ప్రత్యేక పూజలు,12 వ తేదీన భారీ అన్న సమరాధన13 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం నుంచి బరంపూర్ దుమ్ తడాక,కోలాటం,తప్పెడ గుళ్ళు,తీన్ మార్,పొడుగు బొమ్మలు,తదితర నెల వేషాలు,భారీ బాణా సంచ కాల్చుతూ అమ్మవారి అనుపు ఊరేగింపు నిర్వహించ నున్నామనీ ఈ ఉత్సవాలను అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెయ్యాకుల సత్యనారాయణ,ప్రధాన కార్య దర్శి యాదగిరి శ్రీనివాసరావు,గౌరవ సభ్యులు పచ్చ బుజ్జి ఉత్సవ ప్రతినిధులు కోరారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు

అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ అధికారులను ఆదేశించారు. సాగునీటి సంఘాల ఎన్నికల ఏర్పాట్లపై జల వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రోజెక్టులపరిధిలో జరిగిన పనులలో సాగునీటి సంఘాలు పర్యవేక్షణ లేకపోవుట వలన నాణ్యత లోపించిందన్నారు. సాగునీటి పారుదల వ్యవస్థలో రైతులను భాగస్వామ్యం చేస్తూ, సాగునీటి సంఘాలను బలోపేతం చేయుటకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవిన్యూ, సాగునీటి పారుదల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికల పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటరు లిస్టులను సిద్దంచేయాలని తెలిపారు. రెవిన్యూ, సాగునీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నియమ, నిబంధనలను పాటించి ఎన్నికలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అనకాపల్లి ఆర్.డి.ఒ. షేక్ ఆయిషా, నరీపట్నం ఆర్.డి.ఒ. వి.వి.రమణ, నీటిపారుదల శాఖ ఇఇ ఎ.త్రినాధ్, డిఇలు, ఎఇలు, పాల్గొన్నారు.

### ఏపీటిడిసి చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

# విశాఖపట్నం పర్యాటక డివిజన్ తనిఖీలు

పాడేరు/అరకు/అనంతగిరి, అక్టోబర్8,ప్రభాతవార్త:



ఏపీటిడిసి చైర్మన్ డా. నూకసాని బాలాజీ విశాఖపట్నం పర్యాటక డివిజన్ తనిఖీ... కొత్తగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ రాష్ట్రంలోని అన్ని పర్యాటక యూనిట్లు, డివిజన్లు, ప్రాంతీయ కార్యాలయాలను సందర్శించి తనిఖీ చేస్తున్న క్రమంలో మంగళవారం విశాఖపట్నం పర్యాటక డివిజన్లోని అరకు, అనంతగిరి, లంబసింగి యాత్రి నివాస్ యూనిట్లను సందర్శించారు. నిన్న రాత్రి హరిత రిసార్ట్స్, అనంతగిరిలో బస చేశారు. ఈరోజు ఉదయం అరకు ప్రయాణమై మార్గమధ్యంలో తాటిగూడ జలపాతం, కాఫీ తోటలు, గాలికొండ వ్యూ పాయింట్ కాఫీ మ్యూజియం, గిరిజన మ్యూజియం సందర్శించి అరకు హరిత వాలీ రిసార్ట్స్ లో సిబ్బందితో సమావేశం నిర్వహించారు.అనంతరం దల్లపల్లి హిల్ స్టేషన్‌కు వెళ్లి అక్కడ కొత్త రిసార్ట్స్ నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతగిరి యాత్రి నివాస్ మయూరి యూనిట్లలో దాదాపు 25 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ పర్యటనలో ముఖ్యంగా గత ప్రభుత్వంలో అనాలోచిత, బాధ్యతారహితమైన చర్యల వల్ల ఏపీ టూరిజం చాలా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రెండుకోట్లతో నిర్మించిన భవనం నిరుపయోగంగా మారిందన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు సౌకర్యాలు కల్పించేలా ముందు చూపు కలిగి ఉండాలని పాత మూస ధోరణిలో నిర్మించిన కట్టడాలు ఎందుకూ పనికిరావని అన్నారు. పర్యాటక విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల తీరులో కూడా మార్పు రావాలన్నారు. పర్యాటకుల పట్ల మర్యాదతో గౌరవప్రదంగా ప్రవర్తించాలని దేశ విదేశీ పర్యాటకుల్ని ఆకర్షించేలా వినూత్న విధానాలు ఆరంభించాలని అన్నారు. ఉద్యోగులు, దింసా నృత్య కళాకారులు వారి వారి సమస్యలు వివరించగా వాటికి తగిన పరిష్కారం త్వరలో చూపుతామని తెలిపారు. పర్యాటక శాఖల ఆస్తుల్ని పరిరక్షించడం తన ముఖ్య విధి అన్నారు. అన్ని పర్యాటక ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ఆ తరువాత ఆయన హరిత హిల్ రిసార్ట్స్ లంబసింగి చేరుకున్నారు.

# బకాయి జీతాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మికుల నిరసన

నర్సీపట్నం అక్టోబర్, 08 ప్రభాతవార్త



జిల్లాలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, కార్మికులకు బకాయి పడ్డ జీతాలు ధనరా పండగ లోగా ఇవ్వండి మహాప్రభో అని కార్మికులు వేడుకున్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్వర్యంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు ఎలివి. రమణ మాట్లాడుతూ కార్మికులకు బకాయి వద్ద జీతాలు చెల్లించాలని కాంట్రాక్టర్లను అడిగితే ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేదని, మేము జీతాలు చెల్లించలేమని కుంటి సాకులు చెబుతున్నారన్నారు. ఒక నెల ఇంటి అద్దె, కిరణా, అప్పులకు, వడ్డెలు, పిల్లల స్కూల్ ఫీజులు కట్టకపోతే సంబంధించిన యాజమాన్యాలు మాపై ఒత్తిడి చేస్తున్నారని, అలాంటిది మూడు నెలలు జీతాలు బకాయిలు ఉంటే ఏం తిని బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని, సీఎఫ్ ఈఎస్ఐఐ సక్రమంగా చెల్లించి ప్లే షిప్ లు ఇవ్వాలని, ఆసుపత్రులలో పడకలకు తగ్గ సిబ్బందిని నియమించాలని, కార్మిక శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కి మొర పెట్టుకుంటే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లను పిలిపించి అడిగితే సమయం ఇవ్వండి రేపు పెంచుతాం మాపు పెంచుతామంటూ వాయిదా పద్ధతులలో తప్పించుకు తిరుగుతున్నారని. ప్రభుత్వం తక్షణమే కాంటాక్ట్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్మిక సమస్యలు ఈ నెల 16వ తేదీ లోపల పరిష్కారం కాకుంటే సమ్మె తప్పదని దీనికి అధికారులు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పార్వతి, సత్యవతి, సామేశ్వరరావు, లక్ష్మి,దుర్గా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్టు

నర్సీపట్నం అక్టోబర్, 08 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ శివారు ప్రాంతంలో గంజాయి తరలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు తెలిపారు. సర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మకు అందిన సమాచారం మేరకు చింతపల్లి రోడ్డులో మున్సిపాలిటీ శివారు ప్రాంతంలో ఉన్న సాధువులు పాక వద్ద చేపట్టిన దాడులలో 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒరిస్సాలో గంజాయి కొసుగోలు చేసి తమిళనాడుకు తరలిస్తున్న రశ్మి రంజన్ సాహు, బురిడీ గురుమూర్తి, ఆర్ముగం సురేష్ కుమార్, బాల సుబ్రహ్మణ్యన్ ముత్తు కుమార్ అనే నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజారావు తెలిపారు.

### శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులు



పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

పాడేరులో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని నవరాత్రులు సందర్భంగా మంగళవారం కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , డాక్టర్ తమర్బ నర్సింగరావు దంపతులు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సోషల్ మీడియా కో కన్వినర్ అల్లాడ నాగేష్, కొట్టగుల్లి నాగేంద్ర, ఆలయకమిటి చైర్మన్ రొబ్బి రాము తదితరులు పాల్గొని పూజలు చేసారు...

# కోటి బిల్వార్చన వాల్ పోస్టర్ల పంపిణీ

నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త



అయ్యప్ప శతకోటి బిల్వార్చన పూజ కోసం ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నామని కోటి బిల్వార్చన కమిటీ ప్రతినిధి వంటి గురుస్వామి చెప్పారు. వచ్చే నెల 4వ తేదీ న కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మినర్వా కాలేజ్ ఎదురుగా లక్ష దీపాల మధ్యలో అయ్యప్ప కోటి బిల్వార్చన పూజ జరుగుతుందని చెప్పారు. సోమవారం రాత్రి దేవవరం గ్రామంలో సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి దంపతులకు, పలువురు భవానీదీక్షాపరులు, గురుభవానీలకు కోటి బిల్వార్చన వాల్ పోస్టర్లను చంటి స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవానీ దీక్షాపరుల సంఘం తరపున చంటి గురుస్వామిని ఘనంగా సత్కరించారు. ఇందులో గురుభవానీలు దవరసింగి రాంబాబు, కె.సత్యనారాయణ, తదితరులున్నారు.

# దేవవరంలో దుర్గమ్మ అంబలం పూజ



నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో సోమవారం రాత్రి దుర్గాదేవి అంబలం పూజ ఘనంగా జరిగింది. సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబలం పూజకు పలు గ్రామాల నుంచి భవానీ దీక్షాపరులు హాజరయ్యారు. గురుభ వానీలు దవరసింగి రాంబాబు, కె.సత్యనారాయణ అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సూక్తం, దుర్గా సూక్తంతో పాటు గణపతి, శివ,పార్వతులు, దుర్గాదేవి అష్టోత్తర పూజలు చేశారు. దీక్షాపరులు చేసిన అమ్మవారి శరణుఘోష ఉర్రూతులూగించింది. ఉపమాక దుర్గాభవానీ సేవా సొసైటీ తరపున సర్పంచ్ దంపతులను ఘనంగా సత్కరించారు.

# ప్రత్యేక కుంకుమ పూజలు

పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో సామూహిక కుంకం పూజ, సహస్రావళి మరియు లలిత సహస్ర పారాయణం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక సామూహిక కుంకం పూజలను ఆలయ ప్రధాన అర్చకులు రామం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆధ్యాత్మిక సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఇజిఎస్ పనులు వేగవంతం చేయండి

## అక్టోబర్ 14 నుండి పల్లె పండుగ

### జాబ్ కార్డులు తొలగించడం పట్ల కలెక్టర్ సీరియస్ : ఎంపిడిఓ కు షోకాజ్ నోటీస్: సక్రమంగా హాజరు కానీసచివాలయం సిబ్బంది జీతాలు నిలుపుదల చేస్తాం: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అక్టోబర్ 14 నుంచి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించిన కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్ట్ 23వ తేదీ ఒకేరోజు జిల్లాలోని అన్ని పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో తీర్మానం చేసిన పనులను ప్రారంభించేందుకు, పల్లె పండుగ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభ0 కానుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా మొదలుపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు గాను రూ.275 కోట్లు వేజ్ కంపోనేంట్ కింద, మరో తూ. 185 కోట్లు మెటీరియల్ కంపోనేంట్ కింద ప్రతిపాదించడం జరిగిందన్నారు. అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వేజేస్ సర్దుబాటు చేయడం జరిగిందని, పెండింగ్ ఉన్న మరో రూ.7.65 కోట్లు త్వరలోనే విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగస్ట్ 23వ తేదీన పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమోదించిన పనులు ప్రారంభించాలని సూచించారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామసభల్లో తీసుకున్న అర్జీలు పరిష్కారం, తీర్మానాల అమలు చేయాలన్నారు. పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలు చేయాలని సూచించారు. పల్లె పండుగలో సీసీ రోడ్లు, తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సిటిజన్ నాలెడ్జ్ బోర్డులు అందరికీ తెలిసేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు.

**జాబ్ కార్డులు తొలగించడం పట్ల కలెక్టర్ సీరియస్ - ఎంపిడిఓ కు షోకాజ్ నోటీస్**

ఎన్ఆర్ఇజిఎస్ సమీక్షలో భాగంగా అతి తక్కువ పనులు చేపట్టిన చింతపల్లి మండలంలో తక్కువ జరగడానికి కారణాలపై సమీక్షలో అక్కడ ఒక పంచాయతీలో 1329 మంది జాబ్ కార్డులు కంప్యూటర్ నుండి తొలగించడం జరిగిందని తెలుసుకున్న కలెక్టర్ సీరియస్ అయ్యారు. పోలీస్ ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు దానిపై విచారణ పూర్తి కాలేదని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన లాగిన్ పాస్ వర్డులు ఇతరులకు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్త పరిచిన కలెక్టర్ సంబంధిత ఏమ్పిడిఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. ఏమ్పిడిఓ తప్పదం ఉంటె వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ సమీక్షలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు,ఆదేశాలు జారీ చేసారు.జిల్లాలో సుమారు పది లక్షల మంది ప్రజలు సంతలలో దొరికే వస్తువులు కొనుగోలు చేసి వాటితో చేసిన ఆహారం తింటున్నారని, అదేవిధంగా లక్ష పైగా విద్యార్థులు విద్యా సంస్థలలో తింటున్నారని, వారు తింటున్న ఆహారం ఎంతవరకు హైజీన్ గా ఉంటుందో పరిశీలించే వ్యవస్థ లేనందున సచివాలయాల సిబ్బందికి స్యాంపుల్స్ సేకరించి లేబ్ టెస్టింగ్ కు పంపేవిధంగా శిక్షణ ఇవ్వటానికి గల అవకాశాలను పరిశీలించాలని జేసిని ఆదేశించారు. గృహ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, పిఎంఎవై గ్రామీన్ కింద 17,111 గృహాలు మంజూరు కాగా కేవలం 33శాతం మాత్రమె గ్రౌండ్ కావడ0 పట్ల అసంతృప్తి వ్యక్త పరుస్తూ త్వరితగతిన గ్రౌండింగ్ చేయించాలని ఆదేశిచారు. అదేవిధంగా ఎన్టిఆర్ హౌసింగ్ కింద మంజూరైన 14,631 గృహాలకు వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. పిఎం జన్మన్ కింద ఇప్పటివరకు 25,363 గృహాలు మంజూరయ్యాయని, మరో 2,646 గృహాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రతి వారం హౌసింగ్ డే గా గుర్తించి జేసి, ఐటిడిఎల పిఒలు, ఏమ్పిడిఓలు గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని, అదేవిధంగా వారి పర్యటనలలో సచివాలయాలు కూడా సందర్శించాలని ఆదేశించారు. పలు సచివాలయాలలో సక్రమంగా సేవలు అందించడం లేదని మండిపడ్డారు. ప్రతి వారం సచివాలయాలను సమీక్షించి నివేదికలు అంది0చాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించి హాజరు కాని వారి వివరాలను ట్రజరీకి పంపించి జీతాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. సహకార శాఖ ద్వారా పైఎసి ల కంప్యూటరైజేషన్ కొరకు సచివాలయాలకు అనుగుణంగా నిర్మించిన చిన్న గోడౌన్లను వారికి కేటాయించాలని ఏమ్పిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, డ్వామ పిడి శివయ్య, డిపిఓ కొండల రావు, డివిజినల్ పిఒ కుమార్, హౌసింగ్ పిడి ఎన్. బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, మార్కెటింగ్ ఏడి రాకేశ్, ఆర్ అండ్ బి ఇఇ బాల సుందర బాబు, ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళకు న్యాయం చేసిన పట్టణ పోలీసులు

### నలుగురు ముద్దాయిలు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు. మూడు రోజుల్లో 9 తులాల బంగారు ఆభరణాల స్వాధీనం

అనకాపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త



ఆటోలో చోరీ కేసులో బాధితురాలకు పట్టణ పోలీసులు మూడురోజులలో న్యాయం చేసారు. మూడురోజులలో విచారణ జరిపి నలుగురు నిందితుల్ని అరెస్టు చేసి చోరీకు గురైన 9 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేశామని పట్టణ సిఐ టీవీ విజయకుమార్ అన్నారు. అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో మంగళవారం సాయంత్రం పత్రిక సమావేశం నిర్వహించి వివరాలను తెలియజేసారు. మునగపాక మండలం తిమ్మరాజు పేట గ్రామానికి చెందిన తిరునగిరి గోవిందమ్మ ఈ నెల 5 వ తేదిన మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో ఎక్కి స్వగ్రామం తిమ్మరాజుపేటకు వెళ్తున్నక్రమంలో నిర్మానుష్యంగా ఉన్నచోట ఆటోలోని ముగ్గురు ఆడవాళు ్ళ, ఆటో డ్రైవర్ కలిసి బలవంతంగా ఆమె ఒంటిమీద ఉన్న తొమ్మిది తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా మంగళవారం తుమ్మపాల శివారు మార్టూరు జంక్షన్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో ముద్దాయిలను అదుపులోకి తీసుకుని విచారణ చేసి చోరీకు గురైన 9 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసి రిమాండ్ కు తరలించామని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెంకటేశ్వరరావు, దిశా ఎస్ఐ రాములమ్మ, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన



నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన ప్రతినిధులు సభ్యులు అనిల్ గైక్వాడ్. అనిల్ నిమ్ బోత్కర్ లు న్యాయం పూడి గ్రామంలో విస్తృతంగా మంగళవారం పర్యటించారు. గ్రామానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులకు సర్పంచ్ రెడ్డి వరహాలు ఎంపీటీసీ అకేటి గోవిందరావు సారధ్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జి ఈవో ఆర్డీ మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు హారతి పట్టి స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను ఏ విధంగా జీవనోపాధి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. అనే అంశాలపై గ్రామ సంఘ సభ్యులు ని అడిగి తెలుసుకోవడం జరిగింది. కేంద్ర బృందం గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ అన్ని శాఖల వారి సమీక్షలు చేశారు. ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు అనిల్ గైక్వాడ్ ,అనిల్ నిమ్ బెత్కర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ సచిదేవి , అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డైజీ . శ్రీనివాస్, సత్యవేణి, ఏపిఎం శ్రీనివాసరావు . మహిళా సంఘ సభ్యులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తపాలా సేవలను విస్తృతం చేయండి



పాడేరు, అక్టోబర్, 08, ప్రభాతవార్త

తపాల శాఖ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పాడేరు డివిజన్ ఐపి వై.దిలీప్ అన్నారు. మంగళవారం జి. మాడుగుల మండల సబ్ డివిజన్ పరిధిలోని పనిచేస్తున్న 18 తపాలా శాఖ బ్రాంచీ పోస్టుమాస్టర్లు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను మీ గ్రామాల ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. పోస్టఫీసు పొదుపు థకాలు,గ్రామీణ తపాల భీమా,సుకన్య సమృద్ధి యోజన, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తపాలాశాఖ ప్రస్తుతం ఎన్నో రకాల సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదు. ఇప్పటి నుంచి ప్రతి ఒక్కరూ కిత భావంతో పనిచేసి పాడేరు డివిజన్ మంచిపేరు తీసుకుని రావాలని తపాలా శాఖ ఉద్యోగులకు కోరారు. ప్రతి నెల మీకు ఇచ్చే టార్గెట్లను పూర్తిచేయాలి బ్రాంచీ "స్టుమాస్టర్లుకు ఐపిపిబి లాగిన్ ఇవ్వడం జరిగింది. ఒక్కొక్కరికి ఐదు ఐపిపిబి, ఎస్బిపిఆర్ఎం పూర్తిచేయాలన్నారు. ఈ నెల 9వ తేదీన జాతీయ ఇండియన్ పోస్టల్ దినోత్సవం చెందున వారం రోజులుగా ఈ వారోత్సవాల్లో భాగంగా ఒక్కొక్క రోజు ఒక కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందన్నారు.. ప్రమాద బీమా పై విస్తృతంగా అవగాహన కల్పియి దీని గ్యాగ్ పాలసీలను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఓలు కిషోర్, రవికుమార్ 19 పంచాయతీల తపాలా ఖాశా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా పూజా కార్యక్రమం డాక్టర్ 'రంగనాథ్'కు సత్కారం



నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి హెట్రో సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం లో జరుగుతున్న దేవి పూజా కార్యక్రమంలో భాగంగా భిక్ష అన్న ప్రసాద కార్యక్రమం ఏడో రోజుకు చేరుకుంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భవానీ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేసిన నక్కపల్లి కి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రంగనాథ్, రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గొడుగుల బంగారాజు ,పోలినాటి వీరబాబు, వీసం సురేష్ తదితరులు ఘనంగా సత్కరించారు.

## నరసింహమూర్తి దంపతులను సత్కరించిన భవానీ భక్తులు..



నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో సోమవారం రాత్రి ఘనంగా అంబలం పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి ,రాఘవ కుమారి లను జాతీయ గురుభవానిల సంఘం సభ్యులు దవరసింగ్ రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## జిల్లాలో 'పల్లె పండగ' వారోత్సవాలకు ప్రణాళిక సిద్ధం

**రూ.29 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ పరిధిలో 322 పనులకు ప్రతిపాదనలు శి**
**-వీసీలో రాష్ట్ర డిప్యూటీ సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

విశాఖపట్టణం జిల్లాలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 'పల్లె పండగ' వారోత్సవాలను ప్రణాళికాయుతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రూ.29.04 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ మండలాల పరిధిలో 322 పనులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. లేబర్ బడ్జెట్ కూడా రూపొందించుకున్నామని దాని ప్రకారం పనులను చేపడతామని వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న పల్లె పండగ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి కార్యక్రమంలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపట్టదలచుకున్న పనుల గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు. గ్రామ సభల్లో గుర్తించిన పనులను నోటిఫై చేశామని, ఆ మేరకు గ్రామీణ మండలాల పరిధిలో 322 పనులను గుర్తించామని చెప్పారు. రూ.24.09 కోట్లతో చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.21.09 కోట్ల బడ్జెట్ అంచనాలను ఆన్ లైన్లో అప్‌లోడ్ చేశామని మిగిలిన వివరాలను త్వరితగతిన నివేదిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని స్థాయిల అధికారులకు పల్లె పండగ కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం సంక్రాంతి నాటికి అన్ని పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పనుల నిర్వహణకు సంబంధించి అవసరమైన మడిసరుకును, పరికరాలను సమకూర్చుకుంటున్నామని వివరించారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుకను పక్క జిల్లాల నుంచి తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాకు తూర్పుగోదావరి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల పరిధిలో 27 అదనపు రీచ్‌లు కేటాయించారని డిప్యూటీ సీఎంకు వివరించారు. వీసీలో జిల్లా కలెక్టర్‌తో పాటు జడ్పీ సీఈవో నారాయణమూర్తి, డీపీవో శ్రీనివాసరావు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతో అధిక లాభాలు



ఆనందపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త

రైతులు సమీకృత వ్యవసాయం చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చనివ్యవసాయ భీమిలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్ చెప్పారు. ఆనందపురం మండలంలోని పేకేరు, శిర్లపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు సమీకృత వ్యవసాయ విధానం పాటించడం వలన ఆరోగ్యవంతమైన పంటలను సాగు చేయొచ్చని తెలిపారు. వరి అనంతరం రెండో పంటగా కొత్త పోర్టిఫైడ్ రకం రాగి వంగడాలను నాటే పద్ధతిలో వేసుకోవడం వల్ల ఎకరానికి 15-18 క్వింటాళ్ళ దిగుబడిని పొందవచ్చని వివరించారు. వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులు వాడటం వలన నేలలోని చౌడుని నివారించు కోవచ్చునని చెప్పారు. వరినీ ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ యాజమాన్యం గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎన్ఎఫ్ఏ శ్రీనివాస చక్రవర్తి, బోని, వెల్లంకి అగ్రికల్చర్ అసిస్టెంట్లు దిలీప్, రమేష్ పాల్గొన్నారు.



## పెంచిన ధరలను తగ్గించాలని సిపిఎం ఆందోళన

ఆనందపురం అక్టోబర్ 8, ప్రభాతవార్త

పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాయకులు ఆనందపురంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రవ్వ నర్సింగరావు, నాగరాణి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ విద్యుత్తు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం తప్ప తగ్గించిన పాపాన పోలేదన్నారు మరో ప్రక్క చదువుకున్న వాళ్లకి ఉపాధి లేక అల్లాడుతుంటే ప్రభుత్వ రంగంలో కార్మికులని తగ్గించేయడంతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి పెరిగిన ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మరో వైపు విద్య, వైద్యం ఫీజులు కూడా పెరిగిపోయాయన్నారు. ఈ దశలో పెరిగిన ధరలు తగ్గించేందుకు జరిగే పోరాటాలలో ప్రజలు పాల్గొనాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముద్దాడ రాము, పల్లపెంట రాజు, ఓ.ప్రమీల, నారాయణమ్మ, శివ, రామకృష్ణ ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో కనకమహాలక్ష్మి దర్శనం



మాధవధార, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మాధవధార, సీతాన్నాగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దీంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయంనకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకుంటే ఆ అమ్మవారు సకల సౌభాగ్యాలు కలిగిస్తుందని ప్రతీతి.మరోవైపు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త సనపల కీర్తి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున్న సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సనపల కీర్తి మాట్లాడుతూ శరన్నవ రాత్రుల్లో నాల్గవ రోజు మహాలక్ష్మి దేవిగా దర్శనమిస్తున్నారని మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారిని ఎర్ర కమలాలతో కొలిస్తే సర్వశ్రేష్టం అని పండితులు చెబుతున్నారు.మరోవైపు గులాబీరంగు వర్ణంలోని వస్త్రాలను ధరించి అష్టలక్ష్మీ సోత్రం, కనకధారాస్తోత్రం పారాయణ చేసుకుంటే ఎంతో శుభప్రదం అని, భక్తులకు దేనికీ కొదవ ఉండదని కీర్తి అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేసినట్లు, ఆలయ ఆవరణలో తీర్థ ప్రసాదాలను ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం గ్రామస్తులు,మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని పూజలు నిర్వహించారు.



## అలరించిన సత్య హరిశ్చంద్ర పద్య నాటకం

మాధవధార, అక్టోబర్ 8, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ మరియు హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్య హరిశ్చంద్ర నాటకమును సీతారామ కళ్యాణమండపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి నాయకులు శ్యామల దీపిక, విశాఖ పోర్ట్ ట్రస్ట్ డా.రమణ మూర్తి, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ షిప్పింగ్ అసిస్టెంట్ పోలవరశెట్టి ఫ్రాన్సిస్ పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి సత్య హరిశ్చంద్ర పద్య నాటకం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా శ్యామల దీపిక మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇటువంటి సత్య హరిశ్చంద్ర పద్య నాటక ప్రదర్శన ద్వారా ప్రజల్లో మన సామాజిక విలువలు, సంస్కృతి, మానవతా విలువలు ఇప్ప టికీ కొనసాగుటకు దోహదపడుతున్నాయని కొనియాడారు. డా.రమణమూర్తి మాట్లాడుతూ ఇటువంటి సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజల్లో మంచి విలువలు పెంపొందించుటకు విశాఖ పోర్ట్ ట్రస్ట్ వారు తగిన ఆర్థిక ప్రోత్సాహపరుస్తున్నారని కళాకారులకు అభినందనలు తెలిపారు. అనేకమంది పోర్టు కళాకారులు సిని రంగంలో కూడా నటీనటులుగా రాణించారని కొనియాడారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు చౌదరి అప్పారావు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్ట్రస్ట్ చైర్మన్ అంగముత్తు పోర్టో ప్రస్తుతం కొనసాగుతున్న స్వచ్ఛత కార్యక్రమంలో పాటు ఇటువంటి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని, డిప్యూటీ చైర్మన్ దుబే,డాక్టర్ రమణమూర్తి, పలువురు విభాగాధిపతులు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు,పౌరాణిక నాటక ప్రదర్శించినటువంటి కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నేపు నారాయణరావు, జనరల్ సెక్రటరీ శివప్రకాశరావు, పోర్టు కళామందిర్ సభ్యులు, పోర్టు ఉద్యోగులు, పెన్షనర్స్,కళాకారులు పాల్గొన్నారు.



## రోగికి ఆర్థిక సాయం అందజేత

ఆనందపురం అక్టోబర్ 8, ప్రభాతవార్త

మండలంలో రేగానిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీవ్ర అనారోగ్యం పాలవగా మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ ఆర్థిక సాయం చేసి అదుకుంది. రేగానిగూడెం గ్రామానికి చెందిన రామన్న ప్రైవేటు ఫ్యాక్టరీలో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల ఆయనకు గుండె, కిడ్నీ సమస్య తలెత్తింది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆస్పత్రిలో జాయిన్ చేయగా మెరుగైన వైద్యం కోసం అధిక ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ను ఆశ్రయించగా రూ.50 వేల నగదును వారి కుటుంబ సభ్యులకు సాయంగా అందించారు.

## ఘనంగా అన్న సమారాధన



గాజువాక,అక్టోబర్ 8,ప్రభాతవార్త

కణితి కాలనీ, రజకుల వీధిలో శ్రీ రధాలమ్మా ఆర్.జే. యస్.యస్ యూత్ ఆధ్వర్యంలో 6వ రోజు మంగళవారం లక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. పూజలు అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని, వార్డు ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, వై.యస్.ఆర్.సీ.పీ కోమటి శ్రీనివాస రావు ప్రారంభించారు. శ్రీ దుర్గాదేవి కరుణా కటాక్షలతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వంద్రాసి వెంకటరావు, వంద్రాసి రమేష్, కోనేటి పారిపాల్లి, మడక నర్సింగరావు, వంద్రాసి సన్యాసిరావు, గంధవరపు మురళీ, దామరసింగు నాని, దామరసింగు మురళీ, నున్న నూకరాజు, ఆర్.జే.యస్.యస్ యూత్ కమిటీ సభ్యులు, భవానీలు, భక్తులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి
# ప్రధానికి వివరించా: చంద్రబాబు



న్యూఢిల్లీ అక్టోబర్, 08, ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు నిన్న వెళ్లిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. " స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చేలా చూడాలని కోరాం" అని చంద్రబాబు తెలిపారు.

**విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన**

"రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరాను. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించాను. డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతాయి. విశాఖ రైల్వే జోన్ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విశాఖ రైల్వే జోన్‌కు భూమి ఇవ్వలేక ఐదేళ్లు కాలయాపన చేశారు. మేం వచ్చాక విశాఖ రైల్వే జోన్‌కు భూమి కేటాయించాం. విశాఖ రైల్వే జోన్ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తారు. రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఫోర్ లైన్లు వేయాలని రైల్వే మంత్రిని కోరాను. అమరావతి నుంచి విజయవాడ రైల్వే లైను కోరాం. మచిలీపట్నం నుంచి రేపల్లెకు రైల్వే లైన్ కనెక్ట్ చేయాలని కోరాం. నరసాపురం- మచిలీపట్నం, రేపల్లె-బాపట్ల లైన్లు ఇవ్వాలని కోరాం.

**2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం కావొచ్చు!**

సౌత్‌ఇండియాలో నాలుగు ముఖ్యమైన నగరాలను (హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు) అనుసంధానం చేసేలా బుల్లెట్ రైలు నడపేలా చర్యలు తీసుకోవాలని కోరాం. ఈ నాలుగు ఎకానమిక్ హబ్‌లను కవర్ చేస్తూ బుల్లెట్ రైలు పెడితే ఆర్థికపరమైన కార్యలాపాలు మరింతగా పెరుగుతాయని చెప్పాం. ఆలోచిస్తామని చెప్పారు. 2027 నాటికి పనులు ప్రారంభం కావొచ్చు. నడికుడి- శ్రీకాళహస్తి, కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వే లైన్లు ఇవ్వాలని కోరాం. కొన్ని రైల్వే లైన్లకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరారు.. దానిపై చర్చిస్తాం. రాష్ట్రంలో రూ.75 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయి. ఐటీ లిటరసీ, డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరాం. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరాం. వచ్చే అవకాశం ఉంది. ఏఐ సాయంతో వచ్చే స్టార్టప్‌లను మరింత ప్రోత్సహిస్తాం. క్లౌడ్‌లో ఉన్న నాలెడ్జ్‌ను పూర్తిగా వినియోగించుకుంటాం.

**హైదరాబాద్-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రోడ్డు కోసం ప్రతిపాదన**

భోగాపురం విమానాశ్రయానికి వెళ్లే బీచ్ రోడ్డును విస్తరిస్తాం. విమానాశ్రయానికి హైవే, బీచ్‌రోడ్డు, మెట్రో ద్వారా రాకపోకలు సాగించే విధంగా అభివృద్ధి చేస్తాం. సివిల్ ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేసే యోచన ఉంది. హైదరాబాద్ నుంచి మచిలీపట్నంకు ఎక్స్‌ప్రెస్ రోడ్డు ప్రతిపాదించాం. కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు" అని చంద్రబాబు వివరించారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌పైనా చర్చించాం**

గిరిజన వర్సిటీని సాలూరులోనే కొనసాగిస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. దానిని మార్చే ఉద్దేశం లేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి కేంద్ర మంత్రి కుమారస్వామితో మాట్లాడానని, ఈ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపాలని కోరానని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్.. ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమన్న సంగతిని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతన అవసరం

**అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి**
**శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**
**కనులపండుగగా అఖండ దీపాదన**











విశాఖపట్నం, అక్టోబర్, 08, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. మంగళవారం రాత్రి మధురవాడ ,టైలర్స్ కోలనీలో వేంచేసి యున్న శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు .. దేవి శరన్నవరాత్రి మహొత్సవాలను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు ,లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కనుల పండుగగా అఖండ దీపారాధన నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సీపీ బాగ్చి ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం చేసే ఎలాంటి కార్యకలాపాలకైనా ఆలోచనలే ఆధారమన్నారు ..అవి మంచివైతే సత్సంకల్పాలకు శ్రీకారం చుడతాయన్నారు.. చెడువైతే దుర్మార్గాలను ప్రేరేపిస్తాయనీ, ఆలోచనలకు ఆధ్యాత్మికత తోడైతే.. అవి ఆత్మాన్వేషణ దిశగా మరలుతాయన్నారు.. అందుకే ప్రతీ ఒక్కరిలో భక్తి భావం పెంపొందాలన్నారు.. అమ్మవారి ఆశీస్సులు విశాఖ నగర ప్రజలు అందరిపై ఉండాలన్నారు. ఎంతో చక్కగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త మండలి సభ్యులను అభినందించారు .. అఖండ దీపారాధన కార్యక్రమానికి ముందుగా ఆయన దీపప్రజ్వలన గావించారు. అనంతరం భక్తులందరు ఆలయ ప్రాంగణంలో దేవత మూర్తి ప్రతిమలపై ఉంచిన దీపాలను వెలిగించారు .. అన్ని దీపాలు ఒక్కసారిగా వెలగడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దేదీప్యమానంగా ప్రకాశించింది .. అమ్మా పాహి ..జగదంబా పాహి అంటూ నామస్మరణలతో శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది .. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్తమండలి సభ్యులు బంగారు ప్రకాష్ ,బంగారు అశోక్ ,బంగారు ఝాన్సీ ,తెంటు మాధవి , తెంటు భరణ్ కుమార్ ,కౌశిక్ ,కార్తీక్ ,నవగాని శరత్ ,లక్ష్మణ్,సునీల్అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శివ దత్తత అభినందించిన "నాదెండ్ల మనోహర్"





నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్తు ప్రమాణస్వీకారం అనంతరం రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అభినందించారు. ముందుగా శివ దత్తు సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ సుధీర్ సమక్షంలో జరిగిన మొదటి సమావేశంలో పాల్గొన్నారు.

## 17న శ్రీఎరుకమాంబ అమ్మవారి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



దొండపర్తిలో శ్రీఎరుకుమాంబ అమ్మవారి దేవస్దానం వార్షికోత్స వ వేడుకలు ఈనెల 17వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్దానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టివి రమాబాయి చెప్పారు. ఆరోజు ఉదయం 6గంటలనుంచి విఘ్నేశ్వర పూజ, శ్రీఅమ్మవారికి ప్రాత:కాల అర్చనలు శ్రీలక్ష్మీగణపతి హోమం అన్నకుంబరాశి పూజ మధ్యాహ్నాం 12గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి, 27వ వార్డు కార్పరేటర్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గొలగాని వీరారావు హాజరువుతున్నట్లు తెలిపారు. ఈవేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీఅమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

# తృటిలో తప్పని ప్రమాదం..

## ప్రయాణికులు సురక్షితం...





నక్కపల్లి, అక్టోబర్, 08, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్ద ప్రమాదం తప్పింది కాకినాడ నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న లగ్జరీ బస్సు కు ముందు వెళ్తున్న లారీ కి అడ్డుగా గేది రావడంతో లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుకనోస్తున్న లగ్జరీ బస్సు డ్రైవర్ కనకేశ్వరరావు చాకచక్యంగా వ్యవహరించడంతో వెనుక స్వల్పంగా ఢీకొట్టారు ఆ సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. లగ్జరీ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో పద్మ నాగలక్ష్మి పాసింజర్లకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద విషయాలు తెలుసుకున్న సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు హైవే పెట్రోలింగ్ సిబ్బంది చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు వెళ్లే ఏర్పాటు చేశారు బస్సు డ్రైవర్ వ్యవహరించిన తిరును బట్టి సురక్షితంగా ప్రయాణికులు బయటపడి ఊపిరి పీల్చుకున్నారు.

# మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు



విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు,షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సి నవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...

రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్కులు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చు. తొలిసారి సందర్శించే వారికి ఫ్రీ రైడ్ కూడా ఉంటుంది. బీచ్ దృశ్యాలను చూస్తూ రాత్రి బస చేయాలనుకునే పర్యాటకుల కోసం బీచ్ రోడ్డులో అనెక హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.

### అందాలకు నిలయం ... రుషికొండ బీచ్....

ఆర్.కె.బీచ్ నుంచి 11.5 కి.మీ. దూరంలో రుషికొండ బీచ్ ఉంటుంది. నగరానికి కాస్త దూరంగా పచ్చదనం మధ్య లేతనీలి రంగులో కనిపించే ఈ బీచ్ దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. పారా గ్లైడింగ్ స్పీడ్ బోట్ రైడింగ్‌తో పాటు అనేక వాటర్ స్పోర్ట్స్ ఇక్కడ టూరిస్టులకు అందుబాటులో ఉంటాయి. స్నేహితులు లేదా ఫ్యామిలీతో కలిసి ఇక్కడ సరదాగా సమయాన్ని గడపవచ్చు. విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. టూరిస్టులు బస చేసేందుకు వీలుగా అనేక కాటేజీలు, హోటళ్లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం వేళ రుషికొండలో ప్రకృతి దృశ్యాలు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.

### యారాడ బీచ్... యమ అదుర్స్...

ఆర్.కె.బీచ్ నుంచి 22 కి.మీ దూరంలో యారాడ బీచ్ ఉంటుంది. విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులు తప్పక చూడవల్సి న బీచ్‌లలో ఇది ఒకటి. విశాఖ నుంచి యారాడ మధ్య ప్రయాణం పర్యాటకులకు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే యారాడ కొండ ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఈ ఘాట్ రోడ్డు ప్రయాణం, అక్కడి నుంచి కనిపించే సాగర తీర దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులకు నచ్చిన ఆహార పదార్థాలు చాలా తక్కువగా లభిస్తాయి. కాబట్టి కావాల్సి న స్నాక్స్, భోజనం మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లడం మంచిది. మీ ప్రియమైన వారితో ఏకాంతంగా గడిపేందుకు యారాడ ఎన్నో సుందర దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

### భీమిలీ బీచ్ అంటే నే బే ఆఫ్ బెంగాల్...

ఆర్.కె.బీచ్ నుంచి భీమిలీ బీచ్ రోడ్డు గుండా 27. కి.మీ ప్రయాణించి ఇక్కడికి చేరుకోవాలి. బే ఆఫ్ బెంగాల్‌లో గొస్తనీ నది కలిసే దృశ్యాలు భీమునిపట్నం బీచ్‌లో పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటాయి. చారిత్రక నేపథ్యంలో ఉన్న భీమిలీలో ఎన్నో పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. 17వ శతాబ్ధం నాటి కోటలు, సమాధులు డచ్ కాలం నాటి వైభవాన్ని కళ్లకు కడతాయి. ఇక్కడి పావురాల కొండపై బౌద్ధమత ఆనవాళ్లతో పాటు లైట్ హౌస్ సందర్శన ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. మత్స్యకారుల జీవన విధానాన్ని అతి దగ్గరగా ఇక్కడ చూడవచ్చు.

### షూటింగ్‌లకు నిలయం ... గంగవరం బీచ్ ...

ఆర్.కె.బీచ్ నుంచి గాజువాక వయా సింథియా మార్గంలో 28 కి.మీ దూరంలో గంగవరం బీచ్ ఉంటుంది. దీనికి సమీపంలో ఉండే పోర్టు ప్రాంతం నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. దర్శకులు, టీవీ సీరియళ్లు, సినిమా షూటింగ్‌లకు గంగవరం బీచ్‌కు ప్రాధాన్యత ఇస్తుంటారు. ఆకట్టుకునే ప్రకృతి దృశ్యాలు, కొబ్బరి చెట్లు, తాటిచెట్లు, మధ్య స్నేహితులతో కలిసి సరదాగా ఇక్కడ సమయాన్ని గడపవచ్చు. ఈత కొట్టేందుకు ఈ ప్రాంతం అంత అనువుగా ఉండదు. కాబట్టి తీర ప్రాంతంలో సముద్రపు అలలను చూస్తూ ఆట పాటలతో కాలక్షేపం చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వండి. ఇక్కడి వాతావరణాన్ని టూరిస్టులు తప్పక ఇష్టపడతారు.

### లాసన్స్ బే బీచ్... సర్ఫింగ్‌కు అనువైన బీచ్

ప్రసిద్ధి రామకృష్ణ బీచ్ యొక్క విస్తరణగా లాసన్స్‌బే బీచ్ పరిగణించబడుతుంది. ఇది పచ్చదనంతో పాటు తెల్లని ఇసుక తెన్నెలతో నిర్మలంగా, ప్రశాంతంగాకనిపిస్తుంది. ఏకాంత సమయాన్ని గడపాలనుకునే టూరిస్టులకు ఇది సరైన ఎంపిక. ఈ అందమైన సముద్ర తీరపు జలాలు ఎంతో స్పష్టంగా ఉంటాయి. వైజాగ్‌లోని ఉత్తమమైన బీచ్‌లలో ఒకటిగా లాసన్స్‌బే బీచ్‌ను పరిగణిస్తారు. స్విమ్మింగ్, సన్‌బాత్, సర్ఫింగ్‌లను ఇది ఎంతో అనువైనది.



## ప్రజల కష్టాలు తీర్చుటకు ప్రజా దర్బార్



రామభద్రపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని ఎంపిడిఒ కార్యాల యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్ర మంలో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తమ నియోజకవర్గంలో ఇది రెండవ ప్రజాదర్బార్ కార్యక్రమాని, ఇందులో వివిధ శాఖలకు సంబందించిన సుమారు 130 వినతులను ప్రజలు ఇచ్చారని, విటిన్నింటినీ ఒక వెబ్‌సైట్‌లో పొందుపరిచే విధంగా ఏర్పాట్లు చేస్తామని వీలైతే పరిష్కారం అయిన వాటి వివరాలు కూడా తెలిపేలా చూస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజల తమ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారు. వాటిని ఖచ్చితంగా పరిష్కరించే విధంగా చూస్తానని వారికి మాట ఇచ్చినట్లు తెలిపారు. అలాగే సంబందిత శాఖాధికారులకు కూడా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, టిడిపి జిల్లా ఉపాధ్యఓఉడు మడక తిరుపతిరావు, టిడిపి మండల అధ్యక్షుడు కరణం విజయ బాస్కరరావు, ముచ్చర్లవలస సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు కనిమెరకల శంకరరావు, విజయనగరం పార్లమెంటు బిసీ సెల్ ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు, టిడిపి నాయకులు, ఎమ్మార్వో, ఎంపిడిఒ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం విత్తన కంపెనీలు చెల్లించాల్సిందే



మక్కువ, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని నంద గిరిజన గ్రామంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులకు విత్తన కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.రాబర్ట్‌పాల్ విత్తన కంపెనీలకు ఆదేశించారు. వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్ మంగళవారం క్షేత్రస్థాయిలో పంట పొలాలకు పరిశీలనకు వచ్చేటప్పుడు రాస్త కుంటుబాయ్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్ర వేత్త అగ్రోణమిస్ట్ స్రవంతి, సాలూరు ఏడిఏ ఎం.మధుసూధనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు కంపెనీలు సిఎంజంట, అడ్వాంట, గంగా కావేవి, పయనీర్ కంపెనీ ప్రతినిధులను వ్యవసాయ అధికారులు పిలిపించి రైతులు సమక్షంలో వారితో మాట్లాడారు. విత్తన కంపెనీలు నష్ట పరిహారాన్ని ఒక్కో ఎకరానికి 12 బస్తాలు చొప్పున ప్రస్తుతం రేటు ప్రకారం తప్పనిసరిగా చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. లేనిచో విత్తన చట్టం ప్రకారం ఆయా కంపెనీలు పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, విత్తనాలను ఈ ప్రాంతంలో విక్రయించకుండా బ్యాన్ కూడా చేస్తామని హెచ్చరించారు. మండల కేంద్రంలో గల ముగ్గురు దుకాణదారులు కూడా క్షేత్రస్థాయికి పిలిపించి విత్తనాలు కొన్న, ఎరువులు కొన్న రైతులందరికీ తప్పనిసరిగా రశీదు ఇవ్వాల్సిందేనని రశీదుపై రైతు సంతకం తప్పనిసరగా తీసుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని దుకాణదారులకు జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.శ్రీనివాసరావు, బీహెచ్ఎ పి.వేణు పాల్గొన్నారు.

## పంచదార పరిశ్రమ మరి తెరిపించలేరా?

- ఉమ్మడి జిల్లా చెరుకు పంట 422977 హెక్టార్లులో
- ఎన్‌సిఎస్ సంస్థ దివాల తీయడంతో పరిశ్రమ మూత
- చెరుకు రైతులు ప్రత్యమ్నాయ పంటలపై వైపు చూపు



బొబ్బిలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : ధశాబ్ధాలు నుంచి ఈప్రాంత చెరుకు రైతులు అక్రందన విన్న నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వాలు మారినా చెరకు రైతులు గోడువిన్న నాదుడే లేడన్న విషయం విధితమే బొబ్బిలి ఎమ్మెల్యే ఇర్‌విఎస్‌కెకె రంగారావు స్వతహాగా వ్యవసాయాభిమాని, నిత్య కృషివలుడు, ఈ ప్రాంత రైతులు బాదలు తెలిసనవారు కావడంతో మూతపడిన పరిశ్రమ తెరిచేయందుకు న్యాయ పరమైన సంప్రదింపులు జరిపి చెరకు రైతులకు తీపికబురు అందించ తారని పలువురు కోరుచున్నారు. మూడు జిల్లాలో సీతానరం లచ్చయపేట, 4900 కెపాసీటి సామద్యం కలది,సంకిలి 5000 కెపాసీటి సామద్యం కలది, భీమసింగ్ 1250 కెపాసీటి కలది ఉన్నాయి. ఎన్‌సిఎస్ పరిశ్రమ రైతులకు బకాయి పడడంతో కోర్టుపరిదిలోకి వెళ్ళి మూతపడ్డాది.ఇటీవల భీమ్‌సింగ్‌కూడా మూతపడ్డాది. శ్రీకాకుళం జిల్లాలో సంకిలి పరిశ్ర ఒక్కటే 5000 టన్నులు సామద్యంతో నడుస్తుంది. 2023-24 సంవత్సరంలో ఎన్‌సిఎస్ సుగర్స్‌లిమిటెడ్ ,5952.49 చెరకు విస్తీర్ణం ఉంది. చెరకు ఉత్పత్తి 42,977 మెట్రిక్‌ట్నులు అవుతుంది.ఎన్‌సిఎస్ పరిశ్రమ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ పరిదిలో ఉంది. గత నెల 14న కంపెనీ తెరుచటకు బిడ్స్ ఎన్‌సిఎల్‌టి వారు ప్రకటించారు. 14 అనివార్య కార్యలవలన బిడ్స్ తెరవలేదు. ఆక్టోబర్ నెలాఖరుకు వాయిదా వేసారు. ప్రత్యక్షంగా 300 మంది, పరోక్షంగా 5వందల మంది పని చేసేవారు. ఈపరిశ్రమలు తెరిపిస్తే 10 వేలమందికి ఉపాధితో పాటు, ప్రాంత చెరుకు రైతులకు తీపికబురు అందుతుందని వేయ కళ్ళుతో ఎదురు చూస్తున్నారు. ఈ విషయంపై సుగర్‌కేన్ ఉపకమీషనర్‌ను అడుగా ఎన్‌సిఎస్ పరిశ్రమ ఎన్‌సిఎల్‌టి పరిధిలో ఉంది. దానిద్వారా ఇటీవల ప్రకటించారు. ఆ సక్షిఉన్నవారు బిడ్స్‌వేస్తే ఎన్‌సిఎస్‌కి పుఃనప్రారంభమవుతాదని ఆశాభావం వ్యక్తం చేసారు.

## జిల్లా సంచాలకులు సందీప్‌ను కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : జిల్లాకు నూతనంగా నియమితులైన జల యాజమాన్య పథకం సంచాలకులు ఇ.సందీప్‌ను జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఆయనతో కోళ్ల చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక క్యాదర్శి కోళ్ళ రాంప్రసాద్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కారు, ఆటో ఢీ.. నలుగురికి గాయాలు

దత్తిరాజేరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని ఎస్.బూర్జివలస పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో కె.కృష్ణాపురం జంక్షన్ వద్ద కారు ఆటోను ఢీ కొని నలుగురికి గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కె.కృష్ణాపురం నుంచి రామభద్రపురం ఆటో మీద వెళ్ళి తిరిగి వస్తుండగా జంక్షన్ దాటుతుండగా రామభ్ర దపురం నుంచి విజయనగరం వెళుతున్న కారు ఆటోని ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న సుమల సత్యవతి, సావు వరాలమ్మ రాము నలుగురికి తీవ్ర గాయాలు తగలడంతో 108కి ఫోన్ చేయడంతో సంఘటన స్థలానికి చేరుకుని గాయాలైన వ్యక్తులను గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ఎస్.బూర్జివలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బైఫర్‌కేషన్ కన్నా ముందు రేషనలైజేషన్ చేయాలి

- జేసీని కోరిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు



నెల్లిమర్ల,అక్టోబరు 8 ప్రభాతవార్త : జివో నం.35ను అనుసరించి ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జిఓ నం.10 ప్రకారం రేషన్‌కార్డులు బైఫర్‌కేషన్ కంటే ముందే రేషనలైజేషన్ చేసి డీలర్ వైబులిటీకి తగ్గట్టుగా రేషన్ కార్డులను కేటాయించాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, గౌరవ అద్యక్షుడు సముద్రపు రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్‌ను మంగళవారం కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ విషయాలను రామారావు నెల్లిమర్లలో విలేకర్లకు వివరించారు. జిల్లాలో కార్పొరేషన్,మునిసిపాలిటీ, రూరల్ గ్రామాల్లో చాలా రేషన్ దుకాణాలకు కనీస స్థాయిలో కూడా రేషన్ కార్డులు లేని పరిస్థితి ఉందని అన్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జిఓల ప్రకారం అధికంగా కార్డులు ఉన్న డిపోల పరిధిలో కార్డులను విభజించి కొత్త డిపోలను ప్రారంభించే ముందు, కనీస స్థాయిలో కూడా కార్డులు లేని రేషన్ డిపోలకు కార్డులను సర్దుబాటు (రేషనలైజేషన్) చేయాలని వారు డిమాండ్ చేశారు. సచివాలయాల వారీగా కార్డులను ఫిజికల్‌గా ఎన్యూమరేషన్‌చేసి సింగిల్ మెంబర్ కార్డులు, మేగ్రేషన్‌కార్డుల గుర్తించి వాటిని మ్యాపింగ్ జాబితా నుంచి తప్పించిన తర్వాత పునర్ మ్యాపింగ్ చేసి నిబంధనేల ప్రకారం కార్డులు అన్ని దుకాణాలకు కేటాయించి న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్‌ను కోరినట్లు రామారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జగ్గయ్యశెట్టి, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుల ప్రమేయంతోనే పంచాయతీల అభివృద్ధి



మక్కువ, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీలలో అభివృద్ది సంక్షేమం కోసం జరిగే గ్రామ సభలలో ప్రతి ఒక్క సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుమెంబర్లు హాజరు కావాలని ఎంపిడివో డిడి స్వరూపరాణి అన్నారు. పంచాయతీల అభి వృద్ధిలో బాగస్వామ్యం తప్పకుండా సభ్యులకు ఉండాలని ఇవోపిఆర్‌డి దేవకుమార్ సూచించారు. గ్రా పంచాయతీకి సంబందించి న్యాయపరమైన అంశాలైన, గ్రామ పంచాయతీ ఆస్తుల పరిరక్షణపైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుద్ధ్యం, తాగునీరు, కనీస మౌళిక సదుపాయాలపై సభ్యులకు శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21 పంచాయతీలకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు.

## విజయనగరం ఉత్సవాలు పరిశీలించిన మంత్రి



విజయనగరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి : విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడింప జేసేలా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మన వైభవాన్ని దశ దిశలా చాటేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి మంత్రి ఉత్సవ వేదికలను మంగళ వారం పరిశీలించారు. ముందుగా విజ్జిస్టేడియంను సందర్శించారు. నూతనంగా నిర్మితమైన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను పరిశీలించి, ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం కోసం 160 కె.వి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కేటింగ్ ట్రాక్‌ను, వాలీబాల్ కోర్టును, పోటీలు నిర్వహించే క్రీడామైదానాన్ని క్రికెట్ స్టేడియంను పరిశీలించారు. ఫ్లడ్ లైట్లు, నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. కోట వెనుక బాగంలో జరుగుతున్న సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. అక్కడ లేజర్ షో ద్వారా విజయనగరం చరిత్రను వివరించనున్నట్లు ఎమ్మెల్యే అదితి తెలిపారు. ఆ ప్రాంతాన్ని అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఎపిఈపిడిసిఎల్ ఎస్‌ఈ లక్ష్మణరావు, డిఆర్‌డిఎ పిడి కల్యాణచక్రవర్తి, ఏపిడి సావిత్రి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ముగిసిన ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలు

- 16 అంశాలపై తీర్మానాలు ఆమోదం




నెల్లిమర్ల,అక్టోబరు 8 ప్రభాతవార్త : ఇక్కడి పూల్‌బాగ్ రోడ్డులోని జె కన్వెన్షన్ హాలులో గత మూడు రోజుల పాటు జరిగిన ఎపిటిఎఫ్ (1938) 80 వసంతాలు వేడుకలు, 20వ విద్యావైజ్ఞానిక రాష్ట్ర మహా సభలు మంగళవారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. మూడో రోజు మంగళవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా సంఘం రాష్ట్ర అద్యక్షుడు జి.హృదయరాజు అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి ప్రవేశ పెట్టిన విధాన పత్రంలోని అంశాలపై సమగ్రంగా చర్చించి 16 అంశాలపై తీర్మానాలు చేసి ఆమోదించారు. ఈ తీర్మానాల పత్రాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హృదయరాజు,చిరంజీవి తెలిపారు. ఆమోదించిన తీర్మానాలు వివరాలు ఇలా ఉన్నాయి. "ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలి. సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ రద్దు చేయాలి, పాత పింఛను విధానాన్ని మాత్రమే అమలు చేయాలి. జిఓ నం. 117,84,85 జిఓలు రద్దు చేయాలి. ఇంగ్లీషు మీడియంతోపాటుతెలుగు మీడియం, ప్రజల మాతృ భాషలో విద్యా విధానంలో కొన సాగాలు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, సోషల్ పాఠ్యపుస్తకాలల్లో సిలబస్ తగ్గించాలి. స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్స్‌గా పదోన్నతి కల్పించాలి. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలలోనికి మార్చాలి. ప్రపంచ శాంతికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి, వ్యవసాయ రాంగాన్ని ప్రధానంగా అభివృద్ధి చేయాలి. "తదితర డిమాండ్లపై మహాసభల్లో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు,చీఫ్ ప్యాట్రన్ కె.సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ ప్రగతి సంపాదకుడు జి.సత్య నారాయణ, ఎఐఎఫ్ఇఎ జాతీయఉపాధ్యక్షుడు వై.సత్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు, రాష్ట్ర సభ్ కమిటి సభ్యులు, 26జిల్లాలకు చెందిన నాయకులు, రాష్ట్ర కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 78 గ్రాముల నల్లదమందు సీజ్.. వ్యక్తి అరెస్టు



రామభద్రపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలంలో హెడ్‌క్వార్టర్‌లో రాజస్థాన్ దాబా నడుపుతున్న వ్యక్తి అక్రమంగా నల్లమందు అమ్ము తున్నట్లు సమాచారం అందుకు సిఐ నారాయణరావు ఎస్ఐ వి.ప్రసాద్‌రావు వల పన్ని పట్టుకున్నారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం నల్లమందు అమ్ముతున్న వ్యక్తి పేరు రాజేష్ చౌదరి గుర్ల గ్రామం మండలం బర్మ జిల్లా రాజస్థాన్ రాష్ట్రం ఈ వ్యక్తి రాజస్థాన్ నుంచి నల్లమందు తీసుకొని వచ్చి దాబాకు వచ్చిన డ్రైవర్‌లకు అమ్ముతున్నాడు. ఇది గమనించిన సిఐ నారాయణరావు ఎస్.ఐ ప్రసాదరావు వ్యక్తిని అరెస్టు చేసి సీజ్ చేసి సాలూరు కోర్టుకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం కుదేలవుతోంది..!



విజయనగరం, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి : పరిపాలనలో కూటమి ప్రభుత్వం కుదేలవుతోం దని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) విమర్శించారు. సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కూటమి సర్కార్ ప్లాన్ చేస్తోందని ఆయన ఆరోపించారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రి కేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలనను దుయ్యబట్టారు. గతంలో అనేక విపత్కర పరిస్థితుల్లో వలంటీర్, సచివాలయ వ్యవస్థలు అండగా నిలిచాయన్నారు. అలాంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య సచివాలయ సిబ్బందిని దర్భాషలాడుతున్నారని చిన్న శ్రీను ఆరోపించారు. ఉద్యోగులు అనారోగ్యంతో ఉన్నా వదలడం లేదని, మహిళా ఉద్యోగులను వేధిస్తున్నారని కూడా ఆరోపించారు. ఇటీవల ఉద్యోగులను ఇష్టారాజ్యంగా బదిలీ చేశారని, బదిలీల పేరుతో ఉద్యోగులను వేధించారని దుయ్యబట్టారు. ఉద్యోగులను అన్యాయంగా జిల్లాలు దాటించి మరీ బదిలీ చేశారని ఆరోపించారు. సచివాలయ సిబ్బందికి అన్యాయం జరిగితే పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురైతే వారికి వైసీపీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధికి సహకరించాలి



గరుగుబిల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : పంచాయతీల అభివృద్ధికి ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు సహకరించాలని ఈవోపిఆర్‌డి ఎల.గోపాలరావు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉప సర్పంచ్‌లు, వార్డుమెంబర్లుకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ఆయనతో పాటు ఎంపిపి రామారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు



గరివిడి, అక్టోబర్ 8, ప్రభాతవార్త : మండలంలోని కోనూరులో గల దుర్గ లక్ష్మీబంగారమ్మ ఆలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మహిళలు భక్తి శ్రద్దలతో కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్ద సంక్యలో మహిళలు పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పండితులు మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వనంలా తయారైంది. భక్తులు భక్తి ప్రపత్తులతో పులకించి పోయారు. అనంతరం జరిగిన అన్న సమారాధనలో అనేక మంది భక్తులు, ప్రజానీకం పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి : ఎక్సైజ్ సిఐ



సాలూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త : గత ప్రభుత్వం మదం పాలసీ రద్దు చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం కొత్త మదం పాలసీ విధానంలో ప్రైవేటు మద్యం దుకాణాలు కోసం ఎక్సైజ్‌లో దరఖాస్తులు కోరగా అనూహ్య స్పందన లభించింది. ఆ వివరాలు సాలూరు పట్టణ ఎక్సైజ్ సిఐ దాస్ స్థానిక విఏలకర్లకు తెలిపారు. మంగళవారం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం సాలూరు సర్కిల్‌లో 13 ప్రైవేటు వైన్ షాపులకు గాను, ఇప్పటి వరకు సుమారు 150 దరఖాస్తులు వచ్చాయని అంతేకాకుండా ఇంకా తొమ్మిత్‌తో తేదీ వరకు టైం ఉంది కాబట్టి ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే 11వ తేదీన లాటరీ ద్వారా ప్రైవేటు మద్యం దుఖాణాలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## రైతులు అపరాల సాగుకు ఆసక్తి కనబరచాలి



పాచిపెంట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : ఉలవపంట వేసుకుంటే మంచి దిగుబడులు పొంద వచ్చని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం గొట్టురు, గరిసిగుడ్డి పరిధి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో కూడా జల్లులు కురిసే అవకాశం ఉందని ఆ కాస్త భూమిలో ఉన్న తేమ సద్వినియోగం చేసుకుని గిరిజన పోడులలో ఉలవ పంట వేసుకుంటే మంచి దిగుబడులు సాదించవచ్చని పోషక విలువలు పుష్కలంగా ఉంటాయని తెలిపారు. వ్యవసాయ కూలీలు దొరికిన చోట ఎట్టి పరిస్థితుల్లో కలుపు మందు వాడకూడదని కలుపు మందు వాడటం వలన కలుపు నశిస్తుంది. కానీ భూమి ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా పంట ఆరోగ్యం కూడా దెబ్బతిని ఎంతో కొంత మేర దిగుబడులు తగ్గుతాయని కాబట్టి గ్రామాలలో సమిష్టి వ్యవసాయ పద్దతులు వల్ల వ్యవసాయ కూలీల కొరత ఉండదు కాబట్టి కలుపు మందులను విడిచి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు భారతి, కిరణ్, ప్రకృతి సేద్య ఎల్ వన్ తిరపతినాయుడు, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## సిరిమాను సంబరానికి పటిష్ట బందోబస్తు

### డీఐజీ గోపీనాథ్ జట్టి



విజయనగరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి : నగరంలో ఈ నెల 13న జరిగే విజయనగరం ఉత్సవాలు 14,15 తేదీల్లో జరగనున్న శ్రీశ్రీశ్రీ పైడితల్లిమ్మ తొలేళ్ల, సిరిమానోత్సవానికి చేపట్టే భద్రత బందోబస్తు ఏర్పాట్లను విశాఖ రేంజ్ డిఐజి గోపినాద్ జట్టి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం ఉత్సవాలు, శ్రీపైడితల్లెమ్మ సిరిమానోత్సవానికి ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఉత్సవాలు, పండుగ రోజుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని భద్రత చర్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సిరిమానోత్సవం రోజున పెద్ద సంఖ్యలో ప్రజలు సిరిమా నోత్సవంను తిలకించేందుకు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి తొక్కిసలాటలు, జేబుదొంగతనాలు, చైన్‌స్నాచింగ్స్ జరగకుండా చూడాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా క్రైం బృందాలను ఏర్పాటు చేయాలని ఈవ్ టీజింగ్‌లు జరగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పండుగ రోజు దర్శనాలకు వచ్చే వృద్దులు, దివ్యాంగులు, గర్బిణీలకు సేవలందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బందితో సేవాదళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వదంతులు సృష్టించే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సహయం అందించేందుకు ముఖ్య కూడళ్లలో ప్రత్యేకంగా మైకులు, లౌడ్‌స్పీకర్లను ఏర్పాటు చేసి, అవసరమైన సమాచారాన్ని వారికి అందించాలన్నారు. ఉత్సవాల్లో బాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాల్లోకి 80 శాతం వరకే ప్రజలను అనుమతించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సిరిమాను ఇతర రథాలు తిరిగే ప్రాంతాల్లోకి భక్తులు రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలని, సిరిమాను తిరిగే సమయంలో ప్రజల రద్దీతో, వత్తిడి ఎక్కువగా ఉంటుందని గుర్తించిన ఏనిమిది ప్రాంతాల్లో ఐరన్ బారికేడ్లతో పాటు, తొక్కిసలాటలు జరగకుండా బాక్సులను ఏర్పాటు చేయాలని అధికారులను డిఐజి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, సిఐలుఎ ఎవి లీలారావు పాల్గొన్నారు.

## అదితి ప్రజా దర్బార్..!



విజయనగరం, అక్టోబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మంగళ వారం 16వ డివిజన్ నుంచి 30వ డివిజన్‌ల పరిధిలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ దర్బార్‌లో ఆ యా ప్రాంతాల పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వారి వారి సమస్యలను ఎమ్మెల్యే అదితికి విన్నవించారు. ఈ సందర్భంగా అదితి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన వినతుల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## 14 నుంచి అన్ని గ్రామాల్లో పల్లె పండుగ



పార్వతీపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : గ్రామాల్లో అబివృద్ధి పనుల కోసం తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంపై మంగళవారం డిప్యూటీ సీఎం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి కలెక్టర కార్యాలయం వీసీలు నుంచి జిల్లా కలెక్టర్.ఎ.శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ జిల్లా కలెక్టర్లను కోరారు. ఆగస్టు 23వ తేదీన జరిగిన గ్రామ సభలో తీర్మానించిన అన్ని పనులను శంకుస్థాపనలు చేసి, పనులు పూర్తి చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. పల్లె పండుగ షెడ్యూల్ గురించి ప్రజాప్రతినిధులు ముందుగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రూ.60 కోట్లతో 313 పనులను పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్దం చేసినట్లు ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. సిసి రోడ్లకు అవసరైన ఇసుక జిల్లాలో ఉందని, రహదారి పనులను వచ్చే ఏడాది జనవరి మాసాంతంలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో డుమా, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గూడెపువలస, కోటిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది



బాడంగి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని గూడెపువలస, కోటిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారి కె.శిరీష నిర్వహించారు. క్షేత్ర పరిశీలనలో భాగంగా వరి పంట పరిశీలించి చీడపీడల యాజమాన్యం మీద అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఆకు ముడత గమనించడం జరిగింది. దానికి కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీడర్ నీటికి పిచికారి చేయాల్సిందిగా సూచించారు. అలాగే పాముపొడతెగులుకి హెక్సకోనెజాల్ 2ఎంఎల్ ఒక లీటరు నీటికి పిచికారి చేస్తే నివారించవచ్చని తెలిపారు. సుడి దోమ నివారణకి అసిఫేట్ 1.5 జీఎం లీడర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జిల్లేడు ద్రావణం తయారీ పద్ధతిని చేసి చూపించడం జరిగింది. పోటాష్ ఎరువు ప్రత్నామ్నాయంగా జిల్లేడు ద్రావణం ఉపయోగించుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటిసి గ్రామ పెద్దలు, విహెచ్ఎలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి



తెర్లాం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : పని అడిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని ఎంపిడిఒ రేగు రాంబాబు ఆదేశించారు. మంగళవారం ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సుస్థిర ఆస్తులు ఏర్పాటు చేయాలని రోడ్లకు ఇరువైపులా చెరువుల గట్లపై మొక్కలు నాటాలని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి 2025- 26 అవసరమైన లేబర్ బడ్జెట్‌కు పనులను, గుర్తింపు కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో కోట సుశీల, సాంకేతిక సహయకులు క్షేత్ర సహయకులు పాల్గొన్నారు.

## దుర్బిలిలో మీకు తెలుసా కార్యక్రమం

కురుపాం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : సమాజంలో హెచ్ఐవి ఉన్నవారికి చిన్న చూపు చూడకూడదని వైడిఒ నెట్‌వర్క్ అవుట్ రిచ్ వర్కర్ ఎ.గీతారాణి అన్నారు. మంగళవారం కురుపాం మండలం దుర్బలి గ్రామంలో వైడిఓ నెట్‌వర్క్ గీతారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో గ్రామంలో పట్టణాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న వారికి సమాజంలో స్టిగ్మా డిసెక్రమేనా వివక్షత ఉండటం వల్ల వారి ఫ్రీగా సమాజం తిరగలేకపోతున్నారు. ఎవరైనా వ్యాధిగ్రస్తుకి చిన్నచూపు చూస్తే కఠిన చర్యలు 2017 యాక్ట్ కింద శిక్షార్హలని ఆమె అన్నారు.

## మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ముగింపు



గజపతినగరం,అక్టోబరు 8 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం ప్రారంభమైన తొలి విడత బ్యాచ్ శిక్షణా తరగతులు మంగళవారం ముగిసాయి. పంచాయితీలను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జిఎస్‌ఎ) అనే పదకం కార్యాచరణ పై ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు బుధవారం నుంచి రెండో బ్యాచ్‌కు శిక్షణ ఉంటుందని ఎంపీడీఓ బి.కళ్యాణి తెలిపారు.

## ప్రణాళికలతో పంచాయతీల అభివృద్ధి

### - శిక్షణ తరగతుల్లో ఎంపీడీవో రోనాంకి వెంకట్రావు



**ఆమదాలవలస, అక్టోబర్ 8, ప్రభాత వార్త :**
పంచాయతీల అభివృద్ధికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో ఆర్.వెంకట్రావు తెలిపారు. ఆమదాలవలస ఎంపిడిఓ కార్యాలయంలో వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్ లకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీల నిర్వహణలో ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్ లు, కార్యదర్శులు పరస్పర అవగాహనతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పారిశుధ్యం, వీధి లైట్ల నిర్వహణ తదితర అంశాల పై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజావసరాల దృష్ట్యా గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా కొన్ని అంశాలపై దృష్టి పెట్టి పని చేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. పంచాయతీలో చేయాల్సిన విధులు, బాధ్యతలు, పరిపాలన, అధికారాలు వంటివి తెలుసుకోవాలన్నారు. గ్రామాన్ని కొంతైనా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈ జీఎస్ పథకం ద్వారా అభివృద్ధి పనులను ముమ్మరం చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాలను బాగు చేసుకోవాలన్న చిత్తశుద్ధి స్థానిక ప్రజాప్రతినిధుల్లో ఉండాలని తెలిపారు. రానున్న ఏడాదిన్నర కాలం అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. వార్డు మెంబర్లుగా మీ హక్కులు తెలుసుకొని వాటిని సాధించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఎస్. వాసుదేవరావు, ఈఓపిఆర్డి గోపాలరావు, పంచాయతీ కార్యదర్శులు బాగాది నాగరాజు, సాగర్, ఎంఎన్ రాజు, బి.హిమబిందు, విజయలక్ష్మి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పంచాయతీ సభ్యుల శిక్షణా కార్యక్రమం

### గ్రామ పంచాయతీలు - ఆర్థిక వ్యవహారాల నిర్వహణపై సభ్యులకు
### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలుపై సభ్యులకు అవగాహన



**కొత్తూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వి. నీరజ ఆధ్వర్యంలో ఏపిఎస్ ఐఆర్డిపిఆర్ 2024-25 ఏక్షన్ ప్లాన్లో భాగంగా గత రెండు రోజులుగా మండలంలోని ఉప సర్పంచ్లు, పంచాయతీ వార్డు సభ్యులకు పలు అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రెండు రోజుల శిక్షణా కార్యాక్రమం మంగళవారంతో ముగిసింది. రెండో రోజు శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీలు ఆర్థిక వ్యవహారాల నిర్వహణపై సభ్యులకు అవగాహన కల్పించారు. భవన నిర్మాణం అనుమతుల నియమాల గురించి విశదీకరించారు. లీగల్ లిటరసీ(చట్టపరమైన అక్షరాశ్యత)పై అవగాహన కల్పించారు.పంచాయతీల ఆస్తులు మరియు వాటి పరిరక్షణపై అవగాహన కల్పించారు.వీటితో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు తదితర అంశాల గురించి శిక్షణకు హాజరైన సభ్యులకు రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కొత్తూరు ఎంపిడిఓ వి నీరజ, మండల పరిషత్ పరి పాలనాధికారి బీవిఆర్ ప్రసాదరావు, రిసోర్స్ పర్సన్లు మెరక శ్యామ సుందరరావు, బివి రమణ, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సిబ్బంది హాజరయ్యారు.

### నూతన ఎంపిడివోకు పుష్పగుచ్ఛం అందజేసిన
## తెదేపా సీనియర్ నేత 'అగతముడి'



**కొత్తూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
ఇటీవల కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా వి.నీరజ నూతన బాధ్యతలు స్వీకరించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈమేరకు కొత్తూరు తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం ఆమెను మండల పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. మండల ప్రజల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెదేపా నేతలంతా ఆకాంక్షించారు. విధి నిర్వహణలో మా వంతు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని ఈ సందర్భంగా తెదేపా నేతలు ఎంపిడిఓ నీరజకు తెలియజేశారు. కొత్తూరు ఎంపిడివోను కలిసిన వారిలో తెలుగుదేశం సీనియర్ నాయకులు, మండల మాజీ ఉపాధ్యక్షులు అగతముడి భైరాగినాయుడు, అగతముడి మాధవరావు, అగతముడి అరుణ్ కుమార్, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసునాసుయుడు, నివగాం సర్పంచ్, పొన్నూటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్, చోడవరపు లోకేష్, ముగితి కృష్ణ, చోడవరపు వెంకటరమణ, రాము, కర్నెన రామారావు, లంకవలస రామారావు, నివగాం సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## హెచ్.గోపాలపురంలో పేలిన గ్యాస్ సిలిండర్

### - తప్పిన ప్రాణాపాయం - ఇంటి పైకప్పు ధ్వంసం



**పాతపట్నం, అక్టోబర్ 8, ప్రభాత వార్త :**
పాతపట్నం మండలం మేజర్ పంచాయతీ హెచ్ గోపాలపురంలో దసరా సందర్భంగా మంగళవారం ఉదయం పిండివంటలు వండుతున్న నేపథ్యంలో గ్యాస్ నుంచి పొగలు కమ్మి అగ్నిజ్వాలలు రావడంతో వృద్ధురాలు భయాందోళనలతో వెంటనే గ్యాస్ సిలిండర్ ను తోసివేసింది. సిలిండర్ పేలి పోవడంతో ఇంటిపై కప్పు ధ్వంసం అయింది. శబ్దం విని స్థానికులు మంటలు ఆర్పివేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. పెద్దగా ఆస్థి నష్టం కూడా జరగలేదు. ఘటనా స్థలానికి స్థానికుల సమాచారం మేరకు తహసిల్దార్ కార్యాలయం నుండి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పండిత బాబి, వీఆర్వో శ్రావణి, వీఆర్ఏ పార్వతి ఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన పై దర్యాప్తు చేపట్టారు. స్థానికుల నుండి జరిగిన ఘటన గూర్చి వివరాలు రికార్డ్ చేశారు. నివేదికను ఉన్నత అధికారులకు పంపనున్నట్లు ఆర్ఐ తెలిపారు. ఈ ప్రమాదంలో వృద్ధురాలు బత్తల మహాలక్ష్మి ప్రాణాలతో బయటపడటం స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కె-12 పుస్తకాలకై ఎన్సిఇఆర్టితో అమెజాన్ భాగస్వామ్యం

**టెక్కలి, అక్టోబర్8, ప్రభాత వార్త :**
కిండర్ గార్టెన్ నుండి 12వ తరగతి వరకు, యుపిఎస్సి ఆశావహులకు పాఠ్య పుస్తకాలను అమెజాన్ డాట్ ఇన్ ద్వారా లభింపచేయడాన్ని విస్తరించడానికి అమెజాన్ ఇండియా ఈరోజు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మరియు ట్రైనింగ్ (ఎన్.సి.ఇ.ఆర్.టి)తో భాగస్వామం గురించి ఈ రోజు ప్రకటించింది. లెటర్ ఆఫ్ ఎంగేజ్ మెంట్ ద్వారా ధృవీకరించబడిన ఈ భాగస్వామ్యం, భారతదేశంలో సేవలు అందించబడే అన్ని పిన్ కోడ్స్లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలు మాగ్జిమమ్ రిటైల్ ప్రైస్ (ఎంఆర్పి)కి లభింపచేయడానికి హామీ ఇస్తుంది. విద్యార్థులకు అసలైన లెర్నింగ్ మెటీరియల్, వనరులు అందుబాటులో ఉండేలా నిర్ధారిస్తుంది.

## ఐదు కిలోల గంజాయితో యువకుడు అరెస్ట్



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 08 (ప్రభాత వార్త)**
ఒడిశా నుండి కేరళనకు తరలిస్తున్న 5 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు జిల్లా క్రైమ్ ఏఎస్పిపి శ్రీనివాసరావు చెప్పారు. ఒడిశా గజపతి జిల్లా కుటుని గండా గ్రామానికి చెందిన గోపాల్ సింగ్ అలియాస్ ఆంద్రు సింగ్ను రైల్వే స్టేషన్ వద్ద టౌన్ ఎస్ఐ చిన్నంనాయుడు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 10 వేల రూపాయల కిరాయికి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సిఐ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

## రూ.250 స్టాంప్ను ఆవిష్కరించిన టెక్కలి బార్ అసోసియేషన్




**టెక్కలి, అక్టోబర్8, ప్రభాత వార్త :**
ఏపీ న్యాయవాదులు, వారి గుమస్తాల సంక్షేమనిధి కోసం ఏపీ బార్ కౌన్సిల్ ముద్రించిన నూతన రూ.250 సింగిల్ స్టాంప్ను టెక్కలి బార్ అసోసియేషన్ నేడు ఆవిష్కరించింది. న్యాయస్థానాల్లో దాఖలు చేసే వకాలత్లు/మెమో ఆఫ్ అప్పీయరెన్స్లపై ఈ స్టాంప్ను అంటించాలని బార్ అసోసియేషన్లు, న్యాయవా దులను కోరింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్అ ధ్యక్షుడు డి.వి.వివేకానంద మాట్లాడుతూ ఈ స్టాంప్ విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును న్యాయవాదులు, వారి గుమ స్తాల సంక్షేమం కోసం వినియోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. దివాకర్, న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, పి.బాబు రావు, పి.సాయిరాజు, ఎం.గోవింద్, బి. శ్రీనివాసరావు, డి.భుజంగరావు, పి.చంద్రుడు, పి.ఆనంద్, బి. మల్లేశ్వరరావు, టి.అమృతవల్లి పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలసిన ఆర్డీవోలు




**శ్రీకాకుళం, అక్టోబర్8, ప్రభాత వార్త :**
శ్రీకాకుళం ఆర్డీవోగా కె.సాయి ప్రత్యూష, టెక్కలి ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ఎం.కృష్ణమూర్తిల శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రూప్-1లో మంచి ఉత్తీర్ణత సాధించి ఆర్డీవోలుగా ఎంపికైనందుకు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో మొదటిసారిగా ఆర్డీవోలుగా నియమితులైన ఇరువురు ప్రజలకు రెవెన్యూ పరమైన మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం పరిపాలన, తదితర అంశాలపై కాసేపు మాట్లాడారు.

## జలుమూరు విజయలక్ష్మి ట్రేడర్స్ షాప్ తనిఖీ



**జలుమూరు, అక్టోబర్8, ప్రభాత వార్త :**
మండలంలోని చల్లవానిపేట జంక్షన్, హరికృష్ణ పేట వద్ద విజయలక్ష్మి ట్రేడర్స్ ఫైర్ క్రాకర్స్ షాపును కోటబొమ్మాలి ఫైర్ ఆఫీసర్ కె.పి.రెడ్డి మంగళవారం తనిఖీ నిర్వహించారు. స్థానిక ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, నరసన్నపేట సిఐ శ్రీనివాసరావు, ఎస్సై అశోక్ బాబు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహణలో షాపులో ఉన్న స్టాకునకు ఆయా రికార్డులకు సరిపోయినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారమే షాపును నిర్వహించాలని, లేనిపక్షంలో సీజ్ చేయవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. షాపు 365 రోజులు పనిచేస్తుందని, సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆయా షాపు యాజమానులు పేర్కొన్నారు.

## సంతబొమ్మాళిలో దసరా ఉత్సవాలు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 8, ప్రభాత వార్త :**
మండల కేంద్రం సంతబొమ్మాళి లో (పత్రికొమ్మలు) దసరా ఉత్సవాలు మంగళ వారం ఘనంగా జరిగాయి.ప్రతి ఏటా రైతులు పెద్ద ఎత్తున స్థానిక బస్టాండ్ రహదారిపై చేరి పత్రికొమ్మలకు మూర్రాటు తో పూజలు నిర్వహిస్తారు. ఈ కొమ్మలను పంట పొలాలలో వేయడం వల్ల పంటలు చక్కగా పండి రైతులు ఆనందంగా ఉంటారని ఆనవాయితీగా వస్తుంది. స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి పత్రికొమ్మలపై మూర్రాటు నీళ్ల పోసి పండగ ప్రారంభించారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో రైతులు సంఘటింగా స్థానిక గోదావరి పోలమ్మ తల్లికి మూర్రాట్లు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## చేపల పెంపకంలో సాంకేతికత అవసరం

### నాబార్డ్ డీజీఎం రమేష్ కృష్ణ



**ఆమదాలవలస, అక్టోబర్ 8, ప్రభాత వార్త :**
జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ఆర్థిక సహకారంతో కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాబార్డ్ డీజీఎం రమేష్ కృష్ణ మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారులు, చేపల పెంపకదారులు సంఘటితంగా ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పాటయితే వారికి నాబార్డు ద్వారా అమలవుతున్న పథకాలు అందిపుచ్చుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చేపల పెంపకం ద్వారా వచ్చిన చేపలను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కూడా ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలలో వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకొని సాగు విధానాలను అవలంబించినట్లయితే రైతుకు ఆదాయం రెట్టింపు అవుతుందని అనుబంధ రంగాలలో అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ సీజనల్ గా వచ్చే వ్యాధులను గుర్తించడం వాటిని సకాలంలో యాజమాన్య చర్యలు పాటించడం ద్వారా నష్టాలను నివారించుకోవచ్చని చెప్పారు. కమ్యూనిటీ, పంచాయతీ చెరువులలో మంచి యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా దిగుబడులు రెట్టింపు చేసుకోవడానికి అవకాశం ఉందని, సాగులో మెలకువలను వివరించారు. అనంతరం కార్పు చేపల పెంపకంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పుస్తకాన్ని విడుదల చేసి, మత్స్యకారులకు శిక్షణ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సిబ్బంది, జిల్లాలోని రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



**కొత్తూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
కొత్తూరు మండల రెవెన్యూ అధికారిగా కంఠ రవిచంద్ర ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు కొత్తూరు మండల తెలుగుదేశం నాయకులు మంగళవారం ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. కొత్తూరు తహశీల్దార్ ను కలిసినవారిలో కొత్తూరు తెలుగుదేశం నేతలు అగతముడి భైరాగినాయుడు, అగతముడి మాధవరావు, అగతముడి అరుణ్ కుమార్ తొంపల తిరుపతిరావు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసునాసు యుడు, నివగాం సర్పంచ్, పొన్నూటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్, చోడవరపు లోకేష్ముగితి కృష్ణచోడవరపు వెంకటరమణ, రాము, కర్నెన రామారావు, లంకవలస రామారావు తదితరులు ఉన్నారు.

## సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యం

### - ఏవో మోహన్ రావు



**ఆమదాలవలస, అక్టోబర్ 8, ప్రభాత వార్త :**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు వరి పంటలకు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాల వలస మండలం రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రం ఆవరణలో సమావేశం నిర్వహించారు. రైతులకు పంటల యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, పంటలలో వచ్చే చీడపీడలు, తెగుళ్ళను ఏ విధంగా ఎదుర్కోవాలనే విషయాల గురించి ఏవో వివరించారు. ఆర్థిక పరిమిత స్థాయి దాటితేనే మందులు పిచికారీ చేయాలనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా వరి పొలాలను పరిశీలించారు. పొలం పరిశీలనలో భాగంగా కుళ్ళు తెగులును గుర్తించడం జరిగింది. దీని నివారణకు హెక్సకొనజోల్ రెండు ఎం ఎల్ లీటరు నీటికి పిచికారీ చేయాలని సూచించారు. ఆకు ముడత నివారణకు 300గ్రాములు/ఎకరాకు, తెల్లదోమ నివారణకు బుప్రోజిన్ 320 మి.లీ ఎకరాకు 200లీ నీటిలో పిచికారీ చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ సలహా లేనిదే తెగుళ్ల నివారణకు పురుగుల మందులు వాడరాదని చెప్పారు. రైతులు శాస్త్రవేత్తల, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. వరి పంటలకు అధికంగా రసాయనికి ఎరువులు వాడరాదని తెలియజేశారు. మోతాదుకు మించి ఎరువులు వాడటం వలన వ్యాపించే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ -పంట ఈకేవైసీనకు ఈనెల 9వ తేదీ వరకు సమయం ఉందని, ఇంకా ఈకేవైసి చేయించుకొని రైతులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏ రోహిత్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ నీలమణి దుర్గమ్మ సన్నిదిలో హోమాలు నిర్వహణ



**పాతపట్నం, అక్టోబర్ 08 (ప్రభాత వార్త)**
శ్రీశ్రీశ్రీ నీలమణిదుర్గ అమ్మవారి దేవస్థానం దేవదాయ, ధర్మదాయ శాఖ పాతపట్నం దసరా శరన్నవ రాత్రులు 6వ రోజు మంగళవారం శ్రీ మహా లక్ష్మి దేవిగా శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష్మి గణపతి హోమాలు, మంటపస్థ దేవతా హోమాలు, మహారాజ భోగం తదితరవి నిర్వహించారు. అలాగే సాయంత్రం సంధ్యా కాలార్చన, సహస్రనామార్చనలు, నీరాజన, మంత్ర పుష్పాలు సమర్పించడం జరిగింది.

# శ్రీకాకుళం వార్త



## ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### - తక్షణ ఆర్థిక చేయూతగా 5 వేలు రూపాయలు నగదు చెక్కు ప్రధానం

### రిటైర్డ్ హోంగార్డునకు ఘనంగా సత్కరించిన ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం అక్టోబర్ 08, ప్రభాత వార్త :**
ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ ఆకాంక్షించారు. జిల్లా హోంగార్డు విభాగము నందు విధులు నిర్వర్తిస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు ఎస్.తారకేశ్వరరావును జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించి,జ్ఞాపిక అందించి ప్రశంసాపత్రం ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో తక్షణ ఆర్థిక చేయూతగా 5 వేలు రూపాయలు నగదు చెక్కును తారకేశ్వరనకు జిల్లా ఎస్పీ అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ళు హోంగార్డుగా విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేయడం, సుదీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు అంకిత భావంతో నిర్వర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయం, అవసరం ఉన్న పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వ్యక్తిగత పరమైన ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా కలిసి తెలపాలని పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయ పరిపాలన అధికారం సిహెచ్ గోపీనాథ్, ఆర్ఎస్ఐ రమణ, కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నేడు రాజాంలో మరల ప్రారంభం కానున్న అన్నా క్యాంటీన్

**రాజాం, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**
రాజాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నేడు పేదలకు అన్నా క్యాంటీన్ను స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ప్రారంభం చేస్తున్నారు. ప్రజలకు ఆకలి తీర్చేందుకు తక్కువ ధరకు, ఐదు రూపాయలకే అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో ప్రజలకు అనుగుణంగా ఈ క్యాంటీన్ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం లో అన్నా క్యాంటీన్లు మూసి వేయడంతో పేదలు, మధ్యతరగతి, చిరు వ్యాపారులు ఆకలితో చాలా ఇబ్బంది పడవలసి వచ్చేందిని, మరల తెలుగుదేశం, జనసేన, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో అన్నా క్యాంటీన్ ప్రారంభం కావడంతో పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త ఓరవడికి నాంది మన పలాస-మన బాధ్యత




**కాశీబుగ్గ, అక్టోబర్8, ప్రభాత వార్త :**
ఆర్ & బి ప్రధాన రోడ్లు నుండి గ్రామాలకు ఉన్న లింక్ రోడ్లు గతంలో జంగిల్ క్లియరెన్స్ లేక ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇటువంటి రహదారిలో ప్రయాణాలు చేస్తున్న వాహన దారులు నిత్యం ప్రమాదాలకు గూర అవుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రధాన లింక్ రోడ్లుకు ఇరువైపులా ఉన్న జంగిల్ తొలగించుటకు తే 10-11-2024 ది ఉదయం 6 గంటల నుండి 11 గంటలవరకు మన పలాస-మన భాధ్యత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న కాలేజీ మరియు పాఠశాలల్లో ఉన్న ఎన్.ఎస్.ఎస్ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలలో మరియు యువజన సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా రావాలని కోరడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ విభాగంలో ఉన్న సచివాలయ సిబ్బంది, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ విభాగం మన బాధ్యతగా గుర్తించి స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రహదారులు జంగిల్తో నిండి రహదారులు అస్తవ్యస్తంగా మారి ఉన్న తరుణంలో ఒక సామాజిక కోణంలో ఆలోచన చేసి రూపొందించిన కార్యక్రమం మన పలాస-మన భాధ్యత అన్నారు. ప్రతీ ఒక్కరూ ఎటువంటి ఒత్తిడిలు లేకుండా ఓ బాధ్యతగా మన పరిసర ప్రాంతాలు సామాజిక స్పృహతో శుభ్రం చేసుకోవడమే ఈ కార్యక్రమం, ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

## మెట్టూరు బిట్-3లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కొత్తూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
కొత్తూరు మండలం వంశధార నిర్వాసిత మెట్టూరు బిట్-3 ఆర్అండ్ఆర్ కాలనీ పంచాయతీలో స్థానిక సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ముమ్మరముగా పారిశుద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో అపారిశుద్ధ్యంగా ఉన్న ప్రదేశాలలో, సిసి రోడ్ల ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే చర్యలు చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు, సచివాలయ కార్యదర్శి ఢిల్లేశ్వరరావులు మాట్లాడుతూ గ్రామస్తులు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయరాదని సూచించారు. వ్యర్థాలను ముఖ్యంగా డ్రైనేజీ కాలువల్లో వేయరాదని గ్రామస్తులను కోరారు. తద్వారా దోమలు చేరి గ్రామంలో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని ఈ సందర్భంగా సూచించారు. వ్యర్థాలన్నీ ఒక చోట వేస్తె దూరప్రాంతాలకు తరలించే చర్యల పంచాయతీ చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మెట్టూరు బిట్-3 సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి గవర డిల్లేశ్వరరావులతో పాటు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో దుర్గా దేవి పూజలు ప్రారంభం



**సంతబొమ్మాళి, అక్టోబర్8, ప్రభాత వార్త :**
మండల కేంద్రం సంతబొమ్మాళిలో దసరా ఉత్సవాలు సందర్భంగా దుర్గా దేవి పూజలు మంగళవారం ప్రారంభమాయ్యాయి. స్థానిక బస్టాండ్లో స్థానిక ఆటో యూనియన్ సభ్యులు దుర్గమ్మవారిని సుందరంగా అలంకరించి వేద పండితులచే పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఆటో యూనియన్ సభ్యులు ఈ దుర్గా అమ్మవారి పూజలు కోసం ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తారు. ఈ రోజు నుంచి ఐదు రోజులు పాటు అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైవభంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

### రైతులు చీడపీడల నివారణకు
## యాజమాన్య పద్ధతులు పాటించాలి

### - వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్వి మధుబాబు



**మెలియాపుట్టి, అక్టోబర్8, ప్రభాత వార్త :**
మెలియాపుట్టి మండలం జాడుపల్లి, పట్టుపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించి రైతుల పొలాలకు సుడిదోమ, పాము పొడ తెగులు (కుళ్ళు తెగులు) ఆశించి ఉన్నాయని తెలియజేశారు. రైతులు విధిగా యాజమాన్య పద్ధతులు చేపట్టాలని తెలిపారు. సుడిదోమ వరి మొక్క మొదల వద్ద ఆశించి రసం పీల్చడం వలన సుడులు సుడిలుగా ఎండిపోవడం జరుగుతుందని దీనివలన రైతులకు దిగుబడులు తగ్గి అవకాశం ఉన్నందువలన జాగ్రత్తలు వహించి తగు యాజమాన్య పద్ధతులు తీసుకోవాలని సూచించారు. సుడిదోమ నివారణకు గాను డైనోటే ఫ్యురాన్ 80 గ్రాములు లేదా పెయిమెట్రొజెన్ 120 గ్రాములు లేదా imidachloprid+ఇతిప్రోలు 50 గ్రాములు మరియు వేపనూనె 1 లీటరు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. పాము పొడ తెగులు ఆశించిన పొలాలకు హెక్సా కొనజోలు 400 ఎంఎల్ లేదా ప్రోపికొనజోల్ 200ఎంఎల్ అలాగే అగ్గి తెగులు ఆశించిన పొలాలకు Tricyclozole 120 గ్రాములు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు విధిగా పొటాష్ ఎరువును చిరు పొట్ట దశలో 25 కేజీల ఒక ఎకరాకి వాడుకోవాలని తెలియజేశారు. ఎలా చేయడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దాన కర్ణుడు, ఎంపీటీసీలో వెంకట్రావు, పైడి రాజు పాల్గొన్నారు.

**పేరు మార్పు**
నేను అబ్దుల్ హుస్సేన్ s/o అబ్దుల్ యునాస్, ముస్లిం, వయస్సు:24 సం.లు నివాసం డోర్ నెం :12-17-76, కాకి వీధి, జెడ్.పి.రోడ్, శ్రీకాకుళం టౌన్, పోస్ట్, మండలం & జిల్లా, ఆం.ప్ర. రాష్ట్రం పిన్-532001. నా SSC సర్టిఫికేట్లో మా నాన్న పేరు అబ్దుల్ యునాస్కు బదులుగా యునాస్ తప్పుగా పేర్కొనబడింది. కావున నా SSC సర్టిఫికేట్ లో అబ్దుల్ హుస్సేన్ s/o అబ్దుల్ యునాస్ (ABDUL HUSSAIN S/o ABDUL YUNAS) అని సరిచేయమని ప్రార్థన. అఫిడవిట్ తేదీ : 07.10.2024. అన్ని ప్రయోజనాల కోసం.

09-10pg10exHMNWJQE.qxdo/p:09-10pg10exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1





## జూనియర్ వరల్డ్ ఛాంపియన్ పతకాల పట్టికలో

# భారత్ అగ్రస్థానం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) షూటింగ్ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యువ షూటర్లు పతకాల పంట పండించారు. దీంతో పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మొత్తం 24 పతకాలు జమఅయ్యాయి. ఇందులో 13 స్వర్ణ పతకాలు, 3 రజత పతకాలు, 8 కాంస్య పతకాలు ఉన్నాయి. ఆంధ్రా కుర్రాడు నెలవెల్లి ముఖేశ్ పలు ఈవెంట్లలో పాల్గొని ఏకంగా 8 పతకాలను ఒక్కడే సాధించడం విశేషం. తదుపరి రెండవ స్థానంలో 13 పతకాలతో ఇటలీ, మూడవ స్థానంలో 10 పతకాలతో నార్వే ఉన్నాయి. కాగా పెరూలోని లిమాలో జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీ ఆఖరి రోజు పురుషుల 50 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో దీపక్ దలాల్, కమల్‌జీత్, రాజ్ చంద్రతో కూడిన భారత్ త్రయం స్వర్ణ పతకం సాధించింది. ఫైనల్లో ఈ ముగ్గురూ 1,616 పాయింట్లు స్కోరు చేస అగ్రస్థానంలో నిలిచారు. కాగా మహిళ 50 మీటర్ల పిస్టల్ ఫైనల్‌లో పరిషా గుప్తా రజత పతకాన్ని దక్కించుకోగా, టీమ్ ఈవెంట్‌లో సెజల్ కాంబ్లీ, కేతన్, కనిష్క, దాగర్ సైతం రతజం నెగ్గింది. మిక్స్‌డ్ టీమ్ ట్రాప్ కాంపిటేషన్‌లో శార్దూల్, సబీర కాంస్యం సాధించారు.

# హాంకాంగ్ సిక్సెస్ టోర్నీకి సిద్ధం

## నవంబరు 1 నుండి క్రికెట్ మ్యాచ్‌లు

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన హాంకాంగ్ సిక్సెస్ టోర్నీ-2024కు రంగం సిద్ధమైంది. నవంబరు 1వ తేదీ నుండి ప్రారంభమై మూడు రోజుల పాటు జరగనున్నాయి. హాంకాంగ్ వేదికగా జరగనున్న హాంకాంగ్ సిక్స్‌ల క్రికెట్ టోర్నీలో భారత్, పాక్ జట్లు పాల్గొననున్నాయి. ఈ విషయాన్ని క్రికెట్ హాంకాంగ్ చైనా అధికారికంగా ప్రకటించింది. ఇక హాంకాంగ్ క్రికెట్ సిక్సెస్ అనేది అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక టోర్నమెంట్. 1992లో ఈ టోర్నీని ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ చివరిసారిగా 2005లో పాల్గొనసుంది. టీమిండియా తరుపున సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ వంటి దిగ్గజ ఆటగాళ్లు ప్రాతినిధ్యం వహించారు. సంవత్సరాలుగా జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, ఇంగ్లండ్ అత్యంత విజయవంతమైన జట్లుగా ఉన్నాయి. ఈ దేశాల క్రికెట్ జట్లు ఒక్కొక్కటి ఐదు సార్లు టైటిల్‌ను గెలుచుకున్నాయి. టైటిల్ రేసులో మొత్తం 12 జట్లు తలపడనున్న ఈ టోర్నీ నవంబరు 1 నుండి 3వ తేదీ వరకూ జరుగుతాయి. ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ మ్యాచ్లఉ జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ హాంకాంగ్ లోని టిన్ క్వాంగ్ రోడ్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. కాగా ఈ టోర్నీ కోసం పాకిస్థాన్ ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. ఆసిఫ్ అలీతో పాటు, ఏడుగురు సభ్యులు గల పాక్ జట్టుకు ఆల్ రౌండర్ ఫహీమ్ అష్రఫ్ నాయకత్వం వహించనున్నాడు. ఇక ఐదు ఓవర్లు సాగే ఈ మ్యాచ్‌లో ఒక్కో జట్టులో ఆరుగురు ఆటగాళ్లు ఉంటారు. వికెట్ కీపర్ మినహా ప్రతీ ఆటగాడు తప్పనిసరిగా ఒక ఓవర్ బౌలింగ్ చేయాలి. ముఖ్యంగా ఈ హాంకాంగ్ సిక్స్‌ల క్రికెట్ టోర్నీ లో ఆల్ రౌండర్లదే కీలక పాత్ర.

# పడిపోయిన రన్ రేట్

## పాక్‌పై గెలిచినా మైనస్‌తో చివరి స్థానమే

## భారత్ మహిళా టీమ్ సెమీస్‌కు చేరేనా?



**ఢిల్లీ:** ఐసీసీ మహిళా టీ20 వరల్డ్ కప్ టోర్నీలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 58 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో నెట్ రన్ రేట్ -2.90తో చివరి స్థానానికి పడిపోయింది. ఇక ఈ వరల్డ్ కప్ 7వ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసినప్పటికీ, నెట్ రన్ రేట్‌ను మెరుగు పరచడంలో హర్మన్ ప్రీత్ సేన విఫలమైంది. నెట్ రన్‌రేట్ మైనస్ కావడమే ఇందుకు ప్రధాన కారణం. భారత్ మహిళా జట్టు నెట్ రన్ రేట్-1.217తో పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 4వ స్థానంలో కొనసాగుతోంది. పాకిస్థాన్ మహిళల జట్టు నిర్దేశించిన 106 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 11 ఓవర్లలో ఛేదిస్తే +0.084 నెట్ రన్ రేట్ వచ్చేది. కానీ హర్మన్ ప్రీత్ సేన నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం భారత్‌కు శాపంగా మారింది. ఎందుకంటే టీమిండియాకు ఇంకా రెండు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంచి నెట్ రన్‌రేట్‌తో ఈ రెండు మ్యాచ్‌ల్లో టీమిండియా గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ కష్టపడి రెండు మ్యాచ్‌ల్లోను గెలిచినా సెమీ ఫైనల్‌కు వెళ్లడం అనుమానమే. ఎందుకంటే టీమిండియా ఉన్న గ్రూప్-ఎ లోని ఇతర జట్లు మెరుగైన నెట్ రన్ రేట్‌ను గలి ఉండడమే కారణంగా చెప్పవచ్చు. ఇక్కడ గ్రూప్-ఎలోని న్యూజిలాండ్ మహిళా జట్టు +2.900 రన్ రేట్‌తోను, ఆస్ట్రేలియా మహిళా టీమ్ +1.908 రన్ రేట్‌తోనూ, పాకిస్థాన్ మహిళా జట్టు +0.555 రన్ రేట్‌తోను వరుసగా మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదుపరి మూడు మ్యాచ్‌లలో రెండు గెలిస్తే 6 పాయింట్లు పొందుతాయి. దీని ద్వారా మంచి నెట్ రన్ రేట్‌తో సెమీ ఫైనల్స్‌లోకి ప్రవేశించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పరిస్థితుల్లో టీమిండియా శ్రీలంక, ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌ల్లో గెలవడంతో పాటు, నెట్ రన్ రేట్ భారీగా పెంచుకోవడం తప్పనిసరి అయింది. లేకపోయినట్లయితే టీ20 వరల్డ్ కప్ టోర్నీ సెమీ ఫైనల్స్ రేసు నుండి భారత్ మహిళా జట్టు తప్పుకోవాల్సి ఉంటుంది.



# తొలి టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై పాక్ భారీ స్కోర్

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో పాకిస్తాన్ భారీ స్కోర్ చేసింది. మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ముల్తాన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ మంచి స్కోర్‌ను సాధించింది. అబ్దుల్లా షఫీక్ 102 పరుగులు, షాన్ మసూద్ 151 పరుగులు, అఘా సల్మాన్ 104 పరుగులు చేసి నాటౌట్‌గా సెంచరీలతో కదం తొక్కడంతో పాక్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేసి తదుపరి ఆలౌట్ అయింది. షాద్ షకీల్ 82 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ అవకాశాన్ని చేజార్చుకోగా, సైమ్ అయూబ్ 4 పరుగులు, బాబర్ అజమ్ 30 పరుగులు, నసీం షా 33 పరుగులు చేయగా, మొహమ్మద్ రిజ్వాన్ ఒక్క పరుగు కూడా చేయలేదు. అలాగే అమెర్ జమాల్ 7 పరుగులు, షాహీన్ అఫ్రిది 26 పరుగులు, అబ్రార్ అహ్మద్ 3 పరుగులు చేసి ఔటయ్యారు. ఇక ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ లీచ్ 3 వికెట్లు పడగొట్టగా, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, బ్రైడన్ కార్స్ 2 వికెట్లు దక్కించుకున్నారు. రెండో రోజు మూడో సెషన్‌లో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆదిలోనే కెప్టెన్ ఓలీ పోప్ వికెట్‌ను కోల్పోయింది. పోప్ ఖాతా తెరవకుండానే నసీం షా బౌలింగ్‌లో అమెర్ జమాల్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 1.3 ఓవర్ల అనంతరం ఇంగ్లండ్ స్కోర్ 1 వికెట్ నష్టానికి 7 పరుగులుగా ఉంది. జాక్ క్రాలే 4 పరుగులు, జో రూట్ 3 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.

## నేషనల్ క్రికెట్ టి10 లీగ్‌లో..

# టెక్సాస్‌పై చికాగో జయభేరి

## సంచలన ఇన్నింగ్స్ చేసిన ఊతప్ప



**ఢిల్లీ:** నేషనల్ క్రికెట్ టీ10 లీగ్-2024లో టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 27 బాల్స్ ఎదుర్కొని 5 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 66 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో అతడి స్ట్రైక్ రేట్ 244.44గా నమోదైంది. అమెరికా వేదికగా జరగుతున్న ఈ టీ10 లీగ్‌లో యాక్టివ్ క్రికెటర్లతో పాటు, రిటైర్డ్ ప్లేయర్లు కూడా పాల్గొంటున్నారు. టైటిల్ కోసం ఆరు జట్లు పోటీపడుతున్న ఈ పొట్టి లీగ్‌లో రాబిన్ ఊతప్ప చికాగో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో టెక్సాస్ గ్లాడియేటర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా పరుగుల వర్షం కురిపించాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఊతప్ప ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టు కోగా, మరో ఓపెనర్ క్రిస్ లిన్ సైతం 23 బంతుల్లోనే 3 ఫోర్లు, 7 సిక్స్‌ల సాయంతో 60 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వీరితో పాటు, మైక్ లూయిస్ 10 బంతుల్లోనే 34 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, నిర్ణీత 10 ఓవర్లలో చికాగో కేవలం 2 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో టెక్సాస్ గ్లాడియేటర్‌కు డేవిడ్ మలన్ శుభారంభమే అందించాడు. 16 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 35 పరుగులు చేశాడు. మిగిలిన వాళ్లలో జేమ్స్ పుల్లర్ 13 బంతుల్లో 37 పరుగుతో మెరవగా, ఇతరుల నుండి సహకారం లభించ లేదు. దీంతో 10 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి టెక్సాస్ గ్లాడియేటర్ కేవలం 132 పరుగులే చేయగలిగింది. ఫలితంగా చికాగో 41 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.


# తగ్గిద్దామా? వద్దా?

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసి) సమావేశం సోమవారం ప్రారంభమైంది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కమిటీ రెపోరేటును తగ్గించాలా? వద్దా అనే నిర్ణయంపై ఈ సమావేశంలో స్పష్టత రానుంది. కమిటీ తీసుకునే నిర్ణయాలను గవర్నర్ శక్తికాంతదాస్ ఈ నెల 9న వివరిస్తారు. కమిటీ కీలక వడ్డీరేట్లను యధాతథ స్థితిలోనే కొనసాగించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం, దాంతో పొంచిఉన్న ద్రవ్యోల్బణం భయాలు ఇందుకు ప్రధాన కారణమని చెబుతున్నారు. అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వ్, యూరోపి యన్ సెంట్రల్ బ్యాంకులు సరళతర రేటు విధానాన్ని అనుసరిస్తున్నప్పటికీ, దేశీయంగా ఆర్‌బిఐ ఆ తరహా నిర్ణయాలు తీసు కోక పోవచ్చని నిపుణుల అంచనా. 2023 ఫిబ్రవరి నుంచి ఆర్‌బిఐ యధాతథంగా 6.5శాతం రెపో రేటును కొనసాగిస్తోంది. పరిస్థితులు అను కూలిస్తే, డిసెంబర్‌లో జరిగే ఎంపిసి సమావేశంలో రేటు తగ్గింపు ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బిఐ తాజా ద్రవ్య పరపతి విధాన కమిటీని ప్రభుత్వం ఈ నెలారంభంలో పునర్వ్యవస్థీకరించిన సంగతి తెలిసిందే. ఎక్స్‌టర్నల్ సభ్యులుగా రామ్ సింగ్, సౌగత భట్టాచార్య, నగేష్ కుమార్‌లను కేంద్రం ఈ నెల ప్రారంభంలో నియమించింది. పదవీ కాలం ముగిసిన అషిమా గోయల్, శశాంక్ భిడే, జయంత్ ఆర్ వర్మ స్థానంలో వీరి నియామకం జరిగింది. గత ద్వైమాసిక సమావేశాల్లో అషియా గోయల్, జయంత్ ఆర్ వర్మలు రేటు తగ్గింపునకు ఓటు వేసిన విషయం తెలిసిందే. తాజాగా నియమితులైన వారితో పాటు కమిటీలో అంతర్గత సభ్యులుగా గవర్నర్ శక్తికాంతదాస్, డిప్యూటీ గవర్నర్ మైఖేల్ దేబబ్రత పాత్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ రంజన్‌లు ఉన్నారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, క్రూడాయిల్ ధరలు, చైనా ఉద్దీపన చర్యల వంటి పరిణామాలతో ఆరు రోజులుగా వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, తిరిగి లాభాల బాటపట్టాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ వంటి ప్రధాన స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. సెన్సెక్స్ 25వేల మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,826.56 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల బాటపట్టింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,763.28 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 584.81 పాయింట్లు పెరిగి 81,634.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 217.40 పాయింట్ల లాభంతో 25,013.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి వంటి లాభపడ్డాయి. టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.33 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్సు 2660 డాలర్ల వద్ద కొనసాగింది. ఇంట్రాడేలో దాదాపు 600 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ మళ్లీ




# హీరో ఐపిఓ ఉపసంహారణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** ఆటో విడి భాగాల సంస్థ హీరో మోటార్స్ కంపెనీ (హెచ్‌ఎంసి) పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదన నుంచి వెనక్కు తగ్గింది. కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి దాఖలు చేసిన ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను తాజాగా ఉపసంహరించుకుంది. ఐపిఒ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని తొలుత భావించింది. ఇందుకు అనుగుణంగా సెబీకిఆగస్టులో ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయడంతోపాటు మరో రూ.400 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ చేసేందుకు ప్రమోటర్లు ఆసక్తి చూపారు. అయితే కారణం వెల్లడించకుండానే ప్రాస్పెక్టస్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు కంపెనీ తాజాగా తెలియచేసింది. ఐపిఒలో ఒపి ముంజాల్ హోల్డింగ్స్ రూ.250 కోట్లు, హీరో సైకిల్స్, భాగ్యోదయ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.75 కోట్లు చొప్పున షేర్లను ఆఫర్ చేయాలని భావించాయి. కంపెనీ ప్రధానంగా ఆటోమోటివ్ దిగ్గజాలకు హైఇంజినీర్డ్ పవర్‌ట్రయిన్ సొల్యూషన్ల తయారీ, సరఫరాలోఉంది. సమీకృత డయాగ్నోస్టిక్ సేవల కంపెనీ సురక్షా డయాగ్నోస్టిక్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్‌కు వీలుగా జులైలోనే ప్రాథమిక పత్రాలను సెబీకి దాఖలు చేసింది. ఐపిఒలో భాగంగా 1.92 కోట్ల ఈక్విటీ షేర్లను కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. కంపెనీ జులైలో చేపట్టేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ముసాయిదా ప్రాస్పెక్టస్ ప్రకారం ఐపిఒ నిధులు కంపెనీ ప్రమోటర్లు, వాటాదారులకు అందనున్నాయి. వెరసి కంపెనీకి ఐపిఒ నిధులు లభించవు. కంపెనీ పాథాలజీ, రేడీయాలజీ టెస్టింగ్, మెడికల్ కన్సల్టేషన్ సర్వీసులు అందిస్తోంది.




# బివైడి నుంచి 'ఇమ్యాక్స్ 7 ఇవి'

**ముంబై, అక్టోబరు 8:** విద్యుత్ వాహన తయారీ సంస్థ బివైడి ఇండియా (బివైడి ఇండియా) దేశీయంగా మరో విద్యుత్ కారును లాంచ్ చేసింది. గతంలో తీసుకొ చ్చిన బివైడి ఈ6కి కొనసాగింపుగా ఇమ్యాక్స్ 7 ఎంపివిని లాంచ్ చేసిం ది. దీని ధర రూ.26.90 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. హై ఎండ్ వేరియంట్ ధర రూ.29.90 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. ప్రీమియం, సుపీరియర్ వేరియంట్లలో లభిస్తుంది. రెండు వేరియంట్ల లోనూ 6, 7సీట్ల ఆప్షన్‌ను అందిస్తోంది. ప్రీమియం వేరియంట్‌లో 55.4 కిలో వాట్అవర్ బ్యాటరీని అమర్చారు. ఇది సింగిల్ ఛార్జ్‌తో 420కిలోమీటర్లు దూరం వెళుతుంది. సుపీరియర్ వేరియంట్ 71.8 కిలో వాట్ అవర్ బ్యాటరీతో వస్తోంది. ఇది సింగిల్ ఛార్జ్‌తో 530 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ పేర్కొంది. ప్రీమియం వేరియంట్ 163 హెచ్‌పి శక్తిని విడుదల చేస్తుంది. 0-100 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 8.6 సెకన్లలో అందుకుంటుందని కంపెనీ పేర్కొంది. రెండు మోడళ్ల టాప్ స్పీడ్ 180 కిలోమీటర్లు అని కంపెనీ తెలిపింది. క్వార్ట్జ్ బ్లూ, హార్బర్ గ్రే, క్రిస్టల్ వైట్, కాస్మోస్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. ఫీచర్ల విషయానికి వస్తే, ఇందులో 17 అంగుళాల అలాయ్ వీల్స్ ఇచ్చారు. 12.8 అంగుళాల ఫ్లోటింగ్ టచ్ స్క్రీన్ ఉంది. పనోరమిక్ గ్లాస్ రూఫ్, 360 డిగ్రీ కెమెరా, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్.



# వాణిజ్యం

# 100 కోట్ల స్పామ్ కాల్స్‌కు చెక్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 8:** భారత్‌లో తొలిసారిగా అందుబాటులోకి వచ్చిన యాంటీ స్పామ్ టెక్నాలజీ (ఎఎస్‌టి) సంచలనం సృష్టిస్తోందని టెలికం కంపెనీ భారతీఎయిర్‌టెల్ తెలిపింది. ఎఎస్‌టి వినియోగంలోకి వచ్చిన మొదటి 10 రోజుల్లో దేశవ్యాప్తంగా కంపెనీ 100 కోట్ల స్పామ్ కాల్స్‌ను గుర్తించి కస్టమర్లను హెచ్చరిం చింది. స్పామ్ కాల్, ఎస్ఎంఎస్‌ను విశ్లేషించి కస్టమర్‌ను అప్రమత్తం చేయడం ఈ టెక్నాలజీ ప్రత్యేకత. 2 మిల్లీ సెకన్లలో ఈ సొల్యూషన్ 150 కోట్ల సందేశాలను, 250 కోట్ల కాల్స్‌ను ప్రాసెస్ చేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 12.2 కోట్ల స్పామ్ కాల్స్, 23 లక్షల స్పామ్ సందేశాలను గుర్తించినట్లు ఎయిర్‌టెల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ సర్కిల్ సిఇఒ శివన్ భార్గవ తెలిపారు. కంపెనీ వినియోగిస్తున్న సాంకేతిక వల్ల స్పామ్ కాల్స్ 97శాతం, స్పామ్ ఎస్ఎంఎస్‌లు 99.5శాతం తగ్గాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 20 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఎఎస్‌టి కచ్చితత్వం 97శాతం ఉందన్నారు. స్పామ్ కాల్స్ సంఖ్య పరంగా భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని శివన్ భార్గవ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా స్పామ్ కాల్స్ కారణంగా ఏడాదిలో 3 బిలియన్ డాలర్ల అంటే రూ.25వేల కోట్లు విలువైన బ్యాంకు మోసాలు నమోదయ్యాయి. 2024 ఏప్రిల్-జులై మధ్య భారత్‌లో రూ.1,720 కోట్ల విలువైన మోసాలు జరిగాయి. సైబర్ మోసాలపై నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో రోజూ సుమారు 7వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. దేశంలో 60శాతం మంది మొబైల్ యూజర్లకు రోజులో కనీసం మూడు స్పామ్ కాల్స్ వస్తున్నాయి. 87శాతం మంది అవాంచిత ఎస్ఎంఎస్‌లుఅందుకుంటున్నారు. స్పామ్‌ముప్పునకు పరిష్కారం కోసం యేడాదిగా శ్రమించి ఎఎస్‌టినిసొంతంగా అభివృద్ధిచేశాం. 100మందికిపైగా డేటా సైంటిస్టులు నిమగ్నమయ్యారు అని వివరించారు.




# ఓలాకు షోకాజ్ నోటీసులు..

**ముంబై, అక్టోబరు 8:** ఓలా ఎలక్ట్రిక్ సంస్థకు సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్‌అథారిటీ (సిసిపిఎ) షోకాజ్ నోటీసు జారీచేసింది. నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఈ కంపెనీ స్కూటర్లకు సంబంధించి 10వేలకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు సిసిపిఎ తెలిపింది. సర్వీసు లోపాలు, నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య పద్ధతులను అనుసరించడం, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడుతుందని సంస్థపై ఆరోపణలు వస్తున్నాయి ఈ కంపెనీ స్కూటర్లకు సంబంధించి నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేసిన వివిధ సమస్యలు, అంశాలపై లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి సిసిపిఎ 15 రోజుల గడువు ఇచ్చింది. ఏ కంపెనీ అయినా కస్టమర్లకు సరైన సర్వీసు అందించకపోతే దానికి ఆదరణ తగ్గుతుంది. ఫలితంగా కంపెనీకి కస్టమర్లు తగ్గి రెవెన్యూ దెబ్బ తింటుంది. కంపెనీలకు అతీతంగా ప్రతి సంస్థ స్పందించి కస్టమర్లకు మెరుగైన సర్వీసులు అందించాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల ఓలా ఎలక్ట్రిక్ సిఇఒ భవిష్ అగర్వాల్, కమెడియన్ కునాల్ కమ్రా మధ్య మాటల యుద్ధం సాగింది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపైఒకరుకామెంట్లు, ప్రతికామెంట్లతో మాటల దాడి చేసుకున్నారు. ఓలా ఎలక్ట్రిక్ సర్వీసె సెంటర్ ముందు పోగైన వాహనాల ఫోటోను షేర్ చేస్తూ కమ్రా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టడంతో వాగ్వాదం ప్రారంభమైంది. కస్టమర్ల ఇబ్బందులను తెలియచేస్తూ కమ్రా పెట్టిన పోస్టుకు ఇది పెయిడ్ పోస్టు అని అగర్వాల్ బదులివ్వడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.